సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 10 | సంచిక 294

బుధవారం | 23 ఆగస్టు 2017 | విజయవాడ | పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, భాద్రపద మాసం, శుక్ల, తిథి : విదియ రా. 9.58, నక్షత్రం : పుబ్బ మ. 3.54, వర్జ్యం రా. 11.08 వరకు తిరిగి రా.12.44 వరకు, రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.42 నుంచి 12.33 వరకు, సూర్యోదయం: ఉ. 6.04 గం; సూర్యాస్తమయం: సా. 6.34 గం.



ముమ్మారు తలాక్‌పై పార్లమెంటులో
చట్టం చేయండి
6 నెలల గడువిచ్చిన సుప్రీం కోర్టు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అయితే, ఈ విషయంలో పార్లమెంట్ లో ఓ చట్టం చేయాల్సి వుందని, అంతవరకూ తమ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేస్తూ, ఇంజక్షన్ ఆర్డర్ వేసింది. ఈ విషయంలో ప్రభుత్వం చట్టం చేసేంత వరకూ తమ ఆర్డర్ అమలవుతుందని పేర్కొంది. అసలు కేసులో తాము కల్పించుకోవాలన్న ఉద్దేశం లేదని, అయితే, కేసు తీవ్రత దృష్ట్యా, తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ, నిర్ణయాధికారాన్ని పార్లమెంట్ కే వదిలేస్తున్నట్టు తెలిపింది.

న్యూ ఢిల్లీ : ముస్లిం సమాజంతో పాటు దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రిపుల్ తలాక్ విషయంలో ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు అత్యున్నత ధర్మాసనం కీలక తీర్పిచ్చింది. సుదీర్ఘకాలంగా వాదనలు విన్న న్యాయస్థానం, ట్రిపుల్ తలాక్ పై ఆరు నెలల పాటు స్టే విధిస్తున్నామని, ఈలోగా చట్ట సవరణ చేసి, ట్రిపుల్ తలాక్ చెల్లకుండా పార్లమెంటులో నూతన చట్టం తేవాలని కోరింది. ఇన్ స్టంట్ గా మూడు సార్లు తలాక్ చెప్పడం ద్వారా భార్యను వదిలించుకోవాలని చూడటం అత్యంత హేయమైన చర్యని ఈ సందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది. ఫోన్ లేదా సామాజిక మాధ్యమాల్లో తలాక్ చెప్పడం చట్ట సమ్మతం కాదని, అటువంటివి చెల్లబోవని పేర్కొంది. కొత్త చట్టం తెచ్చేటప్పుడు ముస్లిం లాబోర్డు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని పార్లమెంట్ కు సుప్రీంకోర్టు సూచించింది. ట్రిపుల్ తలాక్ చట్ట విరుద్ధమని, పార్లమెంట్ ఆరు నెలల్లోగా చట్టం చేసే వరకూ తలాక్ చెప్పడాన్ని నిషేధిస్తున్నామని ఈ ఉదయం తీర్పిచ్చిన

మిగతా 6లో



ట్రిపుల్ తలాక్ చెల్లదు
ఆరు నెలల పాటు నిషేధం

- ఈలోగా చట్టం చేసి మహిళలను ఆదుకోండి
- కీలక తీర్పిచ్చిన సుప్రీంకోర్టు
- ఐదుగురు సభ్యుల అత్యున్నత ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
- ఇస్లామిక్ దేశాల్లోనే లేదు ఇక్కడెందుకు?
- ట్రిపుల్ తలాక్ పై సుప్రీం న్యాయమూర్తుల్లో విభేదాలు!
- ట్రిపుల్ తలాక్ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం: మోదీ
- ట్రిపుల్ తలాక్ రద్దు; జెట్ స్పీడ్ నిర్ణయం
- అన్ని రాష్ట్రాలూ అభిప్రాయాలు చెప్పాలని కోరిన కేంద్రం



సాకేత్, పుజారాలకు అర్జున



- ఏడుగురికి ద్రోణాచార్య
- ముగ్గురికి ధ్యాన్‌చంద్ అవార్డులు
- క్రికెటర్ పుజారా ఖాతాలో అర్జున
- తెలుగుతేజం సాకేత్‌కు అర్జున అవార్డు

క్రీడా రంగం లో అద్భుత ప్రదర్శన కనబర్చే క్రీడాకారులకు ఏటా ఇచ్చే రాజీవ్ ఖేల్‌రత్న, అర్జున అవార్డులను ఈ (2017) ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు ప్రకటించింది. ఈ సంవత్సరానికి గాను క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న ఇద్దరు క్రీడాకారులకు దక్కగా... అర్జున పురస్కారాలు 17 మందికి, ఉత్త మ శిక్షకులకు ఇచ్చే ద్రోణాచార్య అవార్డు ఏడుగురికి దక్కింది.

కృష్ణ నీరు అందరికీ సమానం
కీలక సూచన చేసిన కృష్ణ యాజమాన్య బోర్డు



- విభజన చట్టం ఆధారంగానే నీటి పంపిణీ
- స్పష్టంచేసిన కృష్ణాబోర్డు యాజమాన్యం
- ఉమ్మడి రాష్ట్రంలోని ప్రాజెక్టులుబోర్డు పరిధిలోకి తెండి-బోర్డుకు ప్రతినిధుల వినతి

విజయవాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వాటాల ఆధారంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు కృష్ణా నది జలాలలను పంచుకోవాల్సి ఉందని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు స్పష్టంచేసింది. కృష్ణా నది యాజమాన్య

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

2018 నుంచి ఎయిమ్స్




- అవినీతి నిర్మూలనే లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారు
- గుంటూరు జిల్లాలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం, శిక్షణా భవనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా
- అతి త్వరలో ఎయిమ్స్ నిర్మాణ పనులు
- వెల్లడించిన నడ్డా
- చంద్రబాబుతో ప్రత్యేక చర్చలు

గుంటూరు, మేజర్‌న్యూస్ : వచ్చే ఏడాది నుంచే ఎయిమ్స్‌లో తరగతులు ప్రారంభమవుతాయని కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా స్పష్టంచేశారు. గుంటూరు జిల్లా తాడికొండలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం, శిక్షణ కేంద్రం భవనాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత వైద్యులకు క్షేత్రస్థాయి అనుభవం కోసం ఆస్పత్రి నిర్మాణం చేపట్టినట్టు నడ్డా తెలిపారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు అనుబంధంగా ఆర్‌హెచ్‌టీసీని ఏర్పాటుచేశారు. వైద్య సేవల విషయంలో ఏపీ ప్రభుత్వం చేస్తున్న సేవలను అభినందిస్తున్నానని జె.పి నడ్డా అన్నారు. హెల్త్ సెంటర్‌ను, విద్యార్థుల వసతి గృహాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఎయిమ్స్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. వచ్చే ఏడాది ఎయిమ్స్ తరగతులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాతిమా వైద్య కళాశాల విద్యార్థులకు న్యాయం చేస్తామన్నారు. కోర్టు తీర్పు ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టంచేశారు. నీట్‌కు సంబంధించి 371డి అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఫాతిమా మెడికల్ కాలేజి వివాదంపై కేంద్ర మంత్రికి మరోసారి వివరించామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు చెప్పారు. కోర్టు నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటామని, ఈ కాలేజీ విద్యార్థులకు ప్రభుత్వం తరపున కచ్చితంగా న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కోర్టు వారికి ఎక్కడ అవకాశం కల్పించమని చెప్తే అక్కడ చదువుకునే అవకాశం ఇస్తామన్నారు. అలాగే గేట్‌లో ఏపీ విద్యార్థులకు సంబంధించి ఆర్టికల్ 371-డిలో ఉన్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి కూడా నడ్డాకు

మిగతా 6లో

అంతే ఇంతే!



మహిళా బిల్లులాగా ఇది కూడా పెండింగ్ పడిపోతుందేమో!

ఇక చలో కాకినాడ

- ఇక కాకినాడ కార్పొరేషన్‌పై దృష్టి?
- గెలిచి తీరాల్సిందేనని పార్టీ శ్రేణులకు సీఎం హుకుం?
- అదే రీతిలో వైసీపీ శ్రేణులకు జగన్ సూచన
- ప్రచారానికి చంద్రబాబు, జగన్
- మున్సిపల్ పోరుపైనా అంతే పట్టుదల?
- నంద్యాల తీర్పు ప్రభావం ఈ ఎన్నికలపై ఉంటుందా?
- సాధారణ ఎన్నికలకు ముందు మరో రెఫరాండం పోరు?
- కాకినాడ మున్సిపల్ ఎన్నికలపై పార్టీ శ్రేణులతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- ఇక కాకినాడలోనూ హోరా హోరీ ప్రచారం?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నంద్యాల ఉప ఎన్నికకు ఓటరు తీర్పు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న తరుణంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ని కలకు టీడీపీ, వైసీపీలు దృష్టిసారిస్తు న్నాయి. ఇంత వరకు నంద్యాల ఉప ప్రచారంలో పోటా పోటీ పడిన ఇరు పార్టీల అధినేతలు, నేతలు ఇక కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో అదే తీరును ప్రదర్శించేందుకు

మిగతా 6లో

మైనారిటీలో పళని
మద్దతు ఉపసంహరించుకున్న దినకరన్ వర్గం



- గవర్నర్‌ను కలిసిన దినకరన్ వర్గ ఎమ్మెల్యేలు
- రంగంలోకి దిగిన డీఎంకే నేత స్టాలిన్
- వెంటనే విశ్వాస తీర్మానాన్ని పెట్టండి
- శరవేగంగా మారుతున్న తమిళ రాజకీయాలు

వివరాలు 6లో

నేతలరాత ఏమిటో?

- నేడు నంద్యాల ఓటరు తీర్పు
- ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి
- ఓటింగ్ సరళిపైనే అందరి దృష్టి
- ఓటర్ల మొగ్గు ఎటు?
- ఓటరు తీర్పు ఫలితం 28న వెల్లడి





హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రచారంతో హోరెత్తించిన ఉప ఎన్నికల బరిలోని అన్ని పార్టీల ప్రసంగాలను ఆలకించిన నంద్యాల ఓటర్లు తమ తీర్పు ఇచ్చే సమయం వచ్చేంది. బుధవారంనాడు తన తీర్పు ఇచ్చేందుకు నంద్యాల ఓటర్లు సిద్ధమవుతున్నారు. ఈ నంద్యాల ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లను ఎన్నికల కమిషన్ పూర్తిచేసింది. బుధవారంనాడు ఈ ఉప ఎన్నిక ఉండటంతో మంగళ వారం నాటికే నియోజకవర్గంలోని అన్ని కేంద్రాలకు పోలింగ్ సామాగ్రి తరలివెళ్లింది. పోలింగ్ సిబ్బంది సహా దాదాపు 6వేల మంది ఎన్నికల విధుల్లో పాలు పంచుకుంటున్నారు. బుధవారం ఉదయం 7 గంటలను నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 144 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకంగా, 71 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా అధికార్లు గుర్తించారు. నియోజకవర్గం మొత్తం పోలింగ్ కేంద్రాలలో దాదాపుగా సమస్యాత్మకంగా ఉండటంతో ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పారామిలటరీ బలగాలకు అప్పగించనున్నారు. ఇప్పటికే 6 కంపెనీల కేంద్ర పోలీస్ బలగాలు నంద్యాలకు చేరుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ వెబ్‌క్యాస్టింగ్ సిబ్బంది సహా మొత్తం 10మంది విధులు

మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
బుధవారం
23 ఆగస్టు 2017

రాష్ట్రంలో పది రోజుల పాటు జానపద ఉత్సవాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అంతర్జాతీయంగా వివిధ దేశాలు, ప్రభుత్వాలు ఆగస్టు 22వ తేదీని ప్రపంచ జానపద దినోత్సవం గా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జన జీవనంలో, జాతి సాంస్కృతిక వారసత్వంలో అత్యంత కీలకమైన అభివ్యక్త రూపాలు జానపద కళారూపాలు. నిజానికి జానపద కళలు అన్నీ జ్ఞానపదాలు, జన హృదయ కేతనాలు. తెలంగాణ అలాంటి హృదయ కళలకు, జ్ఞానపదాలకు పెట్టని కోట. తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు, జానపద కళలకు తరగని ఖజానా. ఈ విషయాన్ని పురస్కరించుకొని గౌరవ ప్రభుత్వ సలహాదారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షులు, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు సుదీర్ఘంగా చర్చించిన తర్వాత, తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ జానపద ఉత్సవాలను ఘనంగాను, అన్ని జిల్లాల్లోనూ స్థానిక జానపద కళాకారుల బృందాలను, సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలను కలుపుకొని నిర్వహించాలని నిర్ణయించటం జరిగింది. ఆ మేరకు ఈ ఉత్సవాలకు జానపద జాతర 2015 అని పేరు పెట్టి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జానపద జాతర పేరుతో జానపద ఉత్సవాలను 10 రోజులపాటు జరిగే సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది. ఈ ఉత్సవాలను భాషా సాంస్కృతిక శాఖ గత 2 సంవత్సరాలు విజయవంతంగా నిర్వహించింది. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ సంవత్సరం కూడా రాష్ట్ర వ్యాప్తంగా జానపద జాతర - 2017ను నిర్వహించాలని ప్రభుత్వ కార్యదర్శి ఆదేశాలు జారీ చేయటం జరిగింది. ప్రారంభోత్సవ వేడుకలు నిజామాబాద్, జోగులాంబ గద్వాల్, వరంగల్ రూరల్, ఆదిలాబాద్ జిల్లాలలో నిర్వహించి ఆగస్టు 31న రవీంద్ర భారతిలో ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు.

బాబు పతనం కాకినాడ నుంచే ప్రారంభం

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

కాకినాడ, మేజర్‌న్యూస్: టీడీపీ, చంద్రబాబు నాయుడు పతనం కాకినాడ నుంచే ప్రారంభమవుతుందని వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జోస్యం చెప్పారు. ప్రజలందరూ వైఎస్ జగన్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో మంత్రులు, ఎమ్మెల్యేలు కాకినాడలో తిష్ట వేశారని చెప్పారు. సీఎం రెండు రోజులు కాకినాడలో ఉండటానికి వస్తున్నారంటే టీడీపీ ఎంత అభద్రతా భావంతో ఉందో తెలుస్తుందని ఎద్దేవా చేశారు.

అత్యాధునికంగా కోహెడ, పటాన్ చెరు మార్కెట్లు

- గడ్డిఅన్నారం మార్కెటింగ్ కోహెడకు
- మలక్‌పేట మార్కెట్ పటన్‌చెర్వుకు తరలింపు
- నిమ్మ,దొండ, బత్తాయి మార్కెట్ ల నిర్మాణానికి 45 రోజుల డెడ్ లైను
- ఋఈఈ - నామ్ సాఫ్ట్ వేర్ సమస్యలు కేంద్రం దృష్టి
- ఖరీఫ్ దిగుబడులపై మార్కెట్ సంసిద్ధంగా ఉండాలి
- మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కోహెడ, పటన్ చెరు లలో తలపెట్టిన మార్కెట్ లను అత్యంత ఆధునికంగా, జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని మార్కెటింగ్, నీటిపారుదలశాఖ మంత్రి టి. హరీశ్ రావు ఆదేశించారు.గడ్డి అన్నారం మార్కెట్ ను కోహెడ కు,మలక్ పెట్ మార్కెట్‌ను పటన్ చెరుకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం నాడిక్కడ బి ఆర్ కె భవన్ లో మార్కెటింగ్ శాఖ పనితీరును ఆయన సమీక్షించారు.పటన్ చెరు, కోహెడ మార్కెట్ ల నిర్మాణానికి సంబంధించి వీటితో ముడిపడిన అన్ని వర్గాలతో,బిల్డర్లు, బ్యాంకర్లు, ట్రేడర్లు,రైతులు, అందరితోనూ విస్తృతంగా చర్చలు జరపాలని సూచించారు. ఆయా వర్గాలకు కావలసిన వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ రెండు మార్కెట్ ల నిర్మాణం పై సమగ్ర నివేదికను 15 రోజుల్లో సమర్పించాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగులో ఉన్న నిమ్మ, దొండ, బత్తాయి మార్కెట్ ల నిర్మాణాన్ని 45 రోజులలో పూర్తి చేయాలని హరీశ్ రావు ఆదేశించారు. ఈ డెడ్ లైను లోపు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఈ –నామ్, కోల్డ్ స్టోరేజ్ లు, ఖరీఫ్ దిగుబడుల సేకరణకు మార్కెటింగ్ శాఖ సంసిద్ధత తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు.రాష్ట్రంలో పెరుగుతున్న పత్తి సాగు నేపథ్యంలో ఖరీఫ్ లో రానున్న దిగుబడి సేకరణ పై తీసుకోవలసిన చర్యలపై మంత్రి హరీశ్ రావు సమీక్షించారు.ఈ సారి పత్తి దిగుబడి పెరిగే అంచనాలు ఉన్నదున వాటి కొనుగోలుకు సంబంధించి కొనుగోలు కేంద్రాలు, మార్కెటింగ్ యంత్రాంగం, సిద్ధంగా ఉండాలని మంత్రి అన్నారు.

ఇప్పటికే తెలంగాణ లో 44 వ్యవసాయ మార్కెట్ లలో విజయవంతంగా అమలవుతున్నదని అయితే సాఫ్ట్ వేర్ సమస్యలు తరుచూ తలెత్తుతున్నందున ఆయా సమస్యలను వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. నాబార్డు నిధులు సమీకరించి 9 కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని మార్కెటింగ్ మంత్రి ఆదేశించారు.రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో దడవాయిల సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి ఒక వినతిపత్రం సమర్పించారు.

వ్యవసాయ మార్కెట్ లలో దడవాయిల లైసెన్సు బదిలీలో ఉన్న నిబంధనల లో కొన్ని సడలింపు లను ఇస్తూ పెండింగులో ఉన్న లైసెన్సు బదిలీ దరఖాస్తులను 15 రోజుల్లో క్లియర్ చేయాలని మార్కెటింగ్ మంత్రి ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో దడవాయి ల సౌకర్యాలపై అధ్యయనం చేయాలని మార్కెటింగ్ అధికారులను హరీశ్ రావు సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి,జె.డి.లు లక్ష్మణుడు, పి . రవికుమార్, డిప్యూటీ డైరెక్టర్ మల్లేశం, ఓ.ఎస్.డి జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై మూడు నెలల్లోగా కమిషన్

హైకోర్టుకు ప్రభుత్వం స్పష్టీకరణ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో రైతుల సమస్యలు, వివాదాల పరిష్కారానికి మూడు నెలల్లోగా కమిషన్ ఏర్పాటుచేయాలని తెలంగాణ ప్రభు త్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు మంగళవారం మరోసారి విచారణ జరిపింది. చట్టప్రకారం రైతుల సమస్య పరిష్కా రానికి కమిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ.. సర్కారు పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. రైతు కమిషన్ ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో చెప్పాలని గత విచారణ సందర్భంగా హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీంతో మూడు నెలల్లో కమిషన్ ఏర్పాటుచేస్తామని ఇవాళ హైకోర్టుకు ప్రభుత్వం నివేదించింది. దీనిపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం మూడు నెలల్లోగా కమిషన్ ఏర్పాటుచేయాలని ఉత్తర్వులు జారీచేసింది. హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి సహా ఐదుగురు సభ్యులు కమిషన్‌లో ఉండాలని స్పష్టంచేసింది.

సీఎం పదవి, లక్ష కోట్లను కాపాడుకోవడంపైనే జగన్ ధ్యాస

మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి



అమరావతి,సూర్యప్రతినిధి: సీఎం పదవి, లక్ష కోట్లను కాపాడుకోవడంపైనే జగన్ ధ్యాస ఉందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ జగన్‌కు ప్రజల సంక్షేమం అవసరం లేదని అన్నారు. దేవతల యజ్ఞాన్ని రాక్షసులు అడ్డుకున్నట్టు చంద్రబాబు మంచి పనులకు జగన్ అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. జగన్ ఎన్నటికీ సీఎం కాలేరని ఆయన అన్నారు.జగన్ ప్రజల సంక్షేమం కోసం ఆలోచించ కుండా తన స్వార్థం కోసం సీఎం పదవి కోసం ఆరాటపడుతున్నాడని ఆయన ఆరోపించారు.జగన్ ఎన్నటికి కలలు తప్ప ఆశలు నెరవేయదని తెలిపారు. డబ్బు,అధికారం దాహం తప్ప మరొకటి జగన్ కు లేదని తెలిపారు.

బీ.సీలకు విధులేవి?

ఆర్థిక శాఖ మంత్రితో బీసీ నేతల చర్చలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్లకు పూర్తి స్థాయి బడ్జెట్ విడుదల చేసిన ప్రభుత్వం.. బి.సి కార్పొరేషన్, 12 బి.సి కుల ఫెడరేషన్లకు నిధులు విడుదల చేయక పోవడం అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య అన్నారు. గత సంవత్సరం బకాయిలు 102 కోట్లు ఇవ్వడానికి రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి అంగీకరించి ఇంతవరకు విడుదల చేయకపోవడంతో కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం సచివాలయంలో ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ తో చర్చలు జరిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరషన్లలో ఏ సంవత్సరం కు ఆ సంవత్సరం బకాయిలు లేకుండా చెల్లిస్తున్నారు.కాని బి.సి కార్పొరేషన్ కు గత మూడు సంవత్సరాలుగా చెల్లించకుండా బకాయిలు పేరుకుపోయాయన్నారు. 2014-15 సంవత్సరం లో లబ్దిదారులను ఎంపిక చేసి కూడా చెల్లించకుండా అన్యాయం చేశార ని, దీనిపై అనేక సార్లు విజ్ఞప్తి చేయగా 102 కోట్లు బకాయిలు ఇస్తామని వాగ్దానం అమలు చేయాలన్నారు. ఇటివల అన్ని జిల్లాలకు ఇతర కార్పోరేషన్లకు బడ్జెట్ విడుదల చేశారు.కాని బి.సి కార్పోరేషన్ కు విడుదల చేయకపోవడం తో బి.సి ప్రజలంతా ఆఫీసుల చుట్టు తిరుగుతూ చాల ఆందోళన చెందుతున్నారని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బి.సి కార్పోరేషన్ కు 2 వేల కోట్లతో పాటు ఒక్కో ఫెడరేషన్‌కు రూ.500కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తొందరలో పెండింగు బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో గుజ్జ కృష్ణ, గోరిగె మల్లేష్, సి.యం.యాదవ్, నంద గోపాల్, జి. కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ భర్త హల్‌చల్

2 లక్షలు ఇస్తరా..ఇళ్లు ఖాళీ చేస్తారా..

విజయవాడ,సూర్యప్రతినిధి: నగరంలో ఓ కార్పొరేటర్ షాడో భర్త హల్‌చల్ చేశాడు. మొగల్‌రాజపురం కార్పొరేటర్ భర్త రత్నాకర్ కన్ను పేదలపై పడింది. కొండపై ఉన్న ఇళ్లు ఖాళీ చేయాలని కొంత కాలంగా వారిని వేధిస్తున్నాడు. లేదంటే రూ. 2 లక్షల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాడు. రెండేళ్లుగా అక్కడే నివాసం ఉంటున్న బాధితులు అతని బెదిరింపులను పట్టించుకోలేదు. మంగళవారం ఉదయం రత్నాకర్ తన అనుచరులను వారిపైకి పంపించాడు. పలుగులతో వెళ్లినవాళ్లు పేదల ఇళ్లు కూలగొట్టేందుకు సిద్ధమయ్యారు. ఇంట్లోని వస్తువులు బయటకు విసిరేసి నానా బీభత్సం సృష్టించారు.

నేను సర్కార్ దవాఖానకే పోత బిడ్డ : కేటీఆర్

సిరిసిల్ల,మేజర్‌న్యూస్: వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చిన తర్వాత వైద్య విధానంలో వినూత్నమైన మార్పులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రిలో ఐసీయూ, డయాలసిస్, రక్తనిధి కేంద్రాలను వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కలిసి ప్రారంభించారు. సిరిసిల్లలో నర్సింగ్ కళాశాల భవనానికి మంత్రులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఒకప్పుడు నేను సర్కార్ దవఖాను పోను బిడ్డ అనే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత.. నేను సర్కార్ దవఖానకే పోత బిడ్డ అని చాలా మంది అంటున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తున్నారని స్పష్టం చేశారు. . మంగళవారం నాడు 10 పడకలతో ఐసీయూ కేంద్రం, 8 వెంటిలేరట్లు ప్రారంభించామని మంత్రి తెలిపారు. సిరిసిల్ల ఆస్పత్రిలో 100 మందికి డయాలిసిస్ చేసే సదుపాయం కల్పించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 డయాలిసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు కేటీఆర్. సిరిసిల్ల జిల్లాలోనే 800 కేసీఆర్ కిట్లు అందజేశామని గుర్తు చేశారు.ప్రభుత్వ ఆస్పత్రులపై సామాన్యులకు నమ్మకం కలగాలంటే వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా కేంద్రానికి అనుసంధానించాలని కలెక్టర్‌కు కేటీఆర్ సూచించారు. సిరిసిల్లలో రూ. 36.50 కోట్లతో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే సంవత్సరమే తరగతులను ప్రారంభిస్తామని తెలిపారు. సిరిసిల్లలో 100 పడకల ఆస్పత్రికి అదనంగా రూ.



13.50 కోట్లతో 50 పడకల మాతాశిశు సంరక్షణ కేంద్రానికి మంత్రి లక్ష్మారెడ్డి ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు కేటీఆర్.

అన్ని జిల్లా కేంద్రాల్లో జనరిక్ ఔషధి కేంద్రాలు : మంత్రి లక్ష్మారెడ్డి

అన్ని జిల్లా కేంద్రాల్లో జనరిక్ ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వైద్యారోగ శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రకటించారు. సిరిసిల్లలో దయాగ్నటిక్, జనరిక్ ఔషధి కేంద్రం త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 ఆస్పత్రుల్లో ఐసీయూ కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. చిన్న వయసులో గర్భసంచులు తొలగిస్తే మహిళలకు ఇబ్బందులు వస్తాయన్నారు. అనవసర శస్త్ర చికిత్సలు తగ్గించేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు.

అవినీతి నిర్మూలనే లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారు

కేంద్రమంత్రి జేపీ నడ్డా



గుంటూరు,సూర్యప్రతినిధి: అవినీతి నిర్మూలనే లక్ష్యంగా మోది సనిచేస్తు న్నారని కేంద్రమంత్రి జేపీ నడ్డా తెలిపారు. మంగళవారం బీజేపి ఆధ్వర్యంలో హిందూ ఫార్మసీ కళాశాలలో సంకల్ప సిద్ధి-నవ భారత నిర్మాణ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి జేపీ నడ్డా, పాల్గొ న్నారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ అవినీతి నిర్మూ లనే లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని ఆయన వాఖ్యానించారు. అమెరికా సహా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని తెలిపారు. మోది ప్రభంజనంతో తిరిగి మళ్లీ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రజా సంక్షేం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మంత్రి కామినేనిశ్రీనివాస్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

త్రిపుల్ తాలక్‌పై సుప్రీం తీర్పును గౌరవిస్తా..!

- క్షేత్రస్థాయిలో అమలు కష్టం
- అమలులో కఠిన సవాళ్లుంటాయి
- ఎంఐఎం నేత అసుదుద్దీన్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇస్లాంలో ఆచారంగా కొనసాగుతోన్న త్రిపుల్ తలాక్ విధానం.. ఖురాన్ నియమాలకు కూడా విరుద్ధమని సుప్రీంకోర్టు ధర్మాసనం మెజారిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మంగళవారం వెలువరించిన తీర్పులో త్రిపుల్ తలాక్‌పై నిషేధం విదించారు. ఈ తీర్పును ప్రధాన రాజకీయ పక్షాలైన బీజేపీ, కాంగ్రెస్‌లు స్వాగతించాయి. కాగా, ఆలిండియా మజ్లిస్ ఇతేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ మాత్రం తీర్పును గౌరవిస్తూనే భిన్నంగా స్పందించింది. సుప్రీం తీర్పుపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును మనం తప్పక గౌరవించాలన్నారు. అయితే ఇది ఏకపక్షంగా వచ్చిన తీర్పుకాదని గుర్తుంచుకోవాలి. తలాక్ రద్దు తీర్పును క్షేత్ర స్థాయి అమలు చేయాలంటే చాలా కఠినమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని అసద్ అన్నారు. ఈ తీర్పు క్షేత్రస్థాయిలో అమలు అంత సులభం కాదన్నారు. చట్టాలుచేయడం, తీర్పులు వెలువరించడం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. త్రిపుల్ తలాక్ అనేది ఓ సామాజిక అంశమని, సంస్కరణల ద్వారానే మార్పురావాలని అన్నారు. సామాజిక సంస్కరణలు జరిగి సమాజంలో మార్పులు రావాల్సి ఉందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిగా చదివిన తర్వాత మళ్లీ దీనిపై స్పందించనున్నట్టు చెప్పారు. ప్రాథమిక హక్కులు ప్రకారం పర్సనల్ లాపై సవాల్ చేయడం కుదరదన్నారు. ఈ సాయంత్రం లోపు పర్సనల్ లా–బోర్డు ఈ తీర్పుపై స్పందించే అవకాశం ఉందని ఓవెసీ చెప్పారు. ఈ అభిప్రాయం కేవలం తమ పార్టీ(ఎంఐఎం)ది మాత్రమేనని, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు(ఏఐఎంపీఎల్‌బీ)ది కాదని ఆయన స్పష్టం చేశారు.



విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే చింతల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం నేమి ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బడి గుడి కార్యక్రమములో భాగంగా సొమాజీగూడా ఎం ఎస్ మక్తాలోన్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లోని విధ్యార్తులకు బ్యాగులు,నోట్ బుక్స్, షూ, సాక్సులను పంపిణీ చేశారు. మెత్తం 287 విధ్యార్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేయకుండా.. విద్య పై దృష్టి సారించాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, అందుకు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమములో స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాసర్, ఉపాధ్యా యులు , బిజెపి నాయకులు ఎన్ ప్రేం రాజ్ సిటీ వైస్ ప్రెసిడెంట్, తలారి శ్రీనివాస రావ్ డివిజన్ అధ్యక్షులు మున్నాభాయ్, ఖాసింఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీల ఇళ్ల నిర్మాణానికి టెండర్లు

సీఆర్డీ కమిషనర్ శ్రీధర్

అమరావతి,సూర్యప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్‌ల కోసం ఇళ్ల నిర్మాణం తలపెట్టింది సీఆర్డీఐ. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సీఆర్డీఏ కమిషనర్ శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ రూ.680 కోట్లతో ఇళ్ల నిర్మాణానికి టెండర్లు పిలిచామన్నారు. 18 టవర్లలో 432 అపార్టమెంట్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. శాసనసభ భవన నిర్మాణానికి 'పైల్ లోడ్ టెస్ట్' కోసం టెండర్లు పిలిచాం.. ఈ పనులకు రూ. 72 లక్షల ఖర్చు అవుతుందని శ్రీధర్ పేర్కొన్నారు.

పుంజుకున్న ఖరీఫ్

- 10 జిల్లాలు మినహా మిగతా చోట్ల సాధారణ వర్షపాతం
- 2016లో పత్తి రైతులకు 25 లక్షల కార్డులు
- పంటల విస్తీర్ణం ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరుగుతున్నాయి
- పత్తి కొనుగోలు కోసం 150 సిసిఐ కేంద్రాలు
- దాదాపు 130 కేంద్రాలు వచ్చే సూచనలు ఉన్నాయి
- వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇటీవల కురిసిన వర్షాలతో ఖరీఫ్ పంటలు పుంజుకున్నా యని, పత్తి రికార్డు స్థాయిలో సాగవుతోందని వ్యవసాయ కార్యదర్శి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలోనే కాకుండా, దేశం మొత్తంగానే ఈ సారి పత్తి విస్తీర్ణం పెరిగిందన్నారు. సచివాలయంలో మంగళవారంనాడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా మార్కెటింగ్ అధికారులకు పార్థసారథి దిశానిర్దేశం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ కమిషనర్ డా. ఎం. జగన్ మోహన్, డైరెక్టర్ మార్కెటింగ్ లక్ష్మీబాయి పాల్గొన్నారు. రాష్ట్రంలో 10 జిల్లాల్లో తప్ప మిగతా చోట్ల సాధారణ వర్షపాతం నమోదు అయిందని పార్థసారథి తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా స్థాయి మార్కెటింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు. పంటల విస్తీర్ణం ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరుగుతున్నాయని కాబట్టి ముందుగానే వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో, తగిన ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. వివిధ జిల్లా వ్యవసాయ అధికారుల, జిల్లా స్థాయి మార్కెటింగ్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తగిన సూచనలు చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, మార్కెటింగ్ శాఖ సంయుక్తంగా పత్తి కనీస మద్దతు ధర స్థిరీకరణకు నిర్వహిస్తున్న ప్రాజెక్టు అంచనాలను, సూచనలను సెప్టెంబర్ నెలాఖరుకల్లా వచ్చే అవకాశం ఉదని తెలిపారు. పత్తి కొనుగోలు కోసం 150 సిసిఐ కేంద్రాల అవసరాన్ని తెలపగా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని దాదావు 130 కేంద్రాలు వచ్చే సూచనలు ఉన్నాయని వ్యవసాయ కార్యదర్శి తెలియజేశారు. పత్తి రైతులకు బార్ కోడెడ్ ఐడి కార్డులు అందజేయాలని నిర్ణయించామని చెప్పారు. 2016లో పత్తి రైతులకు 25 లక్షల కార్డులు అందజేసినట్లు గుర్తుచేసారు. అలాగే 2017 ఖరీఫ్ నాటికి పెరిగిన పత్తి రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు. దీనివల్ల దళారుల ప్రమేయాన్ని నిలువరించవచ్చని అన్నారు.ఆ సమాచారాన్ని మార్కెటింగ్ శాఖకు అందజేయాలని అన్నారు. దీని ద్వారా బార్ కోడెడ్ కార్డులు అందజేయడానికి వీలవుతుందని అన్నారు. గులాబి రంగు పురుగు స్థితిగ తులు, యాజమాన్యంపై అధికారులతో చర్చించారు.

డైరెక్టర్, మార్కెటింగ్ శ్రీమతి లక్ష్మీబాయి పత్తి రైతు వివరాలను ఇవ్వమని కోరారు. ఈ సమాచారంతో పత్తి కనీస మద్దతు ధర సిసిఐ సెంటర్ల అంచనాకు, ఈ-నామ్ అమలుకు వీలవుతుందని అన్నారు. జిల్లాలలో ఉన్న జిన్నింగ్ మిల్లులు వాటి లైసెన్స్ వివరాలను మార్కెటింగ్ శాఖకు ఇవ్వమని కోరారు. కొత్తగా జిన్నింగ్ మిల్లులకు దరఖాస్తులు ఉంటే ఆ వివరాలను మార్కెటింగ్ శాఖకు తెలియజేయమని కోరారు.

వ్యవసాయ కమిషనర్ డా. ఎం. జగన్ మోహన్, ఐ.ఎ.ఎస్., రైతు సమగ్ర సర్వే డాటా కంప్యూటరీకరించడం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సమగ్ర సర్వే డాటా పొందుపరచడం ఆగస్టు 31 కల్లా పూర్తిచేయాలన్నారు. సాంకేతిక ఇబ్బందులు తలెత్తిన 5 జిల్లాలకు సెప్టెంబర్ 5 గడువుగా నిర్ణయించారు. ఎస్.సి, ఎస్.టి. లబ్దిదారుల జాబితాలను పోర్టల్ లో పొందుపరచాలని ఆదేశించారు. మండల స్థాయిలో రైతు సమావేశ వేదికలు నిర్మించడానికి సంబంధించిన ప్రతిపాదనలను సెప్టెంబర్ 10 లోవు పంపాలని అధికారులను ఆదేశించారు. శాస్త్రవేత్తల నుంచి అందుతున్న సమాచారం మేరకు గులాబి రంగు పురుగు యాజమాన్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఢిల్లీ వెళ్లిన వెంకయ్య



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మంగళవారం ఉదయం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన పౌరసన్మానం కోసం సోమవారం ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. రాజ్‌భవన్‌లో సన్మానం ముగిసిన తర్వాత రాత్రి ఇక్కడే బస చేసి ఉదయం బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. గవర్నర్ నరసింహన్, ఉపముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేం దర్, డీజీపీ అనురాగ్‌శర్మ ఉపరాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఏబీఎన్ చానల్‌పై వైసీపీ ఫిర్యాదు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గడువు ముగిసినా మంత్రులు, టీడీపీ నాయకులు నంద్యాలలోనే ఉన్నారని వైసీపీ నాయకులు మంగళవారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, కె.శివకుమార్, చల్లా మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్‌ను కలిసి ఈ మేరకు విజ్ఞాపనపత్రం సమర్పించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ చానల్‌పైనా ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ నేతలు నిర్వహించే విలేకరుల సమావేశాలపైనా కూడా దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రచార గడువు ముగిసినా మంత్రులు, స్థానికేతర టీడీపీ నాయకులు ఇంకా నంద్యాలలో తిష్ట వేశారని ఆరోపించారు. స్థానికేతర నేతలను తక్షణమే అక్కడి నుంచి పంపించాలని ఎన్నికల అధికారిని కోరినట్టు తెలిపారు. ముక్కుపుడకలు, చీరలు, మద్యం కూడా విచ్చలవిడిగా పంచుతున్నారని వెల్లడించారు. ఈసీ ఆదేశాలను పట్టించుకోకుండా సర్వే వివరాలు ప్రసారం చేసిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ చానల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాలలో టీడీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే కేబినెట్ అంతా అక్కడ మకాం వేసిందని ఆరోపించారు. అన్నివర్గాల ప్రజలు తమను ఆదరిస్తుండటంతో ఆంధ్రజ్యోతితో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని పేర్కొన్నారు. ఓటర్లకు డబ్బులు పంచుతూ దొరికిపోయిన టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వెంటనే చర్యలు తీసుకోవాలని భన్వర్‌లాల్‌కు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని నంద్యాలలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఎం చంద్ర బాబు ప్రెస్‌మీట్లను కర్నూలు జిల్లాలో ప్రసారం కానివ్వబోమని భన్వర్‌లాల్ తమకు హామీయిచ్చారని తెలిపారు.

జాబ్ లేదు.. కానీ, కొడుక్కి మంత్రి పదవి

కాకినాడ, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దారుణంగా మోసం చేశాడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. ఇంటికో జాబ్ సంగతి ఏమోగానీ తన కొడుక్కి మాత్రం మంత్రి పదవి ఇచ్చుకున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 600 హామీల్లో ఒక్కటి కూడా ఆయన అమలు చేయలేకపోయారని ఆమె అన్నారు. ఇక రిజర్వేషన్ల పేరుతో కాపులను దారుణంగా మోసం చేశారని, పైగా ఉద్యమం చేస్తున్న ముద్రగడను ఇంట్లో నిర్బంధించి వేధిస్తున్నారని తెలిపారు.

నంద్యాల ఉప ఎన్నికలలో యువతే కీలకం

- యువ ఓటర్లు తమ 'తీర్పు' ఎటో ఇప్పటికే ఒక నిర్ణయం
- మొత్తం ఓటర్లలో 39 శాతం మంది యువ ఓటర్లు
- 18 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న ఓటర్లు 83 వేలకుపైగా
- 'యువత'లో కూడా పురుష ఓటర్లు 48 శాతం కాగా, మహిళా ఓటర్లు 52 శాతం




(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి): యువత ఓట్లు ప్రతిష్ఠాత్మక ఎన్నికలను ప్రభావితం చేయబోతోంది. కాలమాన పరిస్థితులను అవగాహన చేసుకోవడంతో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు సాక్షి భూతంగా నిలిచే యువజనుల ఓటు తర్జం ఉప ఎన్నికల్లో కీలకంగా మారింది. నియోజకవర్గంలో సుమారు లకారం వరకు ఉన్న ఈ ఓటర్ల తీర్పు ఎలాగుంటుందోనన్న ఆసక్తి రెండు ప్రధాన పార్టీల్లో నెలకొంది. ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్న యువ ఓటర్లు తమ 'తీర్పు' ఎటో ఇప్పటికే ఒక నిరయానికి రావడం పోటీ అభ్యర్థుల్లో మరింత గుబులు రేపుతోంది. నియోజకవర్గంలో 2,18,858 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 1,07,778 కాగా, మహిళల ఓటర్లు 1,11,018 ఇతరులు 62 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో 39 శాతం మంది యువ ఓటర్లే. 18 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న ఓటర్లు 83 వేలకుపైగా ఉన్నారు. వీరు ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలో గెలుపు ఓటములను నిర?యించే 'కీ'లక స్థానంలో ఉన్నారు. నియోజకవర్గం మొత్తం మీద వీరి ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలైన తెదేపా, వైకాపాలు వీరి మద్దతు పొందడానికి ఉప పోరు ప్రారంభమైన తొలి నాళ్ల నుంచే తంటాలు పడుతున్నాయి. 'యువత'లో కూడా పురుష ఓటర్లు 48 శాతం కాగా, మహిళా ఓటర్లు 52 శాతం ఉండటం విశేషం. నియోజకవర్గంలోని నంద్యాల పట్టణం, మండలం, గోస్పాడు మండలాల్లోని అన్ని గ్రామాల్లో కూడా యువ ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఇప్పటికే చాలా వరకు యువ ఓటర్లు తెదేపా, వైకాపాలుగా విడిపోయి ప్రచారాల్లో పాల్గొంటున్నా, ఎటూ మద్దతు తెలపకుండా తటస్థంగా ఉన్న ఓటర్లు వేల సంఖ్యలో ఉండటంతో వీరి ఓట్లు ఎటు పడతాయోనన్న ఆందోళన ప్రధాన పార్టీల్లో నెలకొంది. ప్రత్యేకించి నంద్యాల పట్టణంలో ఈ ఓటర్లు అధికంగా ఉండటం, వీరి మొగ్గు ఎటు వైపో తెలియకపోవడంతో ఉత్కంఠగా మారింది. నియోజకవర్గ తాజా ఎన్నికల గణాంకాల ప్రకారం 83,166 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషుల ఓటర్లు 39,919 కాగా, మహిళల ఓట్లు 43,246 ఓట్లు ఉన్నాయి. ఈ మొత్తం ఓట్లలో 65 శాతం నంద్యాల పట్టణంలోనే ఉన్నాయి. పట్టణంలో 1,42,628 ఓట్లు ఉండగా ఇందులో 58 వేలకుపైగా ఓటు యువతవే ఉండటం గమనార్హం. ఈ ఓటర్లలో అక్షరాస్యత 94 శాతం ఉంది. ఇక నంద్యాల మండలంలో 47,386 మంది ఓటర్లు ఉండగా 14 వేలకుపైగా యువ ఓటర్లు ఉన్నారు. మండలంలోని గ్రామీణ యువ ఓటర్లలో అక్షరాస్యత శాతం 76 శాతంగా ఉంది. గోస్పాడు మండలంలో మొత్తం ఓట్లు 28,844 ఉండగా ఇక్కడ సుమారు 10 వేల వరకు యువ ఓటర్లు ఉన్నారు. వీరి అక్షరాస్యత శాతం 72గా ఉంది. నియోజకవర్గంలో మొత్తం మీద సుమారు 40 శాతం వరకు ఉన్న యువ ఓటర్ల మదిని దోచుకోవడానికి తెదేపా, వైకాపాలు తమ పార్టీలోని యువ నాయకులతో ప్రచారం చేయడంతోపాటు ఈ వర్గం మనస్సును గెలుచుకోవడానికి వారి కోసం అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాలను వల్లె వేస్తూ ప్రచారం నిర్వహించాయి. మరో వైపు ఈ ఎన్నికల్లో సుమారు 13 వేల మంది యువత తొలిసారి ఓటు వేయనుంది. ఉప ఎన్నికల ప్రకటన వెలువడే వరకు కొత్తగా ఓటు కోసం 15 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకోగా 9,925 మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. ఇందులో 70 శాతం మంది యువ ఓటర్లే ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎక్కడ ఓట్లు ఎక్కువైతే అక్కడ దృష్టి సారింపు

నంద్యాల పట్టణంలో 58 వేలకుపైగా యువ ఓటర్లు ఉన్నారు. ఈ వర్గం ఓటర్లు ఎక్కువగా ఎన్జీవో కాలనీ, నడిగడ్డ, అరుంధతినగర్, దేవనగర్, మిషన్ కాంపౌండ్ల, బొమ్మలస్త్రం, రెవెన్యూ క్వార్టర్లు, టెక్కె, ఎస్బీఐ కాలనీ, బాలాజీ కాంప్లెక్స్, ఫరూక్‌నగర్, ఉప్పరిపేట, సలీంనగర్, పద్మావతినగర్, సాధిక్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉన్నారు. నంద్యాల మండలం రైతునగరం, కాంతినగర్, అయ్యలూరు, చాబోలు, కానాల, పొన్నాపురం, గోస్పాడు మండలం గోస్పాడు, దీబగుంట్ల, నెహ్రూనగర్, యాళ్లూరు తదితర ప్రాంతాల్లో ఉన్నారు. ఇటీవల కొత్తగా ఓటర్ల జాబితాలో చేరిన వారిలో కూడా నంద్యాల పట్టణం నుంచే ఎక్కువగా ఉన్నారు. కొత్తగా చేరిన ఓటర్లతోపాటు పాత యువ ఓటర్లలో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉండటంతో వీరి చేసే ఓటింగ్ విలక్షణంగా ఉండబోతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. విద్యార్థికులు ఎక్కువగా ఉంటే ఈ వర్గం ఓటర్లు ఇచ్చే తీర్పు ఎలాగున్నా ఇంటిల్లిపాదిని కూడా వీరు ప్రభావితం చేసే అవకాశాలను కూడా కొట్టి పారేయలేం. దీంతో ప్రధాన పార్టీలు రెండూ నామపత్రాలు, రోడ్డషోలు, ప్రదర్శనలు, బహిరంగ సభల్లో వీరు ఎక్కువగా కనిపించే విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. ముందస్తు జాగ్రత్తలో భాగంగా రెండు పార్టీలు వీరి చరవాణులకు సంక్షిప్త సందేశాలను పంపిస్తున్నాయి. 'ఆండ్రాయిడ్ల చరవాణుల' ప్రచారంతో వారికి చేరువగా వస్తున్నాయి.

నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో వైసీపీ చాప చుట్టేయడం ఖాయం



తూర్పుగోదావరి,సూర్యప్రతినిధి: నంద్యాల, కాకినాడ ఎన్నికల్లో వైసీపీ చాప చుట్టేయడం ఖాయమని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జోస్యం చెప్పారు. మంగళవారం మీడియాతో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఈ రెండు ఫలితాల తరవాత వైసీపీలో మరింత ముసలం రేగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసేందుకు కూడా అభ్యర్థులు కరువవుతారని చెప్పుకొచ్చారు. జగన్ ప్రస్టేషన్‌తో ప్రజలను కూడా బెదిరించి ఓట్లేయించుకోవాలని చూస్తున్నారని ప్రత్తిపాటి మీడియాకు వివరించారు. నంద్యాలలో రోజు రోజుకూ పడిపోతున్న గ్రాఫ్ చూసి అసహనంతో వైసీపీ నేతలు అరాచకాలు చేయాలని చూస్తున్నారన్నారు. అరాచకవాదులకు ఓటేయాలో అభివృద్ధికి ఓటేయాలో నంద్యాల, కాకినాడ ప్రజలకు బాగా తెలుసని మంత్రి ప్రత్తిపాటి తెలిపారు.

ఎమ్మెల్యే థియేటర్లకు విద్యుత్ నిలిపివేత

విజయవాడ,సూర్యప్రతినిధి: కృష్ణా జిల్లా నూజివీడు శాసనసభ్యుడు మేకా ప్రతాప్ అప్పారావుకు చెందిన రెండు సినిమా థియేటర్లకు విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ద్వారకా థియేటర్‌కు రూ. 8.50లక్షలు, తిరుమల థియేటర్‌కు రూ.6లక్షల మేర విద్యుత్ బకాయిలు ఉన్నందున సరఫరా నిలిపివేసినట్లు అధికారులు చెబుతున్నారు. బిల్లు చెల్లించాలని అధికారులు గతంలో థియేటర్ యాజమాన్యాన్ని కోరారు. దీంతో ఎమ్మెల్యే రూ. 1.50 లక్షల చెక్కును సంబంధిత శాఖ అధికారులకు ఇవ్వగా అది బౌన్స్ అయింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు థియేటర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు చెప్పారు.

కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

విశాఖపట్నం,సూర్యప్రతినిధి: తీసుకున్న డబ్బులు చెల్లించమని కోరేందుకు వెళితే తనపై దాడి చేశారంటూ విశాఖలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రమణమూర్తి రాజుపై రాజన్ బాబు అనే వ్యక్తి పోలీసులకు పిర్యాదు చేశారు.మంగళవారం రాజన్ బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సన్నిహితుడు రామాల మూలరాజు అకౌంట్‌లో తాను డబ్బులు వేసినట్టు రాజన్ బాబు చెప్పారు. ఏడేళ్ల క్రితం తీసుకున్న అప్పును ఇప్పటి వరకు చెల్లించలేదని, పలుమార్లు అడిగినా రమణ మూర్తి దాటవేస్తూ వచ్చారని పోలీసులకు పిర్యాదు చేశారు. డబ్బు కోసం ఇటీవల ఇంటికి వెళితే ఎందుకొచ్చావంటూ రమణమూర్తి, అతని అనుచరులు తనపై దాడి చేశారని వాపోయారు. తప్పించుకుని పారిపోయేందుకు యత్నించగా కారుతో గుద్దేందుకు యత్నించారని బాధితుడు పిర్యాదులో పేర్కొన్నారు. ఎప్పుడైనా ఈ ఏరియాలోకి వస్తే కాల్చి చంపేస్తానని బెదిరించారని రాజన్ బాబు తెలిపారు. పిర్యాదు స్వీకరించిన పోలీసులు లీగల్‌గా ఎలా ఉంటే అలా విచారణ జరుపుతామని చెప్పారు.

సగర (ఉప్పర) లను ఎంబీసీలుగా గుర్తించండి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అన్ని రంగాలలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన సగర(ఉప్పర)లను ఎంబీసీలుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేసింది. మంగళవారం ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఛైర్మన్ బిఎస్.రాములు, సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్, ఆంజనేయగౌడ్‌లను సగర సంఘం అధ్యక్షుడు బంగారు నర్సింహా సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి శేఖర్ సగరల నాయకత్వంలో పలు జిల్లాల నుండి భారీ ఎత్తున తరలి వచ్చి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజక రంగాలలో పూర్తిగా నిర్లక్ష్యం కాబడి, పొట్ట కూటికోసం తట్ట, మట్టి, తాపీ మేస్త్రీ పనులతో భవన నిర్మాణ కార్మికులుగా జీవిస్తున్న తమ సామాజిక వర్గాన్ని ఎంబీసీ జాబితాలో చేర్చాలని బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. వృత్తిలో కొనసాగుతున్న 60ఏళ్లు నిండిన వారికి వృత్తి ఫింఛన్ కింద రూ. 3వేలు మంజూరు చేయాలన్నారు. సగర (ఉప్పర) ఆర్థిక ఫెడరేషన్‌కు రూ. 100 కోట్లు కేటాయించాలని, బ్యాంకు గ్యారంటీతో నిమిత్తం లేకుండా 90శాతం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని బీసీ కమిషన్‌ను కోరారు. అసంఘటిత కార్మికులుగా గుర్తించి సగర కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, నిర్మాణ పనులలో ప్రమాదాలకు గురైన కార్మికులకు అంగవైకల్యం చెందిన వారికి రూ. 5లక్షలు, మృతి చెందిన వారికి రూ. 10లక్షలు నష్ట పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని బంగారు నర్సింహా బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు.

శిల్పా మోహన్ రెడ్డి కోడలు నాగినిరెడ్డికి నోటీసులు

నంద్యాల, మేజర్‌న్యూస్: నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ తరపున పోటీ చేస్తున్న శిల్పా మోహన్ రెడ్డి కోడలు నాగినిరెడ్డికి నోటీసులు అందాయి. శిల్పా కుటుంబం ఆధ్వర్యంలో నడుస్తున్న శిల్పా సహకార బ్యాంక్ ఛైర్ పర్సన్‌గా ఆమె వ్యవహరిస్తున్నారు. శిల్పా సహకార బ్యాంక్ నుంచి మహిళలకు డబ్బును పంచుతున్నారని, శిల్పా సూపర్ మార్కెట్ నుంచి ఉచితంగా సరుకులను పంపిణీ చేస్తున్నారంటూ అధికారులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. వెంటనే సహకార బ్యాంక్, సూపర్ మార్కెట్‌లను మూసివేయాలని నోటీసులో ఆదేశించారు. ఈ నోటీసులపై నాగినిరెడ్డి స్పందించారు. గత ఆరు రోజులుగా పోలీసులు, సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే బ్యాంకు, సూపర్ మార్కెట్‌లు నడుస్తున్నాయని ఆమె తెలిపారు. వీటిని మూసివేసే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు.

నంద్యాలలో టెన్షన్... టెన్షన్

(నంద్యాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): నంద్యాల గడ్డపై ఎవరి జెండా ఎగురుతుందనే దానిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర విభజన తర్వాత జరుగుతున్న మొదటి ఉప ఎన్నికను తెదేపా, వైకాపాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తుండంతో అంతటా ఆసక్తి నెలకొంది. అభివద్ధి నినాదంతో తెలుగుదేశం పార్టీ ప్రజల్లోకి వెళ్లగా ప్రభుత్వం మోసపూరిత హామీలిస్తోందని, వాటిని నమ్మొద్దని వైకాపా ప్రచారం చేస్తోంది. మొదట్లో మామూలుగా సాగిన ప్రచారం ఎన్నికల గడువు దగ్గర పడుతున్న కొద్దీ తారస్థాయికి చేరింది. విమర్శలు, ప్రతి విమర్శలతో ఎన్నికల వాతావరణ వేడెక్కింది. ప్రతిపక్ష నేత, వైకాపా అధినేత జగన్ వరసగా ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. జగన్ దాదాపు 15 రోజులపాటు ఇక్కడే మకాం వేసి తన అభ్యర్థి తరవున ప్రచారం చేస్తుండగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు శని, ఆదివారాలు వరసగా రెండు రోజులు పర్యటించారు. తొమ్మిది పదిమంది మంత్రులు, ఇరుపార్టీలకు చెందిన దాదావు 50మంది ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల ప్రధాన నాయకులు స్థానికంగా ఉంటూ అభ్యర్థుల గెలువు కోసం పని చేస్తున్నారు. ఈ ఉపఎన్నిక చివరికి ప్రధాన పార్టీల అభ్యర్థులు భూమా బహ్మానందరెడ్డి (తెదేపా), శిల్పా మోహన్‌రెడ్డి (వైకాపా)ల కంటే ఆయా పార్టీల అధినేతల మధ్య పోటీగా మారింది. నంద్యాల నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివ ద్ధి పనులు తమను గెలిపిస్తాయనే నమ్మకంతో తెదేపా శ్రేణులు ఉండగా వైకాపా మ్రాం ప్రభుత్వ వ్యతిరేకతపైనే ఆశలు పెట్టుకుంది. 1983 నుంచి ఇప్పటి వరకు 8 పర్యాయాలు నంద్యాల శాసనసభ నియోజకవర్గానికి ఎన్నికలు జరిగితే ఇందులో నాలుగు పర్యాయాలు తెదేపా విజయం సాధించింది. హోరాహోరీగా సాగుతున్న ఉప ఎన్నికల ప్రచారానికి సోమవారంతో ముగింవు పడనుంది. 23న పోలింగ్, 28న ఫలితాల వెల్లడితో ఉత్కంఠకు తెరపడనుంది.

కుల సంఘాలతో ఆత్మీయ సమావేశాల జోరు

నంద్యాల ఉప ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మలి అంకానికి తెరతీశాయి. కుల సంఘాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. తెదేపా జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు రెండు రోజుల విస్త త పర్యటన ఆదివారంతో ముగిసింది. శనివారం రోడ్డషోలు, ప్రసంగాలు సాగించిన ముఖ్యమంత్రి ఆదివారం వరసగా ఆర్య, వైశ్య, డ్వాక్రా మహిళలు, ముస్లింలు, కావు, బలిజ సంఘాల ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రతిపక్షనేత జగన్ ఇప్పటికే ముస్లింలు, కావు, బలిజ, ఆర్యవైశ్య సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఓట్లు అధికంగా ఉన్న వర్గాలను ఎక్కడో చోట కలిసి, ఓట్ల కోసం అభ్యర్థిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ముస్లింలు, బలిజ, కావు ఓట్లు కీలకంగా మారనున్నాయి. అనధికారిక అంచనా ప్రకారం ఈ నియోజకవర్గంలో ముస్లింలు 51,802 ఉండగా, బలిజ, కావులు కలిసి 38వేలు, ఆర్యవైశ్యులు 11వేలు వరకు ఉంటారని అంచనా.

విడిదులు కిటకిట: నంద్యాలలో హోటళ్లు, లాడ్జీలు, భోజనశాలలకు రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతోంది. ఎవ్వుడూ అన్ని గదులు నిండని లాడ్జీల్లో గదులు దొరకలేదు. దాదావు 20 రోజులుగా ఇదే పరిస్థితి. కార్ల అద్దె వ్యాపారం వుష్కలంగా సాగింది. ఇంత భారీ మొత్తంలో సాగిన వ్యాపారం, ఈ ఉప ఎన్నిక నంద్యాల చరిత్రలో నిలిచిపోనుంది.

వంశీచంద్...నీ భాష మార్చుకో: కసిరెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డిపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి జూపల్లిపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదని సంస్కారం లేని వంశీచంద్‌తో జూపల్లి చర్చకు ఎలా వస్తారని అన్నారు. వంశీచంద్ తన భాషను మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గతంలోనూ వంశీచంద్ రాష్ట్ర విభజనను వ్యతిరేకించారని గుర్తుచేసిన కసిరెడ్డి.. నేడు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారని కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు.

23 నుంచి భారీ వర్ష సూచన



విశాఖపట్నం, మేజర్‌న్యూస్: మయన్మార్ తీరంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న అల్పపీడనం దిశను ఉత్తరాదికి మళ్లే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. దీంతో ఉపరితల ఆవర్తనం పడమటి దిశగా కదిలి రాష్ట్రంవైపు వచ్చే అవకాశాలున్నా యని ఆ శాఖ వెల్లడిస్తోంది. దీని ప్రభావంతో ఈనెల 23 నుంచి 3 రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం రాష్ట్రం మీదుగా ద్రోణి కొనసాగుతోందని తెలిపింది.

త్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పు మహిళలకు ఊరటనిచ్చింది : లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టాస్క్‌ఫోర్స్ కార్యాలయం పై మానవ బాంబుదాడి విషయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాటలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టాస్క్‌ఫోర్స్ కేసులో ఒకలాగా, మాలేగావ్ దాడుల మీద మరోలాగా మాట్లాడటం పై ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు. ఎంపీగా ఉన్న వ్యక్తి రాజ్యాంగబద్ధంగా ఉండాలని సూచించారు. ఇస్లాం దేశాల్లో కూడా త్రిపుల్ తలాక్ అమలులో లేదు.. కానీ ఓవైసీ తలాక్‌కు మద్దతు పలకడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. మతం రంగు పులమడం మంచిది కాదన్నారు. తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పు పౌరుల హక్కు కాపాడే తీర్పు ఇదిని.. దీనిని అందరూ శిరసావహించాలన్నారు. సుప్రీమ్ తీర్పును రాష్ట్ర బీజేపీ స్వాగతిస్తోందన్నారు. ఇది ఎవరి విజయమో.. అపజయమో కాదనీ, ముస్లిం మహిళల ఆత్మ గౌరవం, స్వాలంబనకు సంబంధించినదన్నారు. త్రిపుల్ తలాక్ బాధిత మహిళలకు పెద్ద ఊరట లభించిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంస్థలు, పార్టీలు పేద ముస్లిం మహిళలకు అండగా ఉండాలి. సుప్రీం కోర్టు తీర్పును ప్రచారం చేయాలని కె.లక్ష్మణ్ సూచించారు.



మధ్యాహ్న భోజన పథకానికి ప్రోత్సాహకాలు



(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలో చేరే చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, బడిఈడు పిల్లలను పాఠశాలలోనే ఉంచేలా చూడాలని, నాణ్యమైన విద్య అందించి భావిభారత పౌరులను తీర్చిదిద్దాలని లక్ష్యంతో 2002లో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టింది. 2008 అక్టోబర్ నుంచి ఉన్నత పాఠశాలలోనూ పథకాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. జిల్లాలో 2708 ప్రాథమిక పాఠశాలలు, 551 ప్రాథమికోన్నత పాఠశాలలు 539 ఉన్నత పాఠశాలలో పథకాన్ని 3798 మంది ద్వారా అమలు చేస్తున్నారు. పథకం ఆరంభం నుంచి నిర్వాహకులు నానాకష్టాలు పడుతున్నారు. మార్కెట్లో కూరగాయల, కోడిగుడ్ల ధరలు ప్రభుత్వం ఇచ్చే ధర కంటే అదనంగా ఉన్నాయి. దీంతో అప్పు చేసి పెరిగిన ధరలతో వీటిని కొని భోజనం తయారు చేసి చిన్నారులకు వడ్డించేవారు. బిల్లుల కోసం నెలల తరబడి ఎంఈఓ కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. ఈ ఇక్కట్లు తీర్చాలని వారు పలుసార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. వీటిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నుంచి ప్రాథమిక పాఠశాలలో చదివే చిన్నారులకు ఒక్కొక్కరికి రోజుకు రూ. 6-48, ఉన్నత పాఠశాలలకు రూ. 8.53కు పెంచుతూ నిర?యం తీసుకున్నారు. అందులోని నుంచి రూ. 2.35కే గుత్తేదార్ల ద్వారా వారానికి మూడు కోడిగుడ్లు అందేలా సరఫరా చేస్తున్నారు. కోడిగుడ్ల సరఫరాతో సమస్య తీరిందని ఆనందంలో ఉన్న నిర్వాహకులకు ఆదివారం గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంతో డ్వాక్రా గ్రూవు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల యూడైస్ కోడ్ల ఆధారంగా ఏజెన్సీల పేరిట బ్యాంకు ఖాతాలు ఏర్పాటు చేయాలి. పాఠశాల యాజమాన్య కమిటీలకు మంజూరైన నిధుల నుంచి రూ. 1600 గ్యాస్ డీలరుకు ఇవ్వాలి. సురక్షిత ఫైవు రూ. 150, నిండు గ్యాస్‌బండ ధర రూ. 587కే ఇస్తారు. వుస్తకానికి రూ. 50 చెల్లించాలి. గ్యాస్ బుకింగ్ కోసం ఆధార్‌కార్డు ఇవ్వాల్సి అవసరం లేదు. రెండో బండకైతే రూ. 1400 చెల్లించాలి. పాఠశాల ప్రధానోపాధ్యాయుల పేరిట బ్యాంకు ఖాతా తెరిస్తే గ్యాస్ రాయితీ అందులో జమ చేస్తారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్యాస్ బండ ఇస్తారు. గతంలోనే వంట గదులు నిర్మించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా గ్రూవుల ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకం తినే ప్రతి చిన్నారికి ఇచ్చే సొమ్ము పెంచారు. మూడు కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. తాజాగా గ్యాస్ సరఫరా చేయటంతో మహిళలకు అవ్వుల బాధ తగ్గింది. ప్రతి ఒక్కరికి రూ.వెయ్యి మ్రామే ఇస్తున్నారు. ఇది కూడా పెంచితే మహిళల ఊరట కలిగినట్లే.

సంపాదకీయం

editpage@suryaa.com

“భారత్‌లో మతస్వేచ్ఛలేదని అమెరికాకు చెందిన అంతర్జాతీయ మతస్వేచ్ఛ సంఘం ఆరోపిస్తూ, ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేయడం కలకలం రేపింది. యు ఎస్ కమిషన్ ఫర్ ఇంటర్నేషనల్ రెలీజియస్ ఫ్రీడమ్ అనే సంస్థ 30 దేశాలలోని పరిస్థితులు అధ్యయనం చేసి నివేదిక తయారు చేసినట్లు చెబుతూ, ఇండియాపై పలు సంచలన వ్యాఖ్యలు చేసింది. మత స్వేచ్ఛలేని 30 దేశాలలో భారత్ పేరు కూడా చేర్చింది. విశాల భారత దేశంలో జరిగిన ఒకటో రెండో సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఏకపక్షంగా తీర్పు చెప్పిందని పలువురు అభ్యుదయ వర్గాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అసత్యాలతో కూడిన నివేదికను విడుదల చేసిందని విమర్శిస్తున్నారు. పలు రాజకీయ అంశాలను చొప్పిస్తూ ఏకపక్ష నివేదిక విడుదల చేయడం ఆ సంస్థ కుట్రపూరిత వైఖరిని వెల్లడిస్తున్నదని, ఈ సంస్థకు భారత ప్రధాని నరేంద్రమోడీపై వ్యక్తిగతంగా కోపం ఉన్నట్లు తెలుస్తోందని అంటున్నారు. గతంలో మోడీపై ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన సదరు సంస్థ, ఇప్పుడు మళ్లీ ఆయన పాలనపై విషం కక్కింది.”

విషం చిమ్మిన వేళ!

భారత్‌లో మతస్వేచ్ఛలేదని అమెరికాకు చెందిన అంతర్జాతీయ మత స్వేచ్ఛ సంఘం ఆరోపిస్తూ, ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేయడం కలకలం రేపింది. యు ఎస్ కమిషన్ ఫర్ ఇంటర్నేషనల్ రెలీజియస్ ఫ్రీడమ్ అనే సంస్థ 30 దేశాలలోని పరిస్థితులు అధ్యయనం చేసి నివేదిక తయారు చేసినట్లు చెబుతూ, ఇండియాపై పలు సంచలన వ్యాఖ్యలు చేసింది. మత స్వేచ్ఛలేని 30 దేశాలలో భారత్ పేరు కూడా చేర్చింది. విశాల భారత దేశంలో జరిగిన ఒకటో రెండో సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఏకపక్షంగా తీర్పు చెప్పిందని పలువురు అభ్యుదయ వర్గాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అసత్యాలతో కూడిన నివేదికను విడుదల చేసిందని విమర్శిస్తున్నారు. పలు రాజకీయ అంశాలను చొప్పిస్తూ ఏకపక్ష నివేదిక విడుదల చేయడం ఆ సంస్థ కుట్రపూరిత వైఖరిని వెల్లడిస్తున్నదని, ఈ సంస్థకు భారత ప్రధాని నరేంద్రమోడీపై వ్యక్తిగతంగా కోపం ఉన్నట్లు తెలుస్తోందని అంటున్నారు. గతంలో మోడీపై ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన సదరు సంస్థ, ఇప్పుడు మళ్లీ ఆయన పాలనపై విషం కక్కింది. 2002లో జరిగిన గుజరాత్ అల్లర్లకు సంబంధించి అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్ర మోడీపై ఈ సంస్థ పలు అభియోగాలు చేసింది. 2009లో గుజరాత్ ముఖ్యమంత్రి హోదాలో అమెరికా పర్యటనకు వెళ్లాని నరేంద్ర మోడీ దరఖాస్తు చేసుకుంటే ఆయనకు ఎట్టిపరిస్థితుల్లో అమెరికా దేశం విసా ఇవ్వరాదని చెప్పిన సంస్థ ఇది. అప్పటి వరకూ గానీ ఆ తర్వాత గానీ గుజరాత్ అల్లర్లకు సంబంధించి ఏ ఒక్క కేసులో కూడా నరేంద్రమోడీపై చేసిన అభియోగాలు రుజువు కాలేదు. 2009లో ఆయనకు అమెరికా వీసా నిరాకరించడానికి ప్రధాన కారణం ఈ సంస్థ చేసిన సిఫార్సులే కావడంతో అప్పటిలోనే ఈ సంస్థపై విమర్శలు వచ్చాయి.

ఇప్పుడు తాజాగా నరేంద్రమోడీ ప్రధానిగా ఉన్న భారత దేశంలో మత స్వేచ్ఛ లేకుండా పోయిందని దీనికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలే కారణమని ఈ సంస్థ రాజకీయపూరిత నివేదికను విడుదల చేసింది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత్‌లో మైనార్టీలపై హింసాత్మక దాడులు చోటుచేసుకుంటున్నాయని ఈ సంస్థ వెల్లడించింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లాంటి సంస్థలు బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్నాయని యుఎస్‌సిఐఆర్ఎఫ్ వెల్లడించింది. ఘర్ వాపసీ పేరుతో మతమార్పిడులకు పాల్పడుతున్నాయని కూడా ఆరోపించడం ఈ సంస్థ పక్షపాత ధోరణికి నిదర్శనం. వాస్తవానికి భారత దేశంలోని గిరిజన ప్రాంతాల్లో, పేదరికం ఉన్న ప్రాంతాల్లో హిందువులను మతమార్పిడులకు ప్రోత్సహిస్తున్నది ఎవరో అందరికి తెలుసు.

అలా హిందూ మతం విడిచిపెట్టి వెళ్లిన వారు మళ్లీ తిరిగి హిందూ మతంలోకి రావాలని ఆర్ఎస్ఎస్ చాలా కాలంగా ప్రయత్నిస్తున్నది. ఒకటి రెండు చోట్ల కొందరు మళ్లీ హిందూ మతంలోకి మారారు. కానీ చాలా చోట్ల ఆ కార్యక్రమం విజయవంతం కాలేదు. హిందూ మతం నుంచి అన్యమతాలకు వెళ్లడం మాత్రం ఎక్కడా ఆగడం లేదు. ఇది వాస్తవం కాగా ఘర్‌వాపసీ కార్యక్రమాన్ని తప్పుపడుతూ ఆ మధ్య కాలంలో నరేంద్ర మోడీ ప్రత్యర్థులు రాజకీయ దుమారం రేపారు. ఇలా రేగిన దుమారానికి కొందరు బిజెపి నాయకులు ఆజ్యం పోశారు. అనవసరమైన వ్యాఖ్యలు చేసి ఈ అంశంతో సంబంధం లేని వారిని కూడా రెచ్చగొట్టారు. అందుకోసమే యుఎస్‌సిఐఆర్ఎఫ్ లాంటి సంస్థలు ఇలాంటి వ్యాఖ్యానాలు చేస్తున్నాయి. నరేంద్ర మోడీ హయాంలో దేశంలో ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు బలవంతపు మత మార్పిడులకు పాల్పడుతున్నాయని, 'ఘర్ వాపసీ' వంటి కార్యక్రమాలను చేపడుతున్నాయని ఆ సంస్థ తెలిపింది. ఈ రెండు కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం ఏర్పాటు కాకముందు నుంచి కూడా ఆర్ఎస్ఎస్ చేస్తున్నదనే విషయాన్ని ఆ సంస్థ కావాలనే మరుగునపరిచింది. కేవలం మోడీ ప్రభుత్వంపై మరక వేసేందుకే ఈ నివేదికను విడుదల చేసింది. మతాలపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని బహిరంగంగా హెచ్చరించి, దేశంలో మత స్వేచ్ఛ ప్రమాణలను పెంచేలా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అమెరికా సర్కారుకు యుఎస్‌సిఐఆర్ఎఫ్ సూచించింది.

చాలా కాలం నుంచి మైనార్టీలను రక్షించడంలో కానీ మతమార్పిడి లాంటి నేరాలు జరిగినప్పుడు వారికి న్యాయం చేయడంలో కానీ భారత్ విఫలమవుతోందని యుఎస్‌సిఐఆర్ఎఫ్ వెల్లడించింది. గత మూడేళ్లలో భారత్‌లో మత హింస పెరిగిందని, ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో మతపరమైన దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించింది. పది నెలల కిందట దేశంలో జరిగిన పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల తర్వాత భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాటైందని, అప్పటి నుంచి అధికార బిజెపి నేతలు మైనార్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎక్కువైందని ఆ సంస్థ పేర్కొంది. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి హిందూ జాతీయ సంస్థలు బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డాయని ఆ సంస్థ ఆరోపించింది. ఇలాంటి హిందూ సంస్థలు 'ఘర్ వాపసీ' కార్యక్రమం కింద గత డిసెంబర్‌లో ఉత్తర్ ప్రదేశ్‌లో కనీసం నాలుగు వేల క్రైస్తవ కుటుంబాలను, వెయ్యి ముస్లిం కుటుంబాలను బలవంతంగా హిందూ మతంలోకి మార్చేందుకు ప్రయత్నించాయని యుఎస్‌సిఐఆర్ఎఫ్ ఆరోపించింది. ఈ విధంగా మతమార్పిడుల కోసం ఒక్కో క్రైస్తవుడికి రూ.2లక్షలు, ముస్లింకు రూ.5లక్షలు ఖర్చు చేశారని లెక్కలు గట్టారు. తీవ్ర విమర్శల నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్ చెప్పారని ఆ సంస్థ వెల్లడించింది.

యుఎస్‌సిఐఆర్ఎఫ్ సంస్థ ఈ నివేదిక రూపొందించడానికి ఆధారాలు ఏమిటంటే ఇక్కడి కొన్ని క్రైస్తవ సంఘాలు పంపిన లేఖలేనట! ఆ లేఖల ఆధారంగానే నివేదికను రూపొందించారు. ఈ నివేదికపై అమెరికా తీవ్రంగా ఆలోచిస్తున్నదనే వార్తలు కూడా వెలువడుతున్నాయి. ఈ సంస్థ ఇచ్చిన నివేదికపై అమెరికా అధ్యక్షుడు సమాధానం ఇచ్చుకోవాల్సి ఉంటుందని కూడా అంటున్నారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి దోహదపడుతుందని కొందరు దౌత్యనిపుణులు అంటున్నారు. ఏది ఏమైనా యుఎస్‌సిఐఆర్ఎఫ్ సంస్థ ఇచ్చిన ఈ నివేదికను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. దేశంలో ఎక్కడా అలాంటి వాతావరణం లేదని అన్ని మతాలు సహజీవనం చేస్తున్నాయని కేంద్రం వివరణ ఇచ్చింది. వాస్తవానికి జరుగుతున్నది కూడా ఇదే.

రాష్ట్రంలో పెరుగుతున్న బడుగుల బలం

విల్సన్ ప్రభాకర్ రావు , సీనియర్ జర్నలిస్టు

- తాయిలాలు వద్దు అధికారమే ముద్దంటున్న బడుగులు
- బడుగులకు గాలమేస్తున్న రాజకీయ పార్టీలు
- బడుగుల బాట పట్టిన సిపిఎం
- కులాలవారీగా కూడగడుతున్న బిజెపి
- తాయిలాలతో ఆకట్టుకున్న టిఆర్ఎస్

రాష్ట్రంలో బడుగుబలం పెరుగుతున్నది. వారిని అక్కున చేర్చుకునేందుకు రాజకీయ పార్టీలు పడరాని పాట్లు పడుతున్నాయి. ఎన్నడూ లేనిది సిపిఎం పార్టీ కూడా బడుగుల బాటనే పట్టింది. తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో ఏర్పడ్డ టిఎస్ మాస్ ఫోరం బడుగులకు గాలమేసేందుకు ప్రయత్నిస్తున్నది. ఇక బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే బలహీన వర్గాలను అక్కున చేర్చుకునే ప్రయత్నాన్ని ప్రారంభించాయి. అధికార టిఆర్ఎస్ పథకాల పేరుతో బలహీనవర్గాలకు దగ్గరవుతుండగా బిజెపి తామే బడుగుల పార్టీగా పేర్కొంటూ పెద్ద ఎత్తున ప్రచారానికి తెరలేపింది. ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కులాలవారీగా, వృత్తుల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నది. ఇంత వరకు కమల వికాసమే లేని అనేక ప్రాంతాల్లో ఈ శాన్య రాష్ట్రాల్లో కూడా కమలం వికసించడంతో బిజెపి తన దృష్టిని దక్షిణాదిపై పెట్టింది. కర్నాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లపై గురిపెట్టిన అమిత్‌షా తన సోషల్ ఇంజనీరింగ్ ను ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న అనేక కులాలు ఇప్పటికీ టిఆర్ఎస్ పక్షాన్నే ఉన్నాయి. టిఆర్ఎస్ వెలమల నాయకత్వంలో ఉంది. ఇప్పుడైనా ఇంకెప్పుడైనా టిఆర్ఎస్ నుంచి వెలమ నేతనే ముఖ్యమంత్రి అవుతారు. అయితే కేసిఆర్ లేకుంటే కేటిఆర్ కలిసొస్తే హరీష్‌రావు వీరెవరు కాకుంటే కవిత లే రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రులు. వీరందరి వంతు రాకుండా కేసిఆర్ దీర్ఘకాలికంగా పాలన సాగించినా ఆయన తదనంతరం రాబోయే నేతగా ఇప్పటి నుంచే తన మనవడు హిమాన్షు ను ప్రమోట్ చేస్తున్నారు. అంటే ఈ లెక్కలు గమనిస్తుంటే మరో 20 సంవత్సరాల వరకు ఇతర కులస్థులెవరు ముఖ్యమంత్రి పదవిని అలంకరించే అవకాశాలే కనిపించడం లేదు. కనీసం రాష్ట్ర నాయకత్వం కూడా ఇతర కులాలకు లభించదు. ఇప్పటికీ, ఎప్పటికీ రాష్ట్రంలో 0.5 శాతమున్న వెలమలనే రాష్ట్రంలోని 99.5 శాతమున్న ఇతర కులాలు మోయాల్సి ఉంటుంది. ఇదే అంశం ఇప్పుడు బిజెపి సోషల్ ఇంజనీరింగ్ లో భాగమయింది. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న మాదిగలను తమవైపు తిప్పుకోవడంలో బిజెపి సఫలీకృత మవుతుంది. యస్సీలను ఎబిసిడిలుగా వర్గీకరించడం ద్వారా మందకృష్ణ మాదిగను ఆకర్షిస్తారు. ఇప్పటికే దాదాపు బిజెపి బాహువుల్లో ఉన్న మందకృష్ణ సమయం దొరికి నప్పుడల్లా తాము కృతజ్ఞతను చాటుకుంటామని చెపుతూనే ఉన్నాడు. ఇక మరో అంశం బిసిలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం ఇందుకోసం స్వతంత్రం వచ్చినప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న బిసి కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించే విషయంలో బిజెపి చురుగ్గా వ్యవహరించింది. బిసి కమిషన్ కు రాజ్యాంగ హోదా ఇవ్వడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బిసిలలో సానుభూతిని సంపాదించింది. ఇప్పుడు ఇదే అంశం తెలంగాణాలో బిసిలను తమ వైపు తిప్పుకునేందుకు వాడుకుంటుంది.కొన్ని నెలల క్రితం బిసి సంఘాలు పెద్ద ఎత్తున సభ నిర్వహించి బిజెపి నేతలను ఘనంగా సన్మానించాయి.. బిసి సంఘాల జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య



ఆరోజు చేసిన ప్రసంగం బిజెపి కి ఎంతో బలానిచ్చిందనే చెప్పాలి. ఇప్పుడిప్పుడే రాజకీయంగా ఎదుగుతున్న అనేక బిసి కులాల నేతలకు బిజెపి ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే రాష్ట్రంలో బిజెపి బిసి జపం చేస్తున్నది. రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ లక్ష్మణ్ నియామకం తరువాత బిసి కులాలు బిజెపి వైపు చూస్తున్నాయి.

బిసిలలో కుర్మలు బిజెపి వైపు ఉంటే యాదవులు టిఆర్ఎస్ వైపు ఉన్నారు. ఇక బలమైన కులాలు గౌడ, మున్నూరు కాపు లు కూడా టిఆర్ఎస్ వైపే ఉన్నారు. ఇప్పుడు సబ్బండ వర్ణాల్లో రాజకీయంగా ఇప్పటివరకు సీటు అనుభవించని ఇతర కులాలను ఆకర్షించే పనిలో బిజెపి నేతలు నిమగ్నమయ్యారు. ఇది సఫలమైతే రాష్ట్రంలో బిజెపి బలం గణనీయంగా పెరుగుతుంది. ఇక అగ్రవర్ణాలను కూడా బిజెపి వదలడం లేదు. సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్న రెడ్లను ఇప్పుడు బిజెపి టార్గెట్ చేసింది. ఇప్పటికే కాంగ్రెస్‌లోని ఓ వర్గం బిజెపి నేతలకు టచ్ లో ఉన్నట్లు చెపుతున్నారు. ఇటు రెడ్డి, అటు బిసి, యస్సీల్లో మాదిగలను తమవైపు తిప్పుకోవడం ఎలా అన్నదానిపైనే బిజెపి అఖిలభారత అధ్యక్షుడు అమిత్‌షా వ్యూహాలకు పదును పెడుతున్నారు. రాష్ట్ర నాయకత్వాన్ని అన్ని విషయాలలో పరిగణనలోకి తీసుకుంటున్నట్లు కనిపిస్తున్నా పావులన్నీ ఢిల్లీ నుంచే కదుపుతున్నట్లు అర్థమవుతుంది. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పరిస్థితి మూడు, నాలుగో స్థానాలకోసమే పోటీ పడే విధంగా మారి పోతున్నది.

ఇప్పుడు కేసిఆర్ బిజెపి ని చూసి ఉలిక్కిపడుతున్నారు. సోషల్ ఇంజనీరింగ్‌లో భాగంగా కులాలను బిజెపి ఎగిరేసుకు పోకుండా ఉండేందుకు ఇప్పటికే అనేక పథకాలను ఆయన ప్రవేశపెట్టారు. బిసిలను అక్కున చేర్చుకుంటున్నట్లు ఆయన ఎన్ని చెపుతున్నా బిసిల్లోని చైతన్యవంతమైన వర్గాల నుంచి మాత్రం దీనిపట్ల వ్యతిరేకతే వ్యక్త మవుతున్నది. గొల్లలు గొర్లు కాయాలా, మాదిగలు డప్పులు కొట్టాలా, మంగలి గడ్డం గీకాలా, గీత కార్మికుడు కల్లు గీయాలా , చాకలి బట్టలు ఉతకాలా మాకు రాజ్యాధికారం వద్దా అంటూ ఆయా కులాల్లోని యువకులు నినదిస్తూనే ఉన్నారు. ఇక కేసిఆర్ వ్యూహాత్మకంగా చేసిన మరో తప్పిదం ముస్లిం లకు రిజర్వేషన్లు కల్పించడం. సుప్రీం కోర్టు వ్యతిరేకించినా, కేంద్రం వద్దని వారించినా తాను ముస్లింల పక్షపాతినంటూ కేసిఆర్ వారికి 12 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీర్మానం చేశారు. దీన్ని బిజెపి తనకు అనుకూలంగా వాడుకుంది. బిసిలను రెచ్చగొట్టింది. బిసిలకు జనాభా లెక్కల ప్రకారం 55 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందిపోయి ముస్లింలను ఓటుబ్యాంక్ గా మార్చుకునేందుకు కేసిఆర్ చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టింది. బిసి సంఘాలను ఏకం చేసి ఉద్యమం నడిపింది. ఈ పరిణామలన్నీ కేసిఆర్ గమనిస్తూనే ఉన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపి వ్యూహం ఫలించడం ఇప్పుడు దేశమంతటా బిజెపి గాలి వీస్తుండటంతో ఈ ప్రభావం తెలంగాణపై కూడా ఉంటుందని కేసిఆర్ భావిస్తున్నారు. బిజెపి ఎదుగుదలకు గట్టిగా దెబ్బ కొట్టేందుకు వ్యూహాలను రచిస్తూనే ఉన్నారు. అందులో భాగమే ఎంబిసి కార్పోరేషన్, కులాలవారీగా బడ్జెట్ అలకేషన్, రైతులకు ఎకరాకు నాలుగువేల రూపాయల ఉచిత సహాయం. ఇలా అనేక పథకాలు ప్రకటించారు. మహిళల మనసుగెలుచుకునేందుకు ఒంటరి మహిళలకు పెన్షన్ ను ప్రవేశపెట్టారు. అయితే ఏం చేసినా కూడా ఇప్పుడు బిసి కులాలు తాయిలాలకోసం ఎదురు చూడటం లేదు. రాజ్యాధికార దిశగానే ఆలోచిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వం చెపుతున్న లెక్కల ప్రకారమే 94 శాతమున్న బిసి,యస్సీ,యస్టీ, మైనార్టీలకు రాజకీయ వాటా ఎంతని అడుగుతున్నాయి.

పసి ప్రాణాలను కాపాడుకోలేమా!

డా" సిలువేరు హరినాథ్

- తప్పు ప్రభుత్వానిదా... ప్రజానీకానిదా?
- పేదలకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలి
- మూడు దశాబ్దాలుగా 50 వేల మంది చిన్నారులు మృతి
- తల్లి, బిడ్డల ఆరోగ్యం కాపాడాల్సిన భాద్యత సర్కారుదే
- రోజు 48 మంది చిన్నారుల మృత్యువాత

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని గోరక్‌పూర్ జిల్లా కేంద్రంలోని బాబా రాఘవ్ దాస్ ప్రభుత్వ దవఖానలో ఆక్సిజన్ అందకపోవడం వల్ల సుమారు 70 మందికి పైగా చిన్నారులు మృత్యువాత పడిన సంఘటన ప్రతి హృదయాన్ని కలిచివేసింది. అభం సుభం తెలియని చిన్నారుల మరణానికి ఎవరిని భాద్యులను చేయాలి! ఎవరిని శిక్షించాలి! అధికారంలో ఉన్న నాయకులకు ప్రజల ఆరోగ్య బాగోలపై శ్రద్ధ లేకపోయినా ప్రాణం పోసే డాక్టర్లు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇంతటి దారునానికి ఒడికట్టారు. మూడు దశబ్దాలుగా సుమారు 50 వేల మంది చిన్నారులు ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. 2012 నుండి 2017 వరకు సుమారు 3 వేల మంది చిన్నారు లు మరణించడం జరిగిందంటే ఈ ఆసుపత్రి తీరుతెన్నులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకొవచ్చు. కేవలం 64 లక్షల బకాయిలు చెల్లించలేని దుస్తితిలో ఈ పాలకులు ఉన్నారు అంటే ప్రజావైద్యానికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం ప్రజా ఆరోగ్యాన్ని బలోపేతం చేసి వైద్య సదుపాయాలు ప్రజలకు అందించాలి. అలాగే ఆర్టికల్ 21 ప్రకారం పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి మనిషికి చికిత్స అందించాలి. అలాగే ఆర్టికల్ 42లో నిర్దేశించిన ప్రకారం పుట్టిన ప్రతి బిడ్డకు , తల్లికి ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ అది ఎక్కడ కూడా పూర్తి స్థాయిలో జరగడం లేదనేది గోరఖ్‌పూర్ సంఘటన తెలియజేస్తుంది. అందువల్ల ఈనాడు దేశంలో పుట్టిన వెయ్యిమంది చిన్నారుల్లో 48 మంది చిన్నారులు ప్రతిరోజు మరణిస్తున్నారు. భారత ఆరోగ్యశాఖ 2016-17 లెక్కల ప్రకారం ఐదేళ్ళలోపు చిన్నారులు ప్రతి ఏటా సుమారు 1,26,000 మంది చనిపోతున్నారు. ప్రజా ఆరోగ్యం మెరుగుపడేందుకు నేషనల్ పాపులేషన్ పాలసీ (2000), నేషనల్ హెల్త్ పాలసీ (2002), నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (2005-17) మరియు పన్నెండవ పంచవర్ష ప్రణాళిక (2012-17) లో అనేక సంస్కరణలు తీసుకువచ్చినప్పటికీ పాలకులు వాటిని సక్రమంగా అమలు చేయలేకపోవడం వల్ల మంచి సత్ఫలితాలు ఇవ్వడం లేదనేది స్పష్టం అవుతుంది.

గ్రామీణ ప్రాంతంలోని సగానికి పైగా ప్రజలు ఆహారం పైనే ఖర్చు చేస్తున్నారు. అయినప్పటికీ పౌష్టికాహారలేమి పిల్లల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూవుతున్నాయి. పేద యువతకు వయస్సు రాక ముందే పెళ్ళిళ్ళు కావడం వల్ల వారికి పుడుతున్న పిల్లలు బలహీనంగా ఉంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాలల ఎదుగుదలపై వరల్డ్ హెల్త్ అసెంబ్లీ ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ న్యూట్రిషన్ సర్వే ప్రకారం బాలల బాల్యం ఎదగకపోవడానికి ప్రధాన కారణం పౌష్టికాహారం అని తెలిపింది. మనదేశంలో వందమంది చిన్నారుల్లో సుమారు 38.7 శాతం మంచి చిన్నారులు వయస్సుకు తగినట్టు ఎలాంటి ఎదుగుదల లేకుండా బాలలు మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం వల్ల అది చిన్నారులకు చేరలేకపోతున్నాయి. ఫలితంగా బాలభారతం బావురుమంటుంది. ఆరు నుండి 23 నెలల మధ్య ఉన్నా పిల్లలల్లో ప్రతి పదిమందిలో కేవలం ఒకరికి మాత్రమే కడుపునిండా తిండి దొరుకుతుంది.

మిగితా 9 మంది చిన్నారులు అర్థాకలితో అలమటిస్తున్నారు. దీని కారణంగా ఐదేళ్ళ చిన్నారులు సుమారు 35.7 శాతం మంది తక్కువ బరువుతో ఉంటున్నారు. ఆరు నెలల్లోపు చిన్నారులకు తల్లిపాలే ఆహారంగా అందుతుంది. కానీ మన దేశంలో 55 శాతం చిన్నారులకు తల్లిపాలు అందడం లేదు. 2005-06 నుండి ఇప్పటివరకు పోల్చినప్పుడు తల్లిపాలు అందుతున్న చిన్నారుల సంఖ్య 9 శాతం పెరిగినప్పటికీ పోషక ఆహరలేమితో బాధపడుతున్నారు. మహిళలు సగానికి పైగా తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నారు. 15-49 ఏళ్ళ వయస్సున్న వారిలో ఈ సమస్య తీవ్రంగా కనిపిస్తున్నది. దీనితో వీరికి పుట్టే పిల్లలు బలహీనంగా ఉంటున్నారు. ఇంటికి తాగునీరు అందని గ్రామాలు ఎన్నో ఉన్నాయి.



వ్యక్తిగత మురుగుదొడ్లు తక్కువే! సరైన పారిశుద్ధ్య సదుపాయాలు లేకపోవడం వల్ల మహిళల అనారోగ్యం చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది.

కుటుంబంలో ఒక వ్యక్తి అనారోగ్యం పాలైతే ఆసుపత్రి మందుల ఖర్చులు భరించలేక ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా చితికిపోతుంది. ఆ పరిస్థితి మన దేశంలో ఎక్కువగా కనిపిస్తుంది. నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం గత పదేళ్ళ కాలంలో వైద్యం ఖర్చులు భరించలేక సుమారు ఐదు కోట్ల మంది ప్రజలు పేదవారిగా మిగిలిపోయారు. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు అత్యధికులు కావడం గర్హమానం. ప్రజా ఆరోగ్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలి. కాని మనదేశంలో ప్రతి మనిషి సగటున ఆసుపత్రి ఖర్చుల్లో 65.60 శాతం మేర పైసలు వైద్యం ఖర్చుల కింద ఆసుపత్రులకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం కేవలం 34.40 శాతమే చెల్లిస్తుంది. అదే ఇతర దేశాలల్లో చూసినప్పుడు క్యూబాలో ప్రజలు కేవలం 4.4 శాతం మేర వైద్య ఖర్చులకు చెల్లిస్తుండగా 95.5 శాతం మేర ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది. అలాగే ఫ్రాన్స్‌లో 6.5 శాతం పైసలు ప్రజలు చెల్లిస్తే మిగతా 93.5 శాతం ఆ ప్రభుత్వమే భరిస్తుంది. ఇక అమెరికాలో ప్రజలకు అయ్యే వైద్య ఖర్చుల్లో 89 శాతం వేర్వేరు పద్ధతుల్లో భరిస్తుంది అంటే అక్కడ కేవలం11 శాతం మేర ప్రజలు చెల్లిస్తున్నారు. ఇక బ్రిక్స్ దేశాలతో పోల్చుకున్నప్పుడు దక్షిణఫ్రికాలో కేవలం ప్రజలు 6.40 శాతమే చెల్లిస్తే మిగతా భారం ప్రభుత్వం భరిస్తుంది. అదే బ్రెజిల్ దేశప్రజలు 25.5 శాతం చెల్లిస్తే మిగతా ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని బ్రిటిష్ వైద్య సమాచార పత్రిక దలాన్సెట్‌లో ఈ విషయం స్పష్టం చేసింది. 1995 నుండి 2014 వరకు 184 దేశాల్లో వైద్యసేవల రంగం తీరుతెన్నుల పై పరిశీలించి ఈ వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చింది అంటే మన దేశంలో ప్రజావైద్య ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించే రోజులు రావాలంటే సుమారు వంద సంవత్సరాల సమయం పడుతుంది.

వైద్యరంగానికి ఇతర దేశాలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతుంటే మన దేశంలో మాత్రం ప్రభుత్వాలు అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం 2017-18 ఆర్థిక బడ్జెట్‌లో 1.49 లక్షల కోట్లు ప్రవేశపెట్టగా అందులో ఆరోగ్య రంగానికి కేవలం 5424 కోట్లు అంటే మొత్తం జీడీపిలో 3.62 శాతం నిధులు కేటాయించింది. ఈ నిధులు ప్రభుత్వ ఆసుపత్రుల సమూల అభివద్ధికి ఎక్కడా సరిపోవు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వైద్యరంగం దృష్టి సారించినట్లు కనపడటం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో కూడా సరిపడా నిధులు కేటాయించలేకపోవడమే కాకుండా నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ కింద ప్రతి ఏటా ఖర్చు చేయాల్సిన నిధులు కూడా ఖర్చు చేయకుండా 40 శాతం నిధులు మిగిల్చి ఇతర పథకాల ను వినియోగించారని ఇటీవల విడుదలైన కాగ్ రిపోర్టు స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాలల్లో 2011-16 మధ్య కాలంలో కేవలం1.06 లక్షల కోట్లు ఖర్చు చేసి నట్లు తెలిపింది. దేశంలో 27 రాష్ట్రాలల్లో వ్యయం కాని నిధులు 2011-12 లో 7375 కోట్లు ఉండగా 2015-16 నాటికి అమాంతం 9509 కోట్లకు చేరిం ది. అంటే కేంద్రం ఇచ్చే నిధులను కూడా ఖర్చు చేసే సామార్థ్యం రాష్ట్ర ప్రభుత్వా లకు లేదనేది స్పష్టం అవుతుంది. అంతేకాదు ప్రజలకు అత్యవసరమైన సంద ర్భాలల్లో ఇచ్చేటువంటి పారసిటమల్, బీ-కాంప్లెక్స్ మరియు అల్బెండజోల్ లాంటి మందులు కూడా ప్రభుత్వ ఆసుపత్రులల్లో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్లల్లో సగానికి పైగా డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండదం లేదు. ఉత్తరప్రదేశ్‌లో సగానికి పైగా పి.హెచ్.సి ల్లో డాక్టర్లు లేకుండానే సేవలు అందుతున్నాయంటే సర్కారు దవఖానల పనితీరును అర్థం చేసుకోవచ్చు. అందుకే కాబోలు ప్రైవేటు దవాఖానాలు అన్ని ప్రభుత్వ వైద్యుల ఆధీనంలోనే కొనసాగుతున్నాయి.ప్రభుత్వాలు ఇప్పటికైనా ఉత్తరప్రదేశ్‌లో జరిగిన చిన్నారుల మృత్యుగోసను చూసి అప్రమత్తం కావాల్సిన సమయమిది. ప్రభుత్వ ఆసుపత్రుల ప్రక్షాలన జరగకపోతే చిన్నపిల్లలకు మరింత ప్రాణహాని జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులల్లో నిఘావైఫల్యం కారణంగా డాక్టర్లు ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారు. అనేక ఆసుపత్రులల్లో పిడియాట్రిషియన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నారుల ప్రాణాలకు హాని కలుగుతుంది. ప్రభుత్వాలు ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు తగిన నిధులు కేటాయించాలి. మారుమూల పల్లెలో వైద్యం అందేలా చూడాలంటే అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలి, ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు కనుమరుగ య్యే అవకాశలున్నాయి. పసిపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు పొందడం బాలల హక్కు. పోలియోకు తోడు క్షయ, కామెర్లు, ధనుర్వాతం, మెదడువాపు వంటి వ్యాధులు పసిప్రాణాలను రాచిరంపాన పెడుతున్నాయి. వ్యాధులపట్ల ప్రజలను జాగృతం చేయాల్సిన అవసరం ఉంది.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 23

జననాలు

1872: టంగుటూరి ప్రకాశం పంతులు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి.

1900: మద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్యశర్మ, ప్రముఖ కవి, పండితుడు, గ్రంథ ప్రచురణకర్త.

1921: కెన్నెత్ ఆరో, ప్రముఖ ఆర్థికవేత్త.

1932: ఉండేల మాలకొండ రెడ్డి, ఇంజనీరు, తెలుగు రచయిత మరియు కవి.

1979: జి.వి.కృష్ణారావు, హేతువాది, ప్రముఖ రచయిత.

సుబ్రహ్మణ్యశర్మ


సంస్కృతాంధ్ర కవితాసామ్రాజ్యాన్ని ఏకఛత్రంగా ఏలిన కవిసార్వభౌముడు మద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్యశర్మ (ఆగష్టు 23, 1900 - అక్టోబరు 2, 1974). మద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్యశర్మ నెల్లూరు జిల్లా (ప్రస్తుతం ప్రకాశంజిల్లా)కు చెందిన పట్టాభిరామపురం అగ్రహారంలో స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో 1900 ఆగష్టు 23వ సంవత్సరంలో జన్మిం చాడు. కడపలో జనమంచి శేషాద్రిశర్మ వద్ద నాటకాలం కారము, సాహి త్యము నేర్చుకున్నాడు. 1924లో మద్రాసులోని వావిళ్ల ప్రెస్‌లో ఆంధ్ర పండితునిగా, 1960-1961ల మధ్య కర్నూలు సెయింట్ జోసెఫ్ గర్ల్స్ హైస్కూలులోను, సాంస్క్రిట్ ఓరియెంటల్ హైస్కూలులోను తెలుగు పండితునిగా పనిచేశాడు. కవితాసామ్రాజ్యము అనే పేరుతో ఒక సాహిత్యసంస్థను నంద్యాలలో నెలకొల్పి సాహిత్యసేవ చేశాడు.

కెన్నెత్ ఆరో




1921లో న్యూయార్క్ నగరంలో జన్మించిన కెన్నెత్ ఆరో అమెరికాకు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త మరియు అర్థశాస్త్ర నోబెల్ బహుమతి విజేత. న్యూయార్క్ సిటీ కళాశాలలో గణితశాస్త్రంలో 1940లో డిగ్రీ పొందినాడు. ఆ తర్వాత కొలంబియా విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొంది 1950లో అర్థశాస్త్రంలో పి.హెచ్.డి. పొందినాడు. తదనంతరం చికాగో, స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో ఆచార్యుడిగా పనిచేసాడు. అర్థశాస్త్రంలో సాధారణ సమతౌల్య సిద్ధాం తం మరియు సంక్షేమ సిద్ధాంతాలపై రచనలు చేసినందుకు 1972లో బ్రిటీష్ ఆర్థికవేత్త జాన్ హిక్స్తో కల్సి సంయుక్తంగా అర్థశాస్త్రపు నోబెల్ బహుమతిని పంచుకున్నాడు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి కారకా లకు, పంపిణీకి, వినియాగానికి కల సంబంధాన్ని అతను సాధారణ సమతౌల్య సిద్ధాంతంలో వివరించాడు.

డా. జివి కృష్ణారావు



డా. జి.వి.కృష్ణరావు (1914- ఆగష్టు 23, 1979) హేతువాది, ప్రముఖ రచయిత, దార్శనికుడు. ఇతడు నవలా రచయితగా, కథా రచ యితగా వ్యాసకర్తగా, ప్రసార ప్రముఖునిగా సంస్కృతాధ్యాపకుడుగా, తత్వ వేత్తగా రాణించాడు. గుంటూరు జిల్లా, కూచివూడి గ్రామములో 1914లో జన్మించాడు. ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో పట్టభద్రుడై, సంస్కృత సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసాడు. ఆచార్య నాగార్జున, ప్లేటో, కాంట్‌ల మీద తాత్విక విచారణా గ్రంథాలు రాశాడు. కళా పూర్ణోదయం సిద్ధాంత వ్యాసంపై డాక్టరేటు పొందాడు. గవిని వెంకట కృాఎష్ణరావు గుంటూరు జిల్లా కూచివూడిలో 1914లో జన్మించాడు. బక్క పలచటి శరీరం, ఆలోచనాత్మకమైన చూపులు, సునిశిత మేధ ఆయన లక్షణాలు. తురుమెళ్ళ, కొల్లూరు హైస్కూళ్లలో పాఠశాల విద్య అభ్య సించాడు. ఏసి కాలేజి, గుంటూరు నుండి 1937లో పట్టభద్రులై, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. 1914లో పూర్తి చేశాడు. కాశీలో వుండగా మార్క్స సిద్ధాంతాల ప్రభావం ఆయనపై పడింది. మార్క్స సిద్ధాంతాల జాడలో కావ్యజగత్తు అనే సాహిత్య గ్రంథం వ్రాశాడు.



ఇక పోలీస్ వెరిఫికేషన్ లేకుండానే పాస్ పోర్టు: అమలు చేయనున్న కేంద్రం

న్యూఢిల్లీ: పాస్ పోర్టు కావాలని దరఖాస్తు చేస్తే, పోలీసులు ఇంటికి వచ్చి విచారణ జరిపి సర్టిఫై చేయాల్సి వుంటుందన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. దరఖాస్తుదారుడి పూర్వాపరాలన్నీ ఒక్క క్లిక్ తో తెలిసిపోతాయని, వారికి నేర చరిత్ర ఉన్నదీ, లేనిదీ తెలుసుకుని ఆ వెంటనే పాస్ పోర్టును జారీ చేస్తామని కేంద్ర హోం శాఖ అధికారి రాజీవ్ మెహరిషి వెల్లడించారు. వచ్చే సంవత్సరం నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని, పాస్ పోర్టు సేవలను నేరాలు, నేరగాళ్లు, ట్రాకింగ్ నెట్ వర్క్ కు అనుసంధానం చేయనున్నామని ఆయన వెల్లడించారు. ఇండియాలో 15,398 పోలీస్ స్టేషన్లు ఉండగా, 13,775 స్టేషన్లలోని క్రైమ్ రికార్డులను ఆన్ లైన్ చేయడం జరిగిపోయిందని వెల్లడించిన ఆయన, ఈ వివరాలు పాస్ పోర్టు కార్యాలయాలకు కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. కేంద్ర హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలసి 'డిజిటల్ పోలీస్ పోర్టల్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన, మార్చిలోగా అన్ని స్టేషన్లలోని నేరాల వివరాలను ఆన్ లైన్లో ఉంచనున్నట్టు తెలిపారు. ఆపై పాస్ పోర్టు పొందడం మరింత సులువవుతుందని రాజీవ్ వెల్లడించారు.

బిజినెస్

22-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	31,187.25
గరిష్ఠం	31,494.61
కనిష్ఠం	31,121.63
ముగింపు	**31,291.85**
మార్పు (పా)	33.00
మార్పు (శా)	0.09

నిఫ్టీ	
ఆరంభం	9,815.75
గరిష్ఠం	9,828.45
కనిష్ఠం	9,752.60
ముగింపు	**9,765.55**
మార్పు (పా)	11.20
మార్పు (శా)	0.11

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,142.12	+10.93	+0.11
S&P BSE SENSEX Next 50	32,690.93	-107.08	-0.33
S&P BSE 100	10,121.67	+3.90	+0.04
S&P BSE MidCap	14,925.89	-61.54	-0.41

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HCL-INSYS	47.10	+4.05	+9.41
FCONSUMER	44.35	+2.40	+5.72
CONCOR	1277.05	+54.15	+4.43
APOLLOHOSP	1097.55	+45.10	+4.29
TRENT	280.50	+11.35	+4.22

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELIGARE	57.55	-6.10	-9.58
ICIL	100.25	-8.50	-7.82
INDHOTEL	111.35	-8.75	-7.29
RECLTD	153.00	-8.30	-5.15
SINTEX	30.00	-1.60	-5.06

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
INFY	877.15	172.62	1967963
FORTIS	141.65	144.79	10707855
KOTAKBANK	969.90	100.74	1037165
SBIN	274.10	46.64	1703452
RELCAPITAL	744.35	46.38	613040

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.7382	యూరో	75.2876
యన్	57.6300	పౌండ్	83.1465

చైనాకు షాకిచ్చిన మోడీ ప్రభుత్వం

● టాంపర్డ్ గ్లాస్‌పై సుంకాలు ● స్మార్ట్‌ఫోన్లను రక్షించేందుకు వినియోగించే గ్లాస్ ● టన్నుపై సుంకం 52 నుంచి 136 యూఎస్ డాలర్లకు పెంపు ● 4.2 ఎంఎం మి,చకుంటే సుంకం వర్తింపు ● చైనా మొబైల్ యాప్స్‌పై కేంద్రం నిఘా



న్యూఢిల్లీ: చైనాకు మోదీ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. యుద్ధ నినాదాలు చేస్తున్న చైనా తీరును పట్టించుకోకుండా భారత్ తన పని తాను చేసుకుపోతోంది. గత ఐదేళ్లుగా భారీ ఎత్తున దిగుమతి అవుతున్న టాంపర్డ్ గ్లాస్ పై మోదీ ప్రభుత్వం సుంకం విధించింది. స్మార్ట్ ఫోన్ స్క్రీన్లను రక్షించేందుకు ఈ టాంపర్డ్ గ్లాస్ ను వినియోగిస్తారు. భారత్ కు చైనా నుంచి దిగుమతి అయ్యే టన్ను టాంపర్డ్ గ్లాస్ పై 52.85 నుంచి 136.21 అమెరికన్ డాలర్ల సుంకాన్ని విధించనున్నట్టు రెవెన్యూ విభాగం తెలిపింది.

90.5 శాతం పారదర్శకత కలిగి, 4.2 ఎంఎం మందం మించకుండా ఉన్న టెక్సుర్డ్ టఫెన్డ్ (టాంపర్డ్) గ్లాసులపై ఈ సుంకం విధిస్తున్నట్టు రెవెన్యూ విభాగం తెలిపింది. సాధారణ విలువతో చైనా ఈ గ్లాసులను భారత్ కు ఎగుమతి చేస్తోందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ యాంటీ-డంపింగ్ అండ్ అల్లైడ్ డ్యూటీస్ (డీజీఏడీ) దర్యాప్తులో తేలింది. దీని వల్ల దేశీయ పరిశ్రమకు భారీ ఎత్తున నష్టం వాటిల్లుతోందని రెవెన్యూ విభాగం వెల్లడించింది. దేశీయ పరిశ్రమకు ఊతమివ్వాలన్న ఉద్దేశంతోనే ఈ సుంకం విధించినట్టు తెలిపారు.

చైనా మొబైల్ యాప్‌పై కేంద్రం నిఘా?: చైనా స్మార్ట్‌ఫోన్లపై దృష్టిపెట్టిన కేంద్రం.. ఇప్పుడు పొరుగుదేశానికి చెందిన మొబైల్ యాప్‌లపైనా నిఘా పెట్టింది. చైనా ఈ-కామర్స్ దిగ్గజం అలీబాబాకు చెందిన యూసీ బ్రౌజర్‌పై తాజాగా కన్నేసింది. వినియోగదారుల వ్యక్తిగత సమాచారాన్ని, లొకేషన్ వివరాలను చైనాలోని సర్వర్‌కు పంపుతోందన్న ఆరోపణలపై ప్రభుత్వానికి చెందిన ల్యాబ్ ఒకటి విచారణ జరుపుతోందని ఓ ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది. దీంతో పాటు మరిన్ని మొబైల్ తయారీ సంస్థలకు కేంద్రం నోటీసులు జారీ చేయనుందని తెలిపింది. చైనాకు చెందిన యూసీ బ్రౌజర్ వినియోగదారుల వ్యక్తిగత సమాచారంతో పాటు ఐఎంఎస్ఐ, ఐఎంఈఐ నంబర్లను, లొకేషన్ వివరాలను చైనాలోని సర్వర్‌కు పంపుతోందని సమాచారం. ముఖ్యంగా వైఫైకి అనుసంధానం అయినప్పుడు వినియోగదారుడి ఫోన్ వివరాలతో పాటు, యాక్సెస్ చేసే నెట్‌వర్క్ సమాచారం కూడా పంపుతున్నట్లు ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది. యూసీది తప్పని తేలితే కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్‌లోని 50 శాతం మొబైల్ యూజర్లు ఈ బ్రౌజర్‌ను వినియోగిస్తుండడం గమనార్హం.

మరోవైపు మరిన్ని స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలకు నోటీసులు జారీ చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఇప్పటికే రెండు విడతలుగా 30 కంపెనీలకు నోటీసులిచ్చింది. తాజాగా రిలయన్స్ జియోకు చెందిన లైఫ్ బ్రాండ్ ఫోన్లతో పాటు, వీడియోకాన్, మైజు కంపెనీలకు నోటీసులు జారీ చేసేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది.

తెరచుకోని పీఎస్యూ బ్యాంకులు

సమ్మెలో 10 లక్షల మంది, సేవలకు విఘాతం



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనం వద్దని, తమ వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ, 10 లక్షల మంది ప్రభుత్వ రంగ బ్యాంకు, పాతతరం ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులు సమ్మెలోకి దిగడంతో, ఈ ఉదయం బ్యాంకులు తెరచుకోలేదు. ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరిస్తూ, వాటిని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగానే ఈ బంద్ ను తలపెట్టినట్టు ఉద్యోగ సంఘాల నేతలు స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో దాదావు 5 వేలకు పైగా వివిధ బ్యాంకుల శాఖలు మూతపడగా, దాదావు 80 వేల మంది సమ్మెలో పాల్గొంటున్నారు. కార్పొరేట్ కంపెనీల నుంచి వసూలు చేయాల్సిన బకాయిలను పక్కనబెట్టి, సుమారు రూ. 2.5 లక్షల కోట్ల బకాయిలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించడాన్ని కూడా ఉద్యోగ సంఘాలు తప్పుబడుతున్నాయి. బ్యాంకులను విలీ నం చేయడం ద్వారా ఉద్యోగులను బలవంతంగా తొలగించేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతు న్నాయని, కేంద్రం చర్యలను తాము అడ్డుకుం టామని హెచ్చరించారు. కాగా, ఈ సమ్మెతో కస్టమర్ సేవలతో పాటు చెక్ క్లియరెన్స్ సేవలు కూడా నిలిచిపోయాయి.


టీసీఎస్ ఐయాన్‌తో ఐసీఎస్ఐ డీల్

ముంబై: డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఐసీఎస్ఐ (ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా)తో టీసీఎస్ ఐయాన్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఇప్పుడున్న విద్యావ్యవస్థలోని డెలివరీ సిస్టమ్‌ను డిజిటల్ విధానానికి మార్చనున్నామని, మారుమూల ప్రాంతాల్లోనూ ఐసీఎస్ఐ కోర్సులను డిజిటల్ మాధ్యమంగా చదువుకోవచ్చని టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి రామస్వామి తెలిపారు. విద్యారంగంలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం సాంకేతికత ఎంతో సహకారాన్ని అందిస్తోందని అన్నారు.

భారత మార్కెట్లో 'ఫైకోంపా'

హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా 55 దేశాల్లో విక్రయాలు సాగుతున్న ఎపిలెప్సీ చికిత్సా ఔషధం ఫైకోంపాను భారత మార్కెట్లో విడుదల చేస్తున్నట్టు ఐసాయ్ ఫార్మాస్యుటికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెల్లడించింది. ముఖ్యంగా 12 సంవత్సరాలు అంతకన్నా తక్కువ వయసున్న చిన్నారులకు యాంటీ ఎపిలెప్టిక్ ఔషధాన్ని రోజుకు ఒక డోస్ చొప్పున వేసుకునేలా ఫైకోంపాను ఇండియాలోనే తయారు చేసిన అందిస్తున్నామని సంస్థ ఎండీ సంజిత్ సింగ్ లాంబా తెలిపారు.

ఆండ్రాయిడ్ 8.0 ఇక 'ఓరెయో'



న్యూఢిల్లీ: మొబైల్ ఆపరేటింగ్ సిస్టం ఆండ్రాయిడ్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ విడుదల చేస్తున్న గూగుల్ తన తాజా అప్‌డేటెడ్ వెర్షన్ ఆండ్రాయిడ్ 8.0 పేరును ఆండ్రాయిడ్ 'ఓరెయో'గా అధికారికంగా ప్రకటించింది. తాజా వెర్షన్‌లో సరికొత్త ఫీచర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. యాప్ ఐకాన్స్‌పై నోటిఫికేషన్ డాట్స్, పిక్చర్ ఇన్ పిక్చర్ మోడ్, పాస్‌వర్డ్ భద్రత కోసం ఆటోఫిల్ టూల్ తదితర ఆప్షన్లను తాజా వెర్షన్‌లో జోడించింది. గూగుల్ నెక్సస్ నుంచి వస్తున్న పిక్సల్, పిక్సల్ ఎక్స్‌ఎల్ స్మార్ట్‌ఫోన్లతో ఈ ఆండ్రాయిడ్ ఓరెయో తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది.

రూ. 999కి ఎయిర్ ఆసియా '7 డేస్ ఆఫ్ మ్యాడ్ డీల్స్'

న్యూఢిల్లీ: లోకాస్ట్ విమాన ప్రయాణ సేవలందిస్తున్న ఎయిర్ ఆసియా, పరిమిత కాల వ్యవధిలో ఎంపిక చేసిన గమ్యస్థానాలకు రూ. 999కి టికెట్లను అందిస్తూ, '7 డేస్ ఆఫ్ మ్యాడ్ డీల్స్' పేరిట ప్రత్యేక ప్రమోషనల్ ఆఫర్ ను ప్రకటించింది. ఈ నెల 27 వరకూ బుకింగ్స్ చేసుకోవచ్చని, వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 26 నుంచి ఆగస్టు 28 మధ్య ప్రయాణించవచ్చని, ఈ స్కీమ్ కింద పరిమిత సంఖ్యలోనే సీట్ల రిజర్వేషన్ ఉంటుందని తెలిపింది. అన్ని విమానాలకూ స్కీమ్ వర్తించబోదని తన అధికార వెబ్ సైట్ లో ఎయిర్ ఆసియా ప్రకటించింది. ఇక భువనేశ్వర్ - కోల్ కతా, బెంగళూరు - హైదరాబాద్, బెంగళూరు - కొచ్చి, ఇంపాల్ - గౌహతి, గోవా - బెంగళూరు రూట్లలో రూ. 1,099కి టికెట్లను అందిస్తున్నట్టు పేర్కొంది.

ఒక్క రోజులోనే 9500 ప్రాజెక్టులకు లైన్ క్లియర్ చేయనున్న మోడీ



న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ నెల 29వ తేదీన ఒక్క రోజులోనే ఆయన ఏకంగా 9500 రోడ్డు ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వనున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ వేదికకానుంది. ఈ రోడ్లలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులు ఉన్నాయి. ఈ రోడ్డు ప్రాజెక్టును రూ. 27వేల కోట్లతో చేపట్టారు. వీటిలో కొన్నింటిని ప్రారంభించనుండగా, మిగిలిన వాటికి శంకుస్థాపన చేయనున్నారు. 873 కి.మీ. మేరకు నిర్మించిన 11 జాతీయ రహదారులను మోదీ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ భారీ ర్యాలీలో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో పాటు రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజేలు హాజరుకానున్నారు. మరోవైపు, వచ్చే ఏడాది రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, ఈ భారీ రోడ్ల ప్రాజెక్టు ప్రాధాన్యతను సంతరించుకుంది.

వ్యాక్సిన్‌ల అభివృద్ధి కోసం కేంద్రంతో ఐవీఐ ఒప్పందం



న్యూఢిల్లీ: ఇండియాలో వివిధ రకాల రుగ్మతల బారి నుంచి ప్రజలను రక్షించేందుకు ఇంటర్నేషనల్ వాక్సిన్ ఇనిస్టిట్యూట్‌తో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో భాగంగా సౌత్ కోరియాతో కలసి ఇరు సంస్థలు త్రైపాక్షిక డీల్‌పై సంతకాలు చేశాయి. ఐసీఎంఆర్ డీజీ సౌమ్యా స్వామినాథన్, నేషనల్ హెల్త్ మిషన్ అదనపు కార్యదర్శి మనోజ్ ఝలానీ, ఐవీఐ డైరెక్టర్ జనరల్ జెరోమ్ హెచ్ కిమ్‌లు సంతకాలు చేశారు. వాక్సిన్‌ల అభివృద్ధిపై తయారీదారులు, రీసెర్చ్ సంస్థలు, ప్రభుత్వం పబ్లిక్ ఏజన్సీల మధ్య సంయమనం దిశగా విజయం సాధించామని తెలిపింది.

విస్తరణ ప్రణాళికల్లో ఓర్క్‌లా

హైదరాబాద్: నార్వే కేంద్రంగా కనెక్షనరీ బ్రాండ్ ఉత్పత్తులను 'లాబాన్' బ్రాండ్ పేరిట విక్రయిస్తున్న ఓర్క్‌లా, ఇండియాలో తన మాతృసంస్థ ఎంటిఆర్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో నాన్ స్టికీ, 100% శాకాహార, పళ్ళ సువాసనతో కూడిన చూయింగ్ గమ్‌ను మార్కెట్లోకి తెచ్చింది. ఈ బ్రాండ్ కు చెందిన కన్ఫెక్షనరీ కేటగిరీలో ఈ ప్రాడక్ట్ కొత్తదిని సంస్థ ఈ సందర్భంగా ప్రకటించింది. ఓర్క్‌లా ప్రవేశానికి భారతీయ కన్ఫెక్షనరీ మార్కెట్‌లో విస్తృతమైన స్థానం ఉందని, సాలీనా 7శాతం మేరకు పెరుగుతున్న మార్కెట్‌లో సాధ్యమైనంత ఎక్కువ మార్కెట్ వాటాను సాధించడమే తమ లక్ష్యమని ఓర్క్‌లా ఎఎస్ఏ సిఈఓ పీటర్ రుజికా తెలిపారు.

వైమానిక దళానికి మరో 36 రాఫెల్ విమానాలు

న్యూఢిల్లీ: భారత వైమానిక దళం కోసం ఫ్రాన్స్ నుంచి 36 రాఫేల్ యుద్ధవిమానాల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే నౌకాదళానికి కూడా మరో 56 యుద్ధ విమానాలు అవసరమని రక్షణ విభాగం తెలిపింది. ఈ నేపథ్యంలో కేవలం 36 యుద్ధ విమానాల తయారీ అయితే భారత్ లో ఉత్పత్తి చేయడం సాధ్యం కాదని, మరిన్ని ఆర్డరిస్తే కనుక భారత్ లో యూనిట్ పెట్టి, వాటిని ఇక్కడే తయారు చేస్తామని రెండు సంస్థలు ముందుకొచ్చాయి. పొరుగుదేశాలతో పెరుగుతున్న సమస్యల నేపథ్యంలో రక్షణ విభాగాన్ని మరింత పటిష్ఠపరచాల్సిన అవసరాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో మరో 36 యుద్ధ విమానాల కొనుగోలుకు త్వరలో ఆమోదం తెలిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ లో సంస్థను ఏర్పాటు చేసి, తయారు చేసేందుకు ముందుకు వచ్చే సంస్థకు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇడియన్ నేవీ ఎఫ్-18, రాఫేల్ యుద్ధవిమానాలపై ఆసక్తి ప్రదర్శిస్తోంది.

పియర్సన్ స్కూళ్లలో 'తిరంగా 2017'



హైదరాబాద్: విద్యారంగంలో సేవలందిస్తున్న పియర్సన్ స్కూల్స్, 'తిరంగా 2017' పేరిట ఐదవ విడత ఇంటర్ స్కూల్ సాంస్కృతికోత్సవాలను ఘనంగా నిర్వహించింది. జీవితాలను హరితమయం చేసే దిశగా, పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన పెంచే లక్ష్యంతో ఈ సంవత్సరం ఉత్సవాలను నిర్వహించామని, హైదరాబాద్‌కు చెందిన 40 స్కూళ్ల నుంచి 1,200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. గడచిన దశాబ్ద కాలంలో ఇండియా వరవేగంగా అభివృద్ధి చెందిందని తెలిపిన పియర్సన్ స్కూల్స్ వైస్ ప్రెసిడెంట్ హరీశ్ దొరైస్వామి, భవిష్యత్ వృద్ధిలో నేటితరం చిన్నారులే కీలకమని అన్నారు.

జాన్సన్ అండ్ జాన్సన్‌కు భారీ జరిమానా

న్యూఢిల్లీ: అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ కంపెనీ జాన్సన్ అండ్ జాన్సన్‌కు భారీ జరిమానా విధిస్తూ లాస్ ఏంజిల్స్ కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. ఈ సంస్థకు చెందిన బేబీ టాల్కమ్ పౌడర్ వాడడం వల్లే ఈవా ఎచివేరియా అనే మహిళకు అండాశయ క్యాన్సర్ సోకిందని కోర్టు నిర్ధారణకు వచ్చింది. ఈ నేపథ్యంలో బాధితురాలు ఎచివేరియాకు 417 మిలియన్ల డాలర్లు.. మన కరెన్సీలో రూ.2700 కోట్లు నష్టపరిహారంగా చెల్లించాలని జ్యూరీ ఆదేశించింది. కాగా, టాల్కమ్ పౌడర్ వాడటం వల్ల తలెత్తే కేన్సర్ ఇబ్బందుల గురించి సదరు సంస్థ తమ ఉత్పత్తులపై హెచ్చరికలు జారీ చేయలేదని బాధితురాలు ఎచివేరియా ఆరోపించింది. చాలా ఏళ్ల పాటు ఈ పౌడర్ ను తాను వినియోగించానని, 2007లో తనకు అండాశయ కేన్సర్ వచ్చినట్టు వైద్యులు గుర్తించారని ఎచివేరియా తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ పౌడర్ వాడటం వల్లే తన క్లయింట్ ఈ వ్యాధి బారిన పడిందని, ఇటువంటి నష్టం మరొకరికి జరగకూడదనే ఉద్దేశంతోనే కోర్టు కెక్కామని ఎచివేరియా తరవు న్యాయవాది మార్క్ రాబిన్ సన్ చెప్పారు. నష్టం కింద 68 మిలియన్ల డాలర్లు, శిక్ష పరిహారం కింద 340 మిలియన్ల డాలర్లు చెల్లించాలని జాన్సన్ జాన్సన్ కంపెనీని కోర్టు ఆదేశించిందని చెప్పారు. కాగా, ఈ విషయమై జాన్సన్ జాన్సన్ ప్రతినిధి కరోల్ గూడ్రిచ్ స్పందిస్తూ.. జ్యూరీ నిర్ణయంపై అప్పీల్ చేస్తామని ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఆరోపణలకు శాస్త్రీయ ఆధారాలు లేవని అన్నారు.

జియోకు పోటీగా ఎయిర్ టెల్ స్మార్ట్ ఫోన్

ఫీచర్ ఫోన్‌తో పోలిస్తే బెటర్



న్యూఢిల్లీ: రిలయన్స్ జియో మార్కెట్లోకి తెచ్చిన ఉచిత ఫీచర్ ఫోన్ కు పోటీగా రూ. 2,500 ధరలో ఎయిర్ టెల్ సరికొత్త స్మార్ట్ ఫోన్ ను అందుబాటులోకి తేనుంది. దీని కోసం మొబైల్ ఫోన్ తయారీ కంపెనీలతో ఎయిర్ టెల్ జరుపుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నట్టు సమాచారం. అధిక మొత్తంలో డేటాతో పాటు వాయిస్ మినిట్స్ ఇస్తూ, ఈ ఫోన్ ను ఫీచర్ ఫోన్ తో పోలిస్తే మెరుగైన ఆప్షన్లతో తీసుకువస్తున్నట్టు ఎయిర్ టెల్ వర్గాలు వెల్లడించాయి.

ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ తో పాటు అన్ని రకాల యాప్స్ నూ వాడుకోదగ్గ ఈ ఫోన్ దసరా, దీపావళి పండగ సీజన్ లో మార్కెట్లోకి రావచ్చని తెలుస్తోంది. జియో ఫీచర్ ఫోన్ తో పోలిస్తే మెరుగైన స్క్రీన్, మంచి కెమెరా, అధిక బ్యాటరీ సామర్థ్యం దీనికి ఉంటాయని టెలికం ఇండస్ట్రీ నిపుణులు వ్యాఖ్యానించారు. కాగా, ఎయిర్ టెల్ తమతో చర్చలు జరిపిన మాట వాస్తవమేనని లావా, కార్బన్ సంస్థలు ప్రకటించాయి. అయితే, డీల్ కుదిరిందా? లేదా? అన్న విషయాన్ని మాత్రం ఈ కంపెనీలు వెల్లడించలేదు. ఇక తమ కొత్త స్మార్ట్ ఫోన్ విషయమై ఎయిర్ టెల్ అధికారికంగా స్పందించాల్సి వుంది.

మైక్రోమ్యాక్స్ కాన్వాస్ ఇన్ఫినిటీ: న్యూఢిల్లీ: మైక్రోమ్యాక్స్ కొత్త స్మార్ట్‌ఫోన్ ను లాంచ్ చేసింది. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా కాన్వాస్ ఇన్ఫినిటీ పేరుతో కొత్త డివైస్‌ను మంగళవారం విడుదల చేసింది. దీని ధరను 9,999గా నిర్ణయించింది. రిజిస్ట్రేషన్లను ఈ రోజునుంచే ప్రారంభమయ్యాయి. అలాగే అమెజాన్‌లో ప్రత్యేకంగా సెప్టెంబరు 1నుండి అందుబాటులో ఉంటుంది. అనంతరం దేశవ్యాప్తంగా రిటెల్ స్టోర్లలో అందుబాటులో ఉంటుంది. తమ కొత్త డివైస్ సునామీ సృష్టిస్తుందనీ , హైలీ డిస్‌రప్టివ్ అని మైక్రోమ్యాక్స్ సహ వ్యవస్థాపకుడు రాహుల్ శర్మ పేర్కొన్నారు. 18.9 డిస్‌ప్లే తో వస్తున్న అతి చవకైన ఫోన్ ఇదే అన్నారు. శ్యామ్సంగ్ గెలాక్సీ ఎస్8 84.2 శాతం బాడీ రేషియో స్క్రీన్ అందిస్తుండగా తమ ఇన్ఫినిటీ 83 శాతం అందిస్తోందని శర్మ చెప్పారు. అలాగే ఆండ్రాయిడ్ నౌగట్ అప్‌డేటెడ్ వెర్షన్ 8.0 ఓరియో అందుబాటులోకి రాగానే ఈడివైస్ కూడా అప్‌డేట్ అవుతుందని ఆయన చెప్పారు.

బ్రిటిష్ కిచెన్ అప్లయన్సెస్‌ను ప్రవేశపెట్టిన టీటీకే



బెంగళూరు: భారతదేశ అతిపెద్ద కిచెన్ ఉపకరణాల బ్రాండ్ అయిన టీటీకే ప్రెస్టీజ్ తాజాగా అగ్రగామి యూకే బ్రాండ్ 'జడ్జ్' కిచెన్ అప్లియెన్సెస్‌ను భారతదేశంలో ప్రవేశపెట్టింది. హార్‌ఉడ్ హోమ్‌వేర్స్‌లో భాగమై, టీటీకే ప్రెస్టీజ్‌కు చెందిన ఈ నూతన బ్రాండ్ భారతదేశంలోని ప్రముఖ పట్టణాల్లో నాణ్యమైన వంటింటి ఉపకరణాలను తక్కువ ధరలకే అందించనుంది. ఈ సందర్భంగా టీటీకే గ్రూప్ చైర్మన్ టిటి జగన్నాథన్ మాట్లాడుతూ, భారతదేశంలో జడ్జ కుక్‌వేర్ బ్రాండ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా మా కోర్ కన్స్యూమర్ బేస్‌ను విస్తృతం చేసుకోవడం మాకెంతో ఆనందదాయకం. భారతదేశంలోని చిన్ని, మధ్యతరహా పట్టణాల్లో అధిక నాణ్యంతో కూడిన ఉత్పాదనల శ్రేణిని ఆవిష్కరిస్తున్నందుకు మేము గర్విస్తున్నామన్నారు.

నాలుగేళ్ల పాటు మూగబోనున్న లండన్ బిగ్‌బెన్

లండన్: లండన్ పార్లమెంట్ వెస్ట్మినిస్టర్ భవనం వద్ద ఎలిజబెత్ టవర్ మీద ఉన్న చారిత్రాత్మక బిగ్ బెన్ గడియారం 2012 వరకు మూగబోనుంది. రోజంతా ప్రతి పావుగంటకు ఒకసారి గంటలు మోగించే ఈ గడియారాన్ని మరమ్మతులు చేయడానికి నాలుగేళ్ల పాటు గంటలు మోగించే విభాగాన్ని తొలగించనున్నారు. తీవ్ర చర్చోపచర్చల తర్వాత 157 ఏళ్ల చరిత్ర గల ఈ గడియారాన్ని 2021 వరకు గంటలు మోగే విభాగాన్ని తొలగించే నిర్ణయం తీసుకున్నారు. అలాగే పాతకాలం నుంచి వస్తున్న పనితీరును కూడా తొలగించి, మరమ్మతులు జరిగే వరకు ఎలక్ట్రిక్ మోటార్ సాయంతో గడియారాన్ని పనిచేయించనున్నారు. దీంతో సమయాన్ని సరిగా చూపించే అవకాశం కలుగుతుంది. అలాగే కొత్త సంవత్సరం, రిమెంబరెన్స్ సండే రోజుల్లో మాత్రం గంటలు మోగిస్తుందని బ్రిటన్ పార్లమెంట్ అధికారులు తెలిపారు. ఇక చివరి సారి బిగ్బెన్ గడియారం మోగించే గంటలు వినడానికి చాలా మంది అక్కడికి చేరుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే మరమ్మతులు జరుగుతున్నంత కాలం అక్కడికి పర్యాటకులను వెళ్లకుండా అడ్డుకోనున్నారు.

గోవా టూర్ ఖర్చు అజీజ్ పెట్టుకున్నాడు : ఎమ్మెల్యే కోట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ః మేయర్ ఎన్నికలప్పుడు గోవా టూర్ ఖర్చును అజీజ్ పెట్టుకున్నారని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నెల్లూరు క్రికెట్ బెట్టింగ్ కేసు విచారణలో పోలీసులకు తెలిపారు. ఫంటర్ ఎల్ఎస్ఆర్ మిత్రుడు బంధువని ఆయన చెప్పారు. అరెస్టైన నిడదవోలు శ్రీకాంత్‌రెడ్డి వైసీపీ అధికార ప్రతినిధి అని ఆయన పోలీసులకు వెల్లడించారు.

సర్వేపల్లి ఎమ్మెల్యేకి కౌంటింగ్ ఏజెంట్‌గా ఉన్నారని చెప్పారు. కృష్ణసింగ్ రెండు, మూడు సార్లు ఫోన్ చేశాడని తెలిపారు. ఎమ్మెల్యేగా నాకు ఎంతో మంది ఫోన్ చేస్తుంటారని ఆయన చెప్పుకొచ్చారు. రాజకీయ ఒత్తిళ్లతోనే నోటీసులు ఇచ్చారని ఆయన అన్నారు.

ఉపఎన్నికల్లో లబ్ధి పొందేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇదిలావుంటే క్రికెట్ బెట్టింగ్‌లలో వైసీపీ ఎమ్మెల్యేలు కోట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్ యాదవ్‌ల ప్రమేయ ముందని వారికి పోలీసులు నోటిసులు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పోలీసు విచారణకు హాజరైన ఎమ్మెల్యే కోట్టంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన వాదనను పోలీసులకు వినిపించారు.

దేశంలోనే ఉత్తమంగా ఇంటర్‌బోర్డును మారుస్తాం

• రూ.325 కోట్లతో 404 కాలేజీల్లో వసతుల కల్పన, కొత్త భవనాల నిర్మాణం • వృత్తి విద్య పటిష్టం చేస్తాం • కొత్త కోర్సులు పెట్టేందుకు కమిటీ ఏర్పాటు • ఇంటర్ కాలేజీల అనుబంధ గుర్తింపు కఠినతరం • ప్రైవేట్ కాలేజీలపై బోర్డు పట్టు • గుర్తింపు లేని ప్రైవేట్ కాలేజీల జాబితా త్వరలో విడుదల • పభుత్వ కాలేజీలన్నింటి ప్రొఫైల్స్ రూపకల్పన • ఆన్ లైన్లో అందిరికీ అందుబాటు • వచ్చే ఏడాది మరిన్ని జూనియర్ కాలేజీల మంజూరు • సంస్కరణలతో ప్రభుత్వ కాలేజీల్లో పెరిగిన నమోదు • బోర్డు సమావేశంలో ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డును దేశంలోనే ఉత్తమమైన బోర్డుగా తయారు చేస్తామని ఉప ముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. ఇప్పటికే దేశంలో బెస్ట్ డిజిటలైజ్డ్ బోర్డుగా వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ లో తెలంగాణ ఇంటర్ బోర్డుకు అవార్డు లభించిందన్నారు. ఇంతటితో సంతృప్తి చెందకుండా మరింత కష్టపడాలని కోరారు. మంగళవారంనాడు ఇంటర్మీడియెట్ బోర్డు రెండో సమావేశంలో ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి పాల్గొని బోర్డు ప్రవేశపెట్టిన పలు తీర్మాణాలను ఆమోదించారు.

ఇంటర్ బోర్డు సభ్య సమావేశం ప్రతి ఆరు నెలలకొకసారి జరగాల్సి ఉండగా రాష్ట్ర విభజన, బోర్డు పదో షెడ్యూల్ లో ఉన్నందున నిర్ణీత సమయంలో సమావేశం నిర్వహించలేకపోయామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి విలేకరుల సమావేశంలో చెప్పారు. ఇకనుంచి ప్రతి ఆరు నెలలకొకసారి ఇంటర్ బోర్డు సభ్య సమావేశం జరుగుతుందన్నారు. అదేవిధంగా బోర్డు సభ్యులను కూడా ప్రస్తుత అవసరాల మేరకు మార్చుతామన్నారు. వృత్తివిద్య కోర్సులను మరింత పటిష్టం చేసి, కోర్సు పూర్తి చేసిన వారికి జాబ్ వచ్చే విధంగా కోర్సులను డిజైన్ చేస్తామన్నారు. ఇందుకోసం జేఎన్టీయు, వైద్య, ఆరోగ్య శాఖ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్చన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే రెండు నెలల్లో ఈ కమిటీ తన నివేదిక ఇవ్వాలని, దానికను గుణంగా కోర్సులు రూపొందించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. అదే సమయంలో ఆదరణలేని వృత్తివిద్య కోర్సులను కూడా తొలగిస్తామని చెప్పారు.

బోర్డు పరిధిలో 404 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయని, వీటిన్నింటిలో ఉన్న వసతులు, అధ్యాపకులు, సిబ్బంది వివరాలతో ఒక్కో కాలేజీకి ఒక్కో ప్రొఫైల్ తయారు చేయిస్తామన్నారు. వాటిని ఇంటర్ వెబ్ సైట్ లో పొందుపరుస్తామని, తద్వారా తల్లిదండ్రులు, విద్యార్థులు ఏయే కాలేజీల్లో ఎలాంటి కోర్సులు, వసతులు ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. ప్రైవేట్ జూనియర్ కాలేజీల అనుమతుల్లో బోర్డు కఠినంగా ఉంటుందన్నారు. సరైన వసతులు లేని కాలేజీలకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. ఈ క్రమంలో బోర్డుపై ఆరోపణలు కూడా వస్తున్నాయని చెప్పారు. గతంలో ప్రైవేట్ కాలేజీలు బోర్డును ఆజమాయిషీ చేసేవని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రైవేట్ కాలేజీలపై బోర్డు పట్టు సాధించిందన్నారు. నిబంధనల మేరకు నడవని ప్రైవేట్ కాలేజీల నుంచి భారీ ఎత్తున పెనాల్టీలు కూడా వసూలు చేశామన్నారు.

తెలంగాణలో ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలో చేశామన్నారు. ఇంటర్ విద్యను ఉచిత విద్య చేశామని, ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా 325 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 404 కాలేజీల్లో ల్యాబ్స్, లైబ్రరీలు, మౌలిక వసతులు కల్పించామని కడియం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలన్నింటికి పక్కా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి కాలేజీలో సీసీ కెమెరాలు, బయో మెట్రిక్ మెషీన్లు, ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఇంటర్ బోర్డులో 22 సర్వీస్ లను ఆన్ లైన్ చేశామని, త్వరలో మరిన్ని సేవలను కూడా ఆన్ లైన్ చేస్తామన్నారు. ఇంటర్ బోర్డును దేశంలోనే ఉత్తమమైన బోర్డుగా తీర్చిదిద్దుతామన్నారు.




సంస్కరణలతో పెరిగిన నమోదు సంఖ్య....

విద్యాశాఖ చేపట్టిన పలు సంస్కరణల వల్ల జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగిందన్నారు. మూడేళ్ల కింద ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1,23,000వేల మంది విద్యార్థుల నమోదు ఉంటే...ఈ ఏడాది ఈ సంఖ్య 1,80,000వేలకు చేరుకుందన్నారు. వచ్చే ఏడాది ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు పటిష్టమవుతున్న నేపథ్యంలో కాలేజీల ఏర్పాటుకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ ప్రాంతాల్లో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎక్కడెక్కడ జూనియర్ కాలేజీలు అవసరమో గుర్తించి, వచ్చే ఏడాది అక్కడ కొత్త కాలేజీలను మంజూరు చేస్తామని తెలిపారు. మొత్తానికి ప్రభుత్వ కాలేజీల్లోనే చదవాలనే వాతావరణం కల్పించే దిశగా కృషి జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, ఉన్నత విద్య కమిషనర్ వాణిప్రసాద్, ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్, పాఠశాల విద్య డైరెక్టర్ కిషన్, తెలంగాణ విశ్వవిద్యాలయాల వీసీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు పెడితే కఠిన చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక

విజయవాడ, మేజర్‌న్యూస్ః ఇసుక, లిక్కర్ విధానంలో కొన్ని సమస్యలు ఇప్పటికీ ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడారు. తాను మర్యాదగా చెబుతున్నాన్ని, నోటిఫై చేసిన ప్రదేశాల్లో కాకుండా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ బెల్టుషాపులు పెడితే ఊరుకోబోమని తెలిపారు. మహిళలకు ఇబ్బందులకు గురిచేయొద్దని ఆయన హెచ్చరిం చారు. ప్రజలకు ఎవరైనా ఈ బెల్ట్‌షాపుల ద్వారా ఇబ్బందులకు గురిచేస్తే 1100కు ఫోన్‌చేసి ఫిర్యా దులు చేయవచ్చన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్ర మాలను ప్రతి లబ్ధిదారుడికి చేరేలా అధికార్లు చర్యలు తీసుకోవాలని కోరారు. తాము అనునిత్యం ప్రజలతో అనుసంధానం అవుతున్నామని చెప్పార. తమ పరిపాలను తాము అధునికత, సాంకేతికతను ఉపయోగించుకొంటూ ముందుకెళ్తున్నామన్నారు. ఇసుక అక్రమ రవాణను అరికడుతున్నామని, అందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకొంటు న్నామాన్నరు. ఇసుక ధరలను నియంత్రించే చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. ఇసుక, మద్యం విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారని ఆయన వెల్లడించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దులో సీసీటీవీలు, చెక్‌పోస్టులు పెట్టాలని నిర్ణయం తీసుకొన్నట్లు చంద్రబాబు వెల్లడించారు.



మైనారిటీలో పడ్డ తమిళ సర్కారు రంగంలోకి దిగిన స్టాలిన్!

తమిళనాట పన్నీర్ సెల్వం, పళనిస్వామి వర్గాలు ఒకటై 24 గంటలు కూడా గడవకుండానే, ప్రభుత్వం మైనారిటీలో పడిపోయింది. దినకరన్ వర్గానికి చెందిన 19 మంది ఎమ్మెల్యేలు తాము పళని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు ఈ ఉదయం గవర్నర్ విద్యాసాగర్ రావును కలిసి విన్నవించగానే, పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు డీఎంకే నేత స్టాలిన్ రంగంలోకి దిగారు. వెంటనే అసెంబ్లీని సమావేశపరిచి, బల నిరూపణకు ఆదేశాలు ఇవ్వాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. దినకరన్ కు చెందిన 19 మందితో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో, ఇప్పటికిప్పుడు బల ప్రదర్శన జరిగితే ప్రభుత్వం పడిపోవడం ఖాయంగా తెలుస్తోంది. ఇక దినకరన్ వర్గంలోని ఎమ్మెల్యేలు గవర్నర్ ను కలసి వచ్చిన తరువాత మీడియాతో మాట్లాడుతూ, పళనిస్వామిపై తమకు నమ్మకం లేదని, వెంటనే విశ్వాస పరీక్ష నిర్వహించాలని గవర్నర్ ను కోరామని శశికళ వర్గం నేత థంగ తమిళ్ సెల్వన్ వ్యాఖ్యానించారు.

ముహూర్తం కుదిరింది...శశికళను పార్టీ నుంచి బహిష్కరించేందుకు సర్వం సిద్ధం. అన్నాడీఎంకే పార్టీ నుంచి శశికళను శాశ్వతంగా బహిష్కరించేందుకు సర్వం సిద్ధమైందని తెలుస్తోంది. నేటి మధ్యాహ్నం పన్నీర్ సెల్వం, పళనిస్వామి పార్టీ ఎమ్మెల్యేలతో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో శశికళ, టీటీవీ దినకరన్ లను పార్టీ నుంచి బహిష్కరి ంచనున్నారు. అయితే దీనిపై శశికళ వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. శశికళ ఏ హాని చేశారని ఆమెను పార్టీ నుంచి బహిష్కరిస్తారని ప్రశ్నిస్తున్నారు. పార్టీ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసే అధికారం పార్టీ ప్రధాన కార్యదర్శికి మాత్రమే ఉందని, పార్టీ ప్రధాన కార్యదర్శి శశికళ అని దినకరన్ వర్గం స్పష్టం చేస్తోంది. పార్టీ నుంచి జయలలిత ఆత్మతో పాటు శశికళను కూడా ఎవరూ దూరం చేయలేరని వారు పేర్కొంటున్నారు.

19 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్ ను కలిసిన దినకరన్... ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్!

తమిళనాడు ఇన్ ఛార్జ్ గవర్నర్ సీహెచ్ విద్యాసాగరరావును టీటీవీ దినకరన్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పళనిస్వామి, ఉప ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం వర్గాల విలీనం, కొత్త మంత్రుల నియామకం చెల్లదని, పళనిస్వామి ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయన తన మద్దతుదారులైన 19 మంది ఎమ్మెల్యేలతో వెళ్లి గవర్నర్ ను కలిశారు. తక్షణం పళనిస్వామి సర్కారును బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మీరు చేసింది ధర్మ యుద్ధమా?: పళనిస్వామి, పన్నీర్ సెల్వంలకు స్టాలిన్ సూటి ప్రశ్న

తమిళనాడు సీఎం పళనిస్వామి, పన్నీర్ సెల్వం వర్గాల విలీనంపై డీఎంకే నేత స్టాలిన్ మండిపడ్డారు. అన్నాడీఎంకే నేతలు ధర్మ యుద్ధం చేస్తున్నామని ఇన్నాళ్లు చెప్పుకున్నారని, అయితే పదవుల కోసం ఈ రోజు పళనిస్వామి, పన్నీర్ సెల్వం వర్గీయులు కలిశారని విమర్శించారు. పదవుల కోసం పాకులాడడమే ధర్మ యుద్ధమా? అని ప్రశ్నించారు. పదవులు దక్కడంతో ఇక ధర్మయుద్ధం ముగిసిందా? అని ఎద్దేవా చేశారు. ఆ ఇరువర్గాల కలయిక ఓ నాటకమని, పళని స్వామి, పన్నీర్ సెల్వం మహానటులని స్టాలిన్ వ్యాఖ్యానించారు. పదవులు పొందడం కోసం నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.

పాండిచ్చేరిలో క్యాంప్.. రిసార్టుకు బయల్దేరిన 22 మంది ఎమ్మెల్యేలు.. వేడెక్కిన తమిళ రాజకీయం!

తమిళ రాజకీయాలు కీలక మలుపు తిరిగాయి. పళనిస్వామి, పన్నీర్ వర్గాలు ఏకమై శశికళ, దినకరన్ లను పార్టీ నుంచి వెళ్లగొట్టాలని భావిస్తున్న తరుణంలో... అన్నాడీఎంకే పార్టీ అధికారాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

మొదటి పేజీ తరువాయి

నేతలరాత ఏమిటో?

నిర్వహించనున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల పరస్పర విమర్శలు, రోడ్డుషోలు, ఇంటింటి ప్రచారాలు, తెరలపై ప్రదర్శనలతో నంద్యాల వాసులను ఉక్కిరిబిక్కిరి చేసిన నేపథ్యంలో ఈ నియోజకవర్గ ఓటర్లు తన తీర్పు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. పక్షం రోజులకు పైగా అధికార పార్టీ తరఫున మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రధాన నాయకులు ఇక్కడే ఉండి ప్రచారం చేశారు. నోటిఫికేషన్‌కు ముందు రెండుసార్లు, ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండు రోజులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇక్కడ పర్యటించారు. వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 13రోజులపాటు నంద్యాలలోనే ఉండి ఆ పార్టీ అభ్యర్థితో సమానంగా ప్రచారం చేశారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జగన్ ప్రచారం కొనసాగింది. పాత పట్టణంలోని గాంధీచౌక్‌లో ప్రసంగించిన అనంతరం ఆయన నంద్యాలను విడిచివెళ్లారు.

నంద్యాలలో కట్టుదిట్టమైన భద్రత

ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. బుధవారంనాడు జరిగే పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 74 సమస్యాత్మక, 141 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన ఎన్నికల అధికారులు కేంద్ర బలగాలను రంగంలోకి దించి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఓటర్లందరికీ స్లిప్‌లను అందజేశారు. కర్నూలు జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈవీఎంలను స్వయంగా పరిశీలించారు. అటు ప్రచారానికి నిన్న సాయంత్రంతో తెరపడటంతో పార్టీలు ప్రలోభాల పర్వానికి తెరతీశాయి. ఎన్నికకు ఇక గంటలే మిగిలి ఉండటంతో వీలైనంత ఎక్కువ మందిని కలిసేందుకు వ్యక్తిగతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. చెవి దిద్దులు, ముక్కుపుడుకలు లాంటి వాటిని పంచుతూ మరోవైపు ప్రత్యర్థి పార్టీలోని అసంతృప్తి నాయకులు, ఏజెంట్లకు గాలెం వేస్తున్నారు. ఇప్పటికే ఓటుకు రూ.2వేల వరకు పంపిణీ చేసిన ఆయా పార్టీలు రేటు పెంచేశారు.

నంద్యాల ఉపఎన్నికల బరిలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గద్దం అబ్దుల్ ఖాదర్ సహా 15మంది అభ్యర్థులు నిలిచారు. నంద్యాల పట్టణం, రూరల్, గోస్పాడు మండలాల పరిధిలో 2,18,858 మంది ఓటర్లు ఉన్నారు. 2014 ఎన్నికల్లో 72.09శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉప ఎన్నికను ఆయా పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ సారి 75శాతానికి పైగా పోలింగ్ నమోదు అయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఓటరు తాను ఎవరికి ఓటు వేసినో చూసుకునే వెసులుబాటు ఈ ఉపఎన్నికలో కల్పిస్తున్నారు. తొలిసారి ఓటర్ వెరిఫైడ్ పేపర్, ఆడిట్ ట్రై, వీవీపీఏటీ యంత్రాలను వినియోగిస్తున్నారు

తీర్పుపై ఉత్కంఠ?

ఉప ఎన్నికల ప్రచారంలో అన్ని ప్రధాన పార్టీలు ప్రచారం నిర్వహించడం ఒక్క ఎత్తుఅయితే ఈ నియోజకవర్గంలోని ప్రధాన సామాజిక వర్గాలను ఆకర్షించడం కోసం చేసిన ప్రయత్నాలు మరో ఎత్తుగా చెప్పవచ్చు. నంద్యాల నియోజకవర్గంలో ముస్లిం ఓట్లతోపాటు బలిజ, వైశ్య ఓట్లు కీలకంగా మారాయి. దీంతో ఈ మూడు సామాజిక వర్గాలతో టీడీపీ, వైసీపీ అధినేతలు ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించారు. ఇరు పార్టీలు పోటీపడి మరీ ఈ సామాజిక వర్గాలను అక్కునచేర్చుకొనే ప్రయత్నం చేశాయి. మీకు మేలు చేసింది తామేనని చెప్పుకొనేందుకు కూడా పోటీపడ్డాయి. అయితే నేడు జరిగే ఉప ఎన్నికలో ఈ సామాజికవర్గాల తీర్పు ఉత్కంఠగా మారింది.

పట్టణంలో జెండాలకు బదులు....ఖాకీలు...

ఉపఎన్నికల ప్రచారం ముగియడంతో నంద్యాల పట్టణం ఒక్కసారిగా జెండాలు కనిపించకపోవడంతో బోసిపోయింది. కానీ ఉప ఎన్నిక భద్రతకు వచ్చిన పోలీసు బలగాలతో పట్టణం కొత్త రూపం దాల్చింది. 20రోజులుగా రద్దీగా కనిపించిన ప్రాంతాలు పూర్వస్థితికి చేరుకున్నాయి. రాజకీయ నేతలు నియోజకవర్గంలో ఉండకూడదనే ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాలతో నేతలందరూ పక్కనున్న వూళ్లకు పయనమయ్యారు. కార్ల సందడి తగ్గింది. పోలీసుల ముందస్తు భద్రతలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో భారీ ఎత్తులో పోలీసు బలగాలను రంగంలోకి దించారు.

ఇక చలో కాకినాడ

సిద్ధమవుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికల తరువాత వెంటనే జరుగుతున్న కాకినాడ మున్సిపల్ ఎన్నికలు సైతం అంతే హోరా హోరి పోరు సాగనున్నది. అసెంబ్లీ ఉప ఎన్నిక మాదిరిగానే ఈ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ అంతే గట్టిపోటీ పడుతున్నాయి. నంద్యాల ఉప ఎన్నికనే కాకుండా కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు కూడా 2019లో వచ్చే సాధారణ ఎన్నికలకు రెఫరాండంగా ఈ ప్రధాన పార్టీలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ జతకట్టి రంగంలోకి దిగుతుండగా వైసీపీ మాత్రం ఒంటరిగానే రంగంలోకి దిగుతోంది. ఈ మున్సిపల్ ఎన్నికలలోనూ తమ పార్టీ దూరంగా ఉంటుందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టంచేసిన విషయం తెలిసిందే. వామపక్ష పార్టీలు తమ వైఖరిని ఈ ఎన్నికల విషయంలో వెల్లడించలేదు. దీంతో కాకినాడ మున్సిపల్ ఎన్నికలు కూడా రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారే అవకాశం కనిపిస్తోంది. ఇరు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు అక్కడ మకాం వేశారు. టీడీపీ తరపున ఉప ముఖ్యమంత్రి చిన్న రాజప్ప, మంత్రి యనమల రామకృష్ణుడు కాకినాడలో మకాం వేయగా వైసీపీ నుంచి ఆ పార్టీ సీనియర్ నేతలు ధార్మన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణతోపాటు ఇతర నేతలు అక్కడే పాగా వేశారు.

గెలిచి తీరాల్సిందే....పార్టీ శ్రేణులకు చంద్రబాబునాయుడు హుకుం

కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలోనూ తెలుగుదేశం పార్టీ గెలిచి తీరాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. కాకినాడ ఎన్నికలపై మంగళవారంనాడు పార్టీ నేతలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. బీజేపీకి కేటాయించిన డివిజన్లలోనూ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. నేతలు అతివిశ్వాసంతో ఉండొద్దని, గెలుస్తామనుకోవడం వేరు గెలవడం వేరని వ్యాఖ్యానించారు. సామాజిక పరంగా అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏ ఒక్కరికీ అన్యాయం జరగొద్దన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలను చెతన్యపరచాల్సిన బాధ్యత శ్రేణులపైనే ఉందన్నారు. అనంతరం మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ కాకినాడలో గెలుపునకు అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటున్నట్లు చంద్రబాబుకు తెలిపారు. టీడీపీ గెలుపు కోసం స్థానిక బృందాలు విశేషంగా కృషి చేస్తున్నాయని వివరించారు. అధిష్ఠానం ఆదేశాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం చినరాజప్ప స్పష్టం చేశారు. కులసంఘాల నాయకులంతా టీడీపీకే మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నారని చినరాజప్ప సీఎంకు వివరించారు.

కాకినాడపై వైసీపీకి గురి....?

నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంతో అక్కడ తమ విజయంపై ధీమాతో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకినాడపై ప్రధానంగా దృష్టిసారించినట్లు సమాచారం. పార్టీ సీనియర్ నేతలను ఇప్పటికే అక్కడ ఉంచిన వైసీపీ నాయకత్వం ప్రచారంపై ప్రత్యేక వ్యూహాన్ని రచించుకొన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 26, 27 తేదీల్లో కాకినాడలో జగన్ పర్యటన ఖరారు చేశారు. నంద్యాల తరహా ప్రచారం కాకినాడ మున్సిపల్ ఎన్నికల్లో చేపట్టి అక్కడ తమ జెండా ఎగరవేసేందుకు వైసీపీ నాయకత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇది మున్సిపల్ ఎన్నికలే కదా స్థానిక అంశాలు ప్రభావితం చేస్తాయి కదా అన్న దానితో నిమిత్తం లేకుండా ఇక్కడ విజయం కోసం వైసీపీ ప్రత్యేక వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తమ హక్కుల సాధన కోసం ఆరె కటికలు ఐక్యంగా ఉద్యమించాలని ఆరె కటిక పోరాట సేవా సమతి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరె కటిక సామాజిక వర్గంలో ఐక్యత లేని కారణంగానే తాము ఎదగలేక పోతున్నామని తెలిపారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో పూర్తిగా అణచివేతకు గురువుతున్నా... ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఆరె కటికల బలోపేతానికి ఏకతాటిపైకి రావాలని, అందుకోసం వర్గాలు, సంఘాలను పక్కనబెట్టి ఐక్య ఉద్యమం చేపట్టాలని ఆయన సూచించారు. త్వరలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆరె కటికల పోరు గర్జన నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకోసం వేలాది మంది ఆరె కటిక సామాజిక వర్గం తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

కష్టపడుతున్న కేసీఆర్

కేసీఆర్ రెక్కలు కట్టుకొని ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌లో వాలిపోతారన్నారు. పంటపొలాల్లో పనిచేస్తూ సేదదీరుతారని చెప్పారు. చేను-చెలుక ఎలా ఉన్నాయో ఆరా తీస్తారు. పంటలు ఎలా పండుతున్నాయో దగ్గరుండి పర్యవేక్షిస్తారు.కేసీఆర్ తన ఫాంహౌజ్‌లోని వ్యవసాయ పనుల్లో స్వయంగా పాలుపంచుకుంటున్నప్పటి ఫొటోలను ఆయన తనయుడు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తాజాగా ట్విట్టర్‌లో షేర్ చేసుకున్నారు. నాయకత్వం అంటే పదవులు, బిరుదులు కాదని, ఒకరి జీవితాన్ని మరొకరు ప్రభావితం చేయడమని కేటీఆర్ కామెంట్ చేశారు.

కృష్ణ నీరు అందరికీ సమానం

బోర్డు ఆరో సర్వసభ్య సమావేశం మంగళవారం విజయవాడలోని గేట్ వే హొటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆ బోర్డు ఛైర్మన్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎగువన ఉన్న రాష్ట్రాలతో పాటు దిగువ రాష్ట్రాలూ నీటిని వినియోగించుకోవటంలో సమాన భాగస్వాములనే గుర్తించాలని అన్నారు. కర్ణాటకలోని ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉందని దిగువ రాష్ట్రాలకు నీటిని విడుదల చేయాల్సిందిగా కేంద్రానికి, బజాజ్ కమిటీకీ లేఖరాయాలని భావిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. నీటి పంపకాలు, వివాదాలపై అపెక్స్ కమిటీని ఏర్పాటు చేయాలని రెండు తెలుగు రాష్ట్రాలూ ఇప్పటికే లేఖలు రాశాయని, దీనిపై కేంద్రప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అన్నారు. నీటి పంపకాల విషయంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య స్వల్ప భేదాభిప్రాయాలు ఉన్నాయని తెలిపారు. ఇదిలావుంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న జూరాల, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణానది యాజమాన్య బోర్డు కిందకు తీసుకురావాలని ఏపీ అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ, నాగార్జునసాగర్ కుడి, ఎడమ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లు భుజంగ రాయలు, వై.పుల్లయ్య చౌదరిలు కోరారు. విజయవాడ గేట్ వే హోటల్‌లో జరుగుతున్న కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశానికి విచ్చేసిన బోర్డు ఛైర్మన్ శ్రీవాస్తవను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ప్రకారం ఎగువ రాష్ట్రాల నుంచి రావాల్సిన నీటిని సకాలంలో విడుదల చేయించాలని కూడా విజ్ఞప్తి చేశారు. సాగర్ కుడి కాలువ ప్రధాన రెగ్యులేటర్ గుంటూరులో ఉన్నందున దాని నిర్వహణను ఏపీకి అప్పగించాలని కోరారు. ఏపీలో తొలిసారిగా ఛైర్మన్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నీటి పంపకాలపై చర్చ జరుగుతోంది. సమావేశంలో ఏపీ, తెలంగాణకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు, సభ్య కార్యదర్శి సమీర్ చటర్జీ పాల్గొన్నారు. మరోవైపు రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల దిగువన తొలిదశలో 18 టెలిమెట్రీ స్టేషన్లను ఏర్పాటు చేశామని, రెండో దశలో మరో 29 ఏర్పాటు చేయాలని నిర్ణయించామని శ్రీవాస్తవ అన్నారు. శ్రీశైలం, సాగర్ లలో నీటి లభ్యత తక్కువ ఉన్నా, ఎక్కువ ఉన్నా ప్రోరేటా ఆధారంగానే ఇరు రాష్ట్రాలూ పంచుకోవాలని బోర్డు ఛైర్మన్ స్పష్టం చేశారు.

ముమ్మారు తలాక్‌పై పార్లమెంటులో చట్టం చేయండి

సుప్రీంకోర్టు, పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వివిధ మతాలకు చెందిన ఐదుగురు న్యాయమూర్తులు కేసును విచారించగా, ముగ్గురు సభ్యులు తలాక్ చెల్లదని స్పష్టం చేయగా, మరో ఇద్దరు మాత్రం వేలాది సంవత్సరాలుగా వస్తున్న సంప్రదాయాలను తేలికగా తొలగించలేమని అన్నారు. ఇక ఎన్నో ఇస్లామిక్ దేశాలు ట్రిపుల్ తలాక్ పై ఎప్పటినుంచో నిషేధాన్ని అమలు చేస్తున్నాయని గుర్తు చేసిన న్యాయమూర్తులు, ఇక్కడెందుకు నిషేధం విధించరాదని తమ తీర్పులో ప్రశ్నించారు. తలాక్ చెప్పడం కచ్చితంగా చట్ట విరుద్ధమేనని, ఇది మహిళల హక్కులను హరిస్తోందని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని తాము భావించడం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. తలాక్ ను నిషేధించాలని జస్టిస్ నారీమన్, జస్టిస్ కురియన్, జస్టిస్ లలిత్ లు అభిప్రాయపడగా, చీఫ్ జస్టిస్ ఖేహార్, జస్టిస్ నాజిర్ లు మాత్రం ఇప్పటికిప్పుడు వద్దని, మరింత వాదన జరగాల్సి వుందని అన్నారు. న్యాయమూర్తుల్లో విభేదాలు తలెత్తిన నేపథ్యంలో, అత్యధిక న్యాయమూర్తుల అభిప్రాయమైన, తలాక్ చెల్లదని చెబుతూ, ఆ ఆదేశం ఆరు నెలల పాటు అమలయ్యేలా ఇంజక్షన్ ఆర్డర్ ఇస్తూ, పార్లమెంట్ లో చట్టం చేయాలని కోర్టు సూచించింది.

ట్రిపుల్ తలాక్ పై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం : మోదీ

ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ, చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ రోజు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. సమానత్వ హక్కును ఈ పద్ధతి అతిక్రమిస్తోందని అభిప్రాయపడ్డ ధర్మాసనం... తలాక్ చెల్లదని, ఈ ఆదేశాలు ఆరు నెలల పాటు అమలయ్యేలా ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. ఈలోగా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని చెప్పింది. ధర్మాసనంలోని ఐదుగురు సభ్యుల్లో 3-2 మెజార్టీతో ట్రిపుల్ తలాక్ను సుప్రీంకోర్టు నిషేధించింది.

ట్రిపుల్ తలాక్ రద్దు ; జెట్ స్పీడ్ నిర్ణయం

ట్రిపుల్ తలాక్ విధానాన్ని రద్దు చేస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన కొద్ది గంటల్లోనే, ఆ తీర్పు అమలుకు కేంద్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు నేడో, రేపో ఆదేశాలు జరీచేయనున్నట్లు తెలిసింది. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం ఉత్తర్వులను నిజమైన అర్థంలో అమలుపర్చాలని రాష్ట్రాలను కేంద్రం లేఖలు రాయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. ట్రిపుల్ తలాక్ మతపరమైన అంశంతో ముడిపడి ఉన్నందున కోర్టు ఉత్తర్వుల అమలుపై ఆసక్తినెలకొంది. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం ఇచ్చిన తీర్పులో ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిన సంగతి తెలిసిందే.

2018 నుంచి ఎయిమ్స్

వివరించారన్నారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

బీజేపి ఆధ్వర్యంలో హిందూ ఫార్మసీ కళాశాలలో సంకల్ప సిద్ధి-నవ భారత నిర్మాణ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి జేపీ నడ్డా, మంత్రి కామినేని, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పలువురు బీజేపీ నేతలు హజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా అవినీతి నిర్మూలనే లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని ఆయన వాఖ్యానించారు. అమెరికా సహా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయని తెలిపారు.



సమాజంలో మీడియా పాత్ర కీలకం

కోదాడ లొ ఎఫ్ఎమ్ 90.4 రెడియొ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి

కోదాడ,మేజర్‌న్యూస్:సమాజ లొ మీడియా పాత్ర కీలకమని మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి , ఎంపి గుత్తా సుఖేంధర్ రెడ్డిలు అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ లో ఎఫ్ఎమ్ 90.4 రెడియొ కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.గతంలో రెడియొ ప్రజలకు మంచి ప్రచార మాధ్యమని కాని మద్య లొ ఇతర ప్రసార సాధ నాల వల్ల కొంత ప్రాధన్యాత తగ్గిన మళ్ళీ ఇప్పుడు పట్టణాల్లొ నిమిషం, నిమిషం,ట్రాఫిక్ పై, ఇతర అంశాల పై రెడియొ మంచి సమాచారం అందిస్తుందన్నారు.మళ్ళీ రెడియొ కు పూర్వ వైభవం వచ్చిందన్నారు.జిల్లా లో కోదాడ లో మొట్ట మొదటిసారిగా రేడియొ కేంద్రాన్ని ప్రారంభించిన నిర్వాహకులు బాదే రాము ను అభినందించారు.మిడియా తీ సమాజానికి మేలు చేయాలన్నారు.ప్రభుత్వ సహాయం తప్పక ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జు శశిధర్ రెడ్డి మాజీ మ్మేల్యే చందర్ రావు, ఛైర్మన్ అనిత నాగరాజు, కౌన్సిలర్లు పార సీతయ్య, కెఎల్ఎన్ ప్రసాద్, నయిం, పాశం లక్ష్మీ శ్రీను, క్కుదవు బాబు, ఎర్నేనిబాబు, కౌన్సిలర్ నయీం, రాయపూడి వెంకట నారాయణ,ఎంపిపి నాగేంద్రబాబు, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, కమీషనర్ అమరేందర్ రెడ్డి,న్యాయవాది ముల్కావెంకట్ రెడ్డి, కె వేలాద్రి, గట్ల కోటేశ్వరావు, డా.బ్రహ్మం, పాల్గొన్నారు.

ఈ పండక్కీ ఇంతే!

- పూర్తికాని పై వంతెన పనులు
- దసరాకు ఇక్కట్లకు సిద్ధంగా ఉండాల్సిందే



విజయవాడ, సూర్య బ్యూరో : అంతన్నారు.. ఇంతన్నారు.. ఇంకేముంది గాల్లో తేలినట్టుగా ఈ పక్క నుంచి ఆ పక్కకి వెళ్లిపోవడమే అన్నారు. ఒకటి కాదు రెండు కాదు దశాబ్దం నుంచి ప్రజలు కంటున్న కల. ట్రాఫిక్ చక్రబంధం నుంచి విముక్తి కోసం వేలాది మంది ప్రజలు కోరిన కోర్కెలను దుర్గమ్మ ఆశీస్సులతో సాకారం చేసేస్తున్నామని నాయకాగ్రేసరులు ఘనంగా సెలవిచ్చారు. అంతా హైటెక్.. గంటల్లో గోతులు తీసేస్తాం.. రోజుల్లో స్తంభాలు ఏసేస్తాం.. నెలల్లో స్లాబులు వేసేస్తాం.. సరిగ్గా సంవత్సరంలో అందుబాటులోకి తెచ్చేస్తాం.. అంటూ ఆర్భాటాలు పలికి రెండేళ్లు గడిచిపోయాయి. కానీ.. ఎక్కడ వేసిన గొంగళి చందంగా మొండి స్తంభాలు వెక్కిరిస్తున్నాయి నేటికీ. ఇదంతా దుర్గగుడి పై వంతెన కథ. ఇది ఓ అంతులేని వ్యథగా ప్రజలకు తయారైన విషయం ఇది. వాయిదాలు పడుతున్న వైనంతో విసిగివేసారిపోతున్న జనాళి ఘోష ఇది.

ముఖ్యమంత్రే చెబుతున్నా: దుర్గగుడి పై వంతెన పనుల విషయంలో కనీ, వినీ ఎరుగని అశ్రద్ధ గుత్తేదారువైపు నుంచి ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఇటీవల సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ పనుల విషయమై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎవరెంతగా మొత్తుకున్నా...డెడ్లైన్‌లు పెట్టినా...ఆగ్రహం వ్యక్తం చేసినా...తమ పని ఇంతే నన్నట్టుగా ఉంది వ్యవహారం. దసరాకి ఎలానూ పూర్తయ్యే అవకాశమైతే కచ్చితంగా లేదని తేలిపోయింది. కనీసం సంవత్సరం చివరికన్నా పూర్తవుతుందా అంటే అదీ కష్టమేనని తెలుస్తోంది. సోమవారం కలెక్టర్ లక్ష్మీకాంతం పైవంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చే సంవత్సరారంభానికి పనులు పూర్తవుతాయని చెప్పారు. కానీ, గత పరిస్థితులను... అక్కడి పనుల తీరునూ చూసిన ఎవరికైనా మరో ఏడాది కాలానికన్నా ఈ పై వంతెన అందుబాటులోకి వస్తుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

మేమే చేస్తున్నాం: మా ప్రభుత్వ హయాంలోనే దుర్గగుడి పై వంతెన సాధ్యం అవుతుంది. ఎన్నికల ముందూ ఆ తరువాత అధికార పార్టీ నాయకులు చెప్పిన మాటలు. నిజమే... వారి హయాంలోనే పూర్తి అవుతుంది. కాకపోతే ఇంకా రెండేళ్లు వారికి వ్యవధి ఉంది. అయితే, వచ్చిన చిక్కల్లా ఏమిటంటే... వంతెన పునాదులు వేసినవుడు సరిగ్గా ఏడాదిలో పూర్తవుతుందని చెప్పారు. అలాగనే సరిగ్గా రెండేళ్ల క్రితం ట్రాఫిక్ మొత్తం మళ్లించేశారు. దుర్గగుడి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు దారీతెన్నూ లేకుండా చేసేశారు. కానీ రోజులు నెలలు...నెలలు సంవత్సరాలుగా మారిపోతున్నాయి...ఇప్పటికీ వంతెన ఎప్పటికి అందుబాటులోకి వస్తుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి.

ఎందుకిలా?: కారణాలు చెప్పడానికి కూడా ఏమీ కనబడవు. స్థల సేకరణ సమస్యని ఆఘమేఘాల మీద పరిష్కరించారు. అక్కడ అడ్డం ఉన్న వారందరినీ తొలగించారు. కొన్నాళ్లు డిజైన్‌లో సమస్యలని అన్నారు. అదీ పూర్తిగా నిజం కాదు. భూమిపూజ జరిగినప్పటి నుంచి పనులు మందకొడిగానే సాగుతూ...వస్తున్నాయి. ప్రభుత్వం అతి త్వరలో అని ప్రకటనలు ఇవ్వడం తప్ప గుత్తేదారు నుంచి ఆ విధంగా ఏమీ ప్రతిస్పందన కనిపించలేదు. రెండేళ్లుగా ఇదే పరిస్థితి. అనుకూలంగా ఉన్న చోట...అంటే పాతరోడ్డు మీద త్వరత్వరగా స్తంభాల్ని నిలబెట్టేసి వేగంగా పనులు చేస్తున్న భ్రమలు కల్పించారంటున్నారు ప్రజలు. ఆ భ్రమల్లో అధికారులు, నాయకులూ పడిపోయారు. ఇంకేముంది త్వరలో అయిపోతుందంటూ చెప్పుకొచ్చారు. ఇవుడు చెప్పడానికి ఏం లేదు మరో ఏడాది కచ్చితంగా పడుతుందని అధికారులే లెక్కలు కడుతున్న దుస్థితి. గుత్తేదారుని నియమించేటవుడే కాలపరిమితి కూడా విధిస్తారు. ఇక్కడా అదే పని చేశారు. కానీ, గుత్తేదారు కోరినవుడల్లా పొడిగింపు ఇచ్చుకుంటూ వస్తున్నారు. దాంతో పనులు మందకొడిగా సాగుతున్నాయనే భావన అందరిలో నెలకొంది. ఒక్కసారి కూడా పని కచ్చితంగా పూర్తికావాలని గుత్తేదార్లను గట్టిగా నిలదీసిన పరిస్థితి ఏనాడూ లేదన్నది వాస్తవం అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

ఎప్పటికయ్యేను?: ఇది ఎవరికీ సమాధానం దొరకని ప్రశ్నే. పుష్కరాల్లోనే పూర్తవుతుందని చెప్పారు... అపుడు పునాదులే పూర్తికాలేదు. తరువాత మూడు నెలల్లో అన్నారు. ఆటు తర్వాత ఈ దసరాకి అందుబాటులోకి అన్నారు. ఇలా వాయిదాల విధానంలో ప్రారంభం దూరం అవుతూనే ఉంది. ప్రస్తుతం వాస్తవంగా ఉన్న పరిస్థితిని బట్టి చూస్తే మరో ఆరునెలలు దాటినా పనులు అయ్యే అవకాశం కనిపించడం లేదు. వచ్చే దసరాకి అందుబాటులోకి వచ్చినా ఆదే గొప్ప అన్నట్టు తయారైంది. కొంత వరకు స్తంభాలు పూర్తి అయ్యాయి. ఇంకా కృష్ణలంక ఎప్రోచ్ రోడ్డు పని పూర్తి కాలేదు. ఇక కాలువపై వేయాల్సిన స్తంభాల పనులు అరకొరా పూర్తయ్యాయి. వర్షాకాలం ప్రారంభమైపోయిన తరుణంలో ఇక పనులు జరిగే పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

రహదారి ఇక్కట్లు: ఇక రాబోయేది దసరా... అటు తర్వాత భవానీదీక్షలు... ఇలా వరుసగా దుర్గమ్మ వారికి వేడుకలు సమీపంచేశాయి. రాబోయే నాలుగు నెలల కాలం దేశం నలుమూలల నుంచీ లక్షలాది భక్తులు తరలివస్తారు. వారికి అమ్మవారి దర్శనం కావాలంటే అంతకంటే ముందుగా రహదారిపై నరకం కనిపించడం ఖాయమని భావిస్తున్నారు. గత రెండేళ్లుగా ఇదే ఇక్కట్లు ఎదుర్కుంటున్నారు. ఈ ఏడాదన్నా ఈ తిప్పలు తగ్గుతాయనుకుంటే ఇది జరిగే పని కాదనుకుంటున్నారు ప్రజలు.

అధికారులేమంటున్నారు...


దసరాకి పూర్తి కావడం కష్టమే.. కానీ ఈ ఏడాది చివరకు వంతెన అందుబాటులోకి వచ్చేస్తుందని భావిస్తున్నాం. అంటూ పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద అధికారులందరిలోనూ కూడా ఈ వంతెన విషయంలో పూర్తి గందరగోళం నెలకొని ఉంది. నాయకులు గుత్తేదార్లను వెనకేసుకొస్తున్నట్టుగా పలువురు చెప్పుకుంటున్నారు. తేలికగా అయిపోవాల్సిన పనులు కూడా సాగదీస్తూ.. గొంతెమ్మ కోర్కెలు కోరుతూ గుత్తేదారు కాలయాపన చేస్తున్నట్టుగా వారంటున్నారు. ఏది ఏమైనా ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ పై వంతెన పనులు వెంటనే పూర్తి కాకపోతే... అధికారపార్టీకి వ్యతిరేకత పెరిగే అవకాశాలున్నాయని అనుకుంటున్నారు ప్రజలు.

సిసి రోడ్డు పనులకు మంత్రి జగదీష్ రెడ్డి శంకుస్థాపన



కోదాడ,మేజర్‌న్యూస్:పట్టణం లోని 22 వ వార్డులో 14 వ ఆర్దిక సంఘం నిధులు 15 లక్షల రూ.లతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు మంత్రి జగదీష్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేసారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంద న్నారు.పట్టణాల తో పాటు అన్ని గ్రామాలకు సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు.అనంతరం కౌన్సిలర్ కెఎల్ఎన్ పుట్టిన రోజు సంధర్బంగా వార్డులో హరిత హారం చేపట్టి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపి గుత్తా సుఖేంధర్ రెడ్డి, ఈ కార్యక్రమంలొ డిసిసిబి ఛైర్మన్ పాండురంగారావు, నియోజకవర్గ ఇంచార్జు కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మేల్యే చందర్ రావు, మునసిపల్ ఛైర్మన్ అనిత నాగరాజు, క్కుడపు బాబు, ఎర్నేనిబాబు, కౌన్సిలర్ నయీం, రాయపూడి వెంకట నారాయణ,ఎంపిపి నాగేంద్రబాబు, మట్టపల్లి శ్రీనివాస గౌడ్, భాస్కర్, కమీషనర్ అమరేందర్ రెడ్డి,న్యాయవాది ముల్కావెంకట్ రెడ్డి, కె వేలాద్రి, గట్ల కోటేశ్వరావు, డా.బ్రహ్మం, పాల్గొన్నారు.

ఇద్దరు మావోయిస్టుల అరెస్ట్




చర్ల,మేజర్‌న్యూస్: ఖమ్మం జిల్లాలో ఇద్దరు మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లాలోని చర్లలో వాహన తనిఖీలు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన మావోయిస్టులు మాడివి(25) అలియాస్ కోడి వినోద్, ముస్కి సోమ(23)లుగా గుర్తించారు. మావోయిస్టులు చర్ల మండలం భట్టిగూడెం గ్రామం. అదుపులోకి తీసుకున్న మావోయిస్టులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కోదాడ రూరల్,మేజర్‌న్యూస్: ఆర్ఎమ్ పి పిఎమ్‌పిలకు వృత్తి నైపుణ్యం పెపంచుకునేందుకు సిఎమ్ కెసిఆర్ శిక్షణ ఇచ్చేందుకు అంగీకారం తెలప డంపట్ల గ్రామీణ వైద్యుల సంఘం ఆద్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు అనంతారపు బ్రహ్మం, కోదాడ మండల ఆర్ఎమ్ పి సంఘం నాయకులు వివిఎన్ చారి, దాచేపల్లి వీరయ్య, కొలిచలం వీరయ్య, నర్సింహారావు, నవీన్,విక్రమ్,గంధంపాండు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ



కరీంనగర్,మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ-8 పనుల పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ బోర్డు ప్రతినిధులు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.మరోవైపు యాద్రాద్రి భువనగిరి జిల్లాలోనూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతోంది. సమావేశానికి కలెక్టర్, ఎంపీ బురా నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, ఎమ్మెల్స్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మరోవైపు గందమల్ల ప్రాజెక్టులను పాతపద్ధతిలో కొనసాగించాలని ప్రాజెక్టును పెంచొద్దని అభిప్రాయ సేకరణ సమావేశం ముందు ముంపు గ్రామాల ప్రజల ధర్నాకు దిగారు. అయితే ఈ భూసేకరణ విషయంలో ప్రజలకు అన్యాయం జరుగుతున్నదని పలు ఆందోళనలు చేపట్టిన టి.కాంగ్రెస్ ప్రజాభిప్రాయ సేకరణపై మాత్రం స్పందించకపోవడం గమనార్హం.

కెఎల్ఎన్ పుట్టిన రోజు వేడుకల్లో మంత్రి జగదీష్ రెడ్డి



కోదాడ,మేజర్‌న్యూస్:కెఎల్ఎన్ యువసేన మిత్ర మండలి సేవా కార్యక్రమాలు అభినందనీయమని మంత్రి జగదీష్ రెడ్డి పేర్కోన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మునిసిపల కౌన్సిలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది బిసీ ,గౌడ సంక్షేమ సంఘాల రాష్ట్ర నాయకులు కెఎల్ఎన్ ప్రసాద్ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన ముఖ్య అథిధి గా పాల్గోని మాట్లాడారు.కెఎల్ఎన్ ప్రసాద్ తన పేర యువ సేన, మిత్ర మండలి సంస్థల ను ఏర్పాటు చేసి గత రెండు దశాబ్దాలుగా రక్తదానాలు,హరిత హారం, వస్త్ర,అన్నదానాలు, చదవు వెలుగు వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడాన్ని ఆయన కొనియాడారు.మరో ముఖ్య అథిధి ఎంపి గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతు కెఎల్ఎన్ క్రీయశీల రాజకీయాల్లొ చురుకు గా పాల్గొంటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ సంధర్బంగా కెఎల్ఎన్ కు కేక్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి తో పాటు స్థానిక నాయకులు, కెఎల్ఎన్ మిత్రులు , పార్టీ కార్యకర్తలు ,న్యాయ వాదులు కెల్ఎన్ కు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్బంగా కెఎల్ఎన్ మాట్లాడుతు ప్రతి ఏడాది తన పుట్టిన రోజు సంధర్బంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని తెలిపారు.మంత్రి జగదీష్ రెడ్డి తన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆశ్వీరదించడం తనకు చాలా ఆనందగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలొ డిసిసిబి ఛైర్మన్ పాండురంగారావు, నియోజకవర్గ ఇంచార్జు కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మేల్యే చందర్ రావు, మునసిపల్ ఛైర్మన్ అనిత నాగరాజు, క్కుడపు బాబు, ఎర్నే బాబు, రాయపూడి వెంకట నారాయణ,ఎంపిపి నాగేంద్రబాబు, మట్టపల్లి శ్రీనివాస గౌడ్, భాస్కర్, కమీషనర్ అమరేందర్ రెడ్డి,న్యాయవాది ముల్కావెంకట్ రెడ్డి, కె వేలాద్రి, గట్ల కోటేశ్వరావు, డా.బ్రహ్మం, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంజి, కెఎల్ఎన్ ప్రసాద్ కటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు, బక్రీదు పండుగ నిర్వహణపై శాంతి కమిటి సమావేశం



సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: ఈనెల 25న చతుర్థి, సెప్టెంబర్ 2న బక్రీదు, సెప్టెంబర్ 3న గణేష్ నిమజ్జనం ఉన్నందున సామరస్యంగా పండులు జరుపుకోవాలని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ నందు జిల్లా ఎస్పీ పరిమళ హననూతన్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్ లతో నిర్వహి ంచిన జిల్లా స్థాయి శాంతి కమిటి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి, నీటి వనరులను క లుషితం చేసే రసాయన, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ఆదరించవద్దని ప్రజాప్రతినిధులు, అధికారులను సూచించారు. మట్టి విగ్రహాలను పూజించిచేలా ప్రజల చైతన్య పరచాలని శాంతి కమిటి సభ్యులకు సూచించారు. ప్రతి మండలంలో మూడు గ్రామపంచాయితీలకు పెద్దమట్టి విగ్రహాలను జిల్లా యంత్రాంగం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జనహిత కాల్ సెంటర్ 9494181920 నెంబర్‌కు ఈనెల 23 సాయంత్రం 5గంటల లోపు ఫోన్ నమోదు చేసుకున్న ఇండ్లకు చిన్న మట్టి విగ్రహాలను పంపించనున్నట్లు తెలిపారు. విగ్రహాల నిమజ్జనానికి పూర్తిస్థాయి ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ, విద్యుత్ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని పేర్కొన్నారు.

డి.జే లకు అనుమతి లేదని, మైక్ సెట్లకు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విగ్రహాల వద్ద లడ్డూ వేలం పాటకు ఏలాంటి గంద రగోళానికి దారి తీయకుండా వేలం పాట నిర్వహించుకో వాలని తెలిపారు. ఈసందర్భంగా శాంతి కమిటి సభ్యులకు మట్టి విగ్రహాలను పంపిణి చేశారు. ఈసమావేశంలో డిఆర్‌వో పి. యాదిరెడ్డి, ఆడిష నల్ ఎస్పీ గంగారాం, ఆర్‌డివో యస్. యోహన్‌రావు, డిఎస్పీలు సునీతా మోహన్, రమణారెడ్డి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల శాంతి కమిటి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉల్లి... లొల్లి....

- అమాంతం పెరిగిన ధర
- ప్రస్తుత మార్కెట్ కిలో రూ.30
- సామాన్యులు బెంబేలు
- కొనుగోలుకు ముందుకు రాని వైనం
- దిగుబడి తగ్గడమే కారణం
- ప్రభుత్వాల వైఫల్యం



కరీంనగర్-సూర్యప్రధానప్రతినిధి:ఇంట్లో బియ్యం లేకపోయిన పర్వాలేదు... ఉల్లిపాయలు ఉన్నాయో లేదో ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకొండి. కిలో రెండు కిలోలో ఉన్నాయి కదా అని అనుకోకండి . అవి అయిపోయాక మళ్లీ ఇప్పట్లో మీరు కొనలేని.. తినలేని ప్రమాదం వచ్చిపడు తుంది. అవును... ఉల్లి మళ్లి లొల్లి చేయడం మొదలు పెట్టింది. నిన్నటి దాకా టమోటా ధర రూ.100 మార్కు దాటింది. ఇప్పుడు ఉల్లి అదే స్థాయిలో పరుగులు తీస్తోంది. దీనిపై

ప్రత్యేక కథనం..

నిన్న, మొన్నటి వరకు పది, పదిహేను రూపాయాలకు కిలో ఉన్న ఉల్లిపాయాల ధర అమాంతం రెండింతలు పెంగడంతో ప్రజల్లో ఆందోలన నెలకొంది. మార్కేట్‌లో ఒక్కసారిగా పెరిగిన ఉల్లి ధరకు సామాన్యులుబెంబెలెత్తి పోతున్నారు. కిలో ఉల్లి మార్కేట్‌లో రూ.30 నుంచి రూ.35 పలుకుతుంది. దీంతో ఉల్లిగడ్డలు కొస్తేనే కాదు. కొనాలంటే కూడా కన్నీళ్లు వస్తున్నాయని పేదలు వాపోతున్నారు. వీటితో పాటు నిత్యావసర సురుకుల ధరలు ఇప్పట్లో అదుపులోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మొన్నటి వరకు ఠారెత్తించిన ధరలతో పాటు ప్రస్తుతం ఉల్లిఘాటుకు సామాన్యులు విలవిలాలడుతున్నారు. వారానికి కనీసం రూ.300వెచ్చిస్తే కాని సామాన్యులు, మధ్య తరగతి వారికి కూరగాయాలు లభించే పరిస్తితి లేదు. ఎంతటి వారైన కూరగాయాలు తప్పనిసరి. అందులో ఏ కూరగాయాలకైనా, మాంసానికైనా ఉల్లి మరీ ముఖ్యం. ఒక్కో కుటుంబం రోజుకు సుమారు 250 గ్రాములు ఉల్లిపాయాలు వినియోగించడం ఖాయం. ధరలు అమాంతం పెరగడంతో రైతు బజార్లలో సైతం ఉల్లిగడ్డలు అందుబాటులో లేక పోతున్నాయి. పెరిగిన ధర చూసి వినియోగదారులే కాదు మార్కెట్లలో విక్రయించే చిరు వ్యాపారులు సైతం షాక్‌కు గురవుతున్నారు. చల్లారని టమాట కల్లోలం టమోటా సృష్టించిన కల్లోలం వంటింట్లో ఇంకా చల్లారలేదు. ఇప్పటికి కూరగాయాలు బుట్టలోకి కిలో టమోటా కోనే పరిస్థితి లేదు. ఇంట్లో చిక్కటి టమోటా చారు, ట మోటా పప్పు, కూరో చేసే పరిస్థితి ఇంకా రాలేదు. ప్రస్తుత మార్కెట్‌లో ఇప్పటికి కిలో టమోటా ధర రూ.40నుంచి రూ.50 పలుకుతోంది. ఇప్పుడి ప్పుడే ఎర్రని టమోటాలతో మార్కెట్లు కలకలలాడుతున్నాయి. తెలంగాణలోను, రాయలసీమలోను టమోట దిగుబడి పెరగడంతో మార్కెట్లోకి భారీగా తరలివస్తోంది. దీంతో ధరలు క్రమంగా కిందకు దిగుతున్నాయి. మరో వారంలో టమోటా మళ్లీ సాధారణ ధరలను తాకే పరిస్థితి కనిపిస్తోంది. ఇది చూసి వినియోగదారులు హమ్మయ్య, ఇక కూరల కష్టాలు తీరినట్లే అని ఊపిరి పిల్చుకునేందుకు సిద్దమవుతున్నారు.

ఉపద్రవంలా ఉల్లి ధరలు...

అంతలోనే మరో ఉపద్రవం ఉల్లిరూపంలో తలుపు తడుతుంది. దేశంలో నిత్యావసరాల ధరలు నిత్యం వైకుంఠపాలిని తలపిస్తుంటాయి. ఎప్పుడు ధరలు ఆకాశాన్నంటేలా పెరుగుతాయో, ఎప్పుడు పాతాళానికి పతనమవుతాయో అంచనా వేయలేని పరిస్థితి. ధరలు పెరిగితే వినియోగదారులు రోడ్డున పడి తే, దరలు తగ్గితే రైతాంగం రోడ్డెక్కుతోంది. ధరల సమతుల్యత బ్రహ్మ పదర్థంలా మారుతోంది. టమోట ధర తగ్గుతోందన్న ఆనందాన్ని ఆశ్వాదించకముందే ఉల్లి బెంబేలెత్తిస్తోంది. ఒక్క రోజులో ఉల్లి ధర ఐదారు రేట్లు పెరిగిపోయింది. వారం కిందటి వరకు వీటి ధర రూ.10 నుంచి రూ.15 మధ్యే ఉంది ఇప్పుడు ఒక్క సారిగా పెరిగిపోయింది. అనుహ్యంగా చోటు చేసుకున్న ఈ పరిణామం మార్కేట్లో కలకలం రేపుతోంది.

రవాణా భారంతో పెరుగుదల...


ఇదంతా ఒక ఎత్తైతే ఉల్లి వ్యాపారులు సాధారణంగా ఇతర రాష్ట్రాల నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుని విక్రయిస్తారు. అలా ఇప్పుడు మహారాష్ట్ర నుంచి లారీల్లో ఉల్లిని తీసుకురావాలంటే కిలో ఉల్లి తరలింపునకు నాలుగైదు రూపాయాలు ఖర్చువుతుంది.అక్కడ మార్కెట్‌లో ఇప్పుడు రూ.30కి పైగా ధర పలుకుతొంది. అంటే కొనుగోలు , రవాణా చార్జీలు కలపుకుంటే రూ.35 కు పైనే అవుతుంది. మధ్యవర్తులు, ఎవ్యాపారుల వాటా పోయి వినియోగదారుడి సంచిలో కిలో ఉల్లి చేరేసరికి ధర తడిసి మెపెడువుతోంది. ఇక ఉల్లి ధర ఎప్పుడు పెరుగుతొందన్న వాసన వచ్చినా బ్లాక్ మార్కెటింగ్‌ను అదుపు చేయడం సాధ్యంకాదు. ధరల పెరుగుదలను అంచనా వేసే వ్యాపారులు ఉల్లిని భారీగా గోడౌన్స్‌లో స్టాక్ చేస్తున్నారు. ధర రూ.50దాటిన తర్వాత మార్కెట్లోకి కొద్దికొద్దిగా వదిలి ఒక్కసారిగా కోట్లు వెనకేసుకుంటున్నారు. బ్లాక్ మార్కేట్ బెడద లేకపోతే రోజుల వ్యవధిలో దరలు ఇంత స్థాయిలో పెరిగి పోవు. కత్రిమ కొరత సృష్టించడం ద్వారా మార్కెట్‌లను బెంబేలెత్తించి ఎప్పుడో పెరగాల్సిన ధరను వెంటనే పెంచేస్తున్నారు. మార్కేట్ బ్రోకర్లు, బ్లాక్ మార్కేటింగ్‌ను నియంత్రిస్తే ధరలను అదుపుచేయడం సాధ్యమవుతుందన్న అభిప్రాయాలు వ్యక్త మవుతున్నా ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు.

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె విజయవంతం



కాకినాడ, సూర్య ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోల కోట్ల రూపాయలలో పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల వద్ద పేరుకుపోయిన రాని బాకీలను వసూలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థను ధ్వంసం చేసి, రకరకాల పేర్లతో ప్రైవేటీకరణ వైపు అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ దేశంలోని పది లక్షల మంది బ్యాంకు ఉద్యోగులకు, అధికారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 'యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' పిలుపు మేరకు మంగళవారం జరిగిన బ్యాంక్ ఉద్యోగుల సమ్మె దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని సుమారు ఆరువందల బ్యాంక్ బ్రాంచీలలో పనిచేస్తున్న ఉద్యోగులు, మేనేజర్ నుండి స్వీపర్ వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ, రాజమండ్రి, అమలాపురం తదితర ప్రాంతాల్లో బ్యాంక్ ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కాకినాడలో మెయిన్‌రోడ్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి వద్ద జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సుమారు 500కి పైగా బ్యాంక్ ఉద్యోగులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగిన ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీంతో జిల్లాలో ఉన్న బ్యాంకులు అన్నీ మూతపడ్డాయి. ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ నిరసన ప్రదర్శనను ఉద్దేశించి యుఎఫ్‌బియు కన్వీనర్ కె.ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల భారతదేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలిపోతుందని, దానివల్ల దళిత, వెనుకబడిన, కార్మిక, కర్షక వర్గాలకు ఎంతో హాని జరుగుతుందని, పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు చెల్లించవలసిన రెండు లోల నలభై వేల కోట్ల రూపాయలు రాని బాకీలను వెంటనే వసూలు చేయాలని, వారిని నేరస్తులుగా ప్రకటించాలని, అలాగే బ్యాంక్ ఉద్యోగుల వివిధ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరాఆరు. ఈ నిరసన ప్రదర్శనకు యుఎఫ్‌బియు నాయకులు త్రిమూర్తులు, రాజేంద్ర, శ్రీనివాసరావు, వివిఎస్ ఎన్.మూర్తి, నరసింగరావు, పాండురంగారావు, శ్యామ్‌కుమార్, మురళీకృష్ణ, దుర్గాప్రసాద్, అరుణ, నరసింహమూర్తి తదితరులు నాయకత్వం వహించారు.

ఆంధ్రకేసరికి విజయవాడలో సీయం చంద్రబాబు నివాళి



(అమరావతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి): తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్ష కలిగించిన నేతల్లో టంగుటూరి ప్రకాశం పంతులు గారు అగ్ర భాగాన ఉంటారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. తెలుగువారి ఐక్యతకు అవిరళ కృషి చేశారని, ఒక్క భారతీయుడూ లేని సైమన్ కమిషన్‌ను 'గోబ్యాక్' అంటూ రణ గర్జన విన్పించారని, ఆ సమయంలో ప్రాణాలకు తెగించి చూపించిన ధైర్యసాహసాలతో తెలుగువారు ఆయన్ని ఆంధ్రకేసరిగా గౌరవించారని కొనియాడారు. గాంధీజీ పిలువు అందుకుని మన రాష్ట్రంలో ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వ హించారన్నారు. ప్రజలను ప్రేమించని వాడు దేశభక్తుడు కాదన్న ప్రకాశం పంతులు అకళంక దేశభక్తుడని అన్నారు. దేశ శ్రేయస్సు కోసం తన సంపదను, ఎంతో ఆదాయం తెచ్చిపెడుతున్న న్యాయవాద వత్తిని ప్రకాశం పంతులు గారు త్యజించారని, ఆఖరి శ్వాస దాకా నిస్వార్ధంతో జీవించారని కొనియాడారు. చిన్న వయసులో రాజమహేంద్రవరం పురపాలక సంఘానికి అధ్యక్షులుగా పనిచేశారని, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడేళ్లు జైలుశిక్ష అనుభవించారని గుర్తుచేశారు. రాజ్యాంగం ప్రకారం భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయవచ్చుని, తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం యెందుకు ఇవ్వరని నెహ్రూనే నిలదీశారన్నారు. ఆంధ్రకేసరి ప్రవేశపెట్టిన ఫిర్కా అభివద్ధి పథకం పంచాయితీరాజ్ వ్యవస్థకు నాంది పలికిందని చెబుతూ, జమిందారీ వ్యవస్థ నిర్మూలనకు ఎంతగానో కషి చేసి విజయం సాధించారని కొనియాడారు.

ఆంధ్రుల ముద్దుబిడ్డ ప్రకాశం పంతులుగారికి జన్మస్థలంలో రేవు ఘన నివాళి...

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి విగ్రహావిష్కరణ ఆయన జన్మస్థలం ప్రకాశంజిల్లా వినోదరాయునిపాలెంలో బుధవారం జరగనున్నది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలో మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లాకు చెందిన రాజకీయ, అధికార ప్రముఖులు పాల్గొంటున్నారు. ప్రకాశం పంతులు గారు పుట్టిన నేలపై రూ.కోటి వ్యయంతో సిమెంట్ కాంక్రీట్ రహదారులు, రూ. 10 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మాణం, పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌కు శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయి. జిల్లా కేంద్రం ఒంగోలులోని ప్రకాశం భవనంలో డాక్టర్ పరకాల ప్రభాకర్ ఆంధ్రకేసరికి నివాళి అర్పిస్తారు. కర్నూలు రాజధానిగా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడినవ్పుడు మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన టంగుటూరి ప్రకాశం పంతులు గారి స్ఫూర్తితో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి మూడేళ్లుగా రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నారు.

ఎసిబికి పట్టుబడిన నిడదవోలు ఆర్టీసి డిపో మేనేజర్

నిడదవోలు, మేజర్‌న్యూస్ : పశ్చిమగోదావరిజిల్లా నిడదవోలు ఎపియస్‌ఆర్టీసి డిపో మేనేజర్ జియల్‌వి సుబ్బారావు రూ. 5000 రూపాయలు లంచం తీసుకుంటూ మంగళవారం మధ్యాహ్నం ఎసిబి అధికారులకు పట్టుపడ్డారు. వివరాలలోకి వెళితే జియల్‌వి సుబ్బారావు గత 3 సంవత్సరములుగా నిడదవోలు ఆర్టీసి డిపో మేనేజరుగా పనిచేస్తున్నారు. స్థానిక డిపోలో పారిశుద్ధ్య విభాగంలో చైతన్య జ్యోతి అనే సంస్థ పేరుతో అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌గా సేవలందిస్తున్న కైతే రామకృష్ణారావుకు జూన్, జూలై నెలలకు సంబంధించి జీతాల నిమిత్తం బిల్లులపై డిపో మేనేజరు సంతకాలు చేయడానికి రూ. 5000 రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో రామకృష్ణారావు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు రామకృష్ణారావు మంగళవారం మధ్యాహ్నం రూ. 5000 రూపాయలు డిపో మేనేజర్ సుబ్బారావుకు అందించగా అక్కడే మాటువేసి ఉన్న ఎసిబి అధికారులు మేనేజరు సుబ్బారావును వలపన్ని పట్టుకున్నారు. లంచం తీసుకోవడం రుజువుకావడంతో ఎసిబి అధికారులు డిపో మేనేజరు సుబ్బారావును అదుపులోకి తీసుకొని విచారించారు.

అనంతరం సుబ్బారావు ఇంటిలో కూడా సోదాలు నిర్వహించి కొన్ని పత్రాలను స్వాధీనంచేసుకున్నట్లు ఎసిబి డియస్పీ వై గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా డియస్పీ గోపాలకృష్ణ విలేఖర్లతో మాట్లాడుతూ తగిన విచారణజరిపి బుధవారం ఉదయం విజయవాడ ఎసిబి కోర్టులో డిపో మేనేజరు సుబ్బారావును హాజరుపరుస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సిఐ యుజె విల్సన్ మరియు శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



వారంతంలో 'ఆనంద లహరి'

విజయవాడలో రూ.10 కోట్లతో కళాభవన్



అమరావతి, ఆగస్టు 22 : రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ఆనంద లహరి పేరుతో వారాంతపు వినోద కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రొఫెషనల్ ఆర్టిస్టులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులతో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, పోటీల నిర్వహణతో పాటు అక్కడే హస్తకళల ప్రదర్శనలు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుచేస్తారు. ప్రతి వారాంతంలో 4 గంటల పాటు ఈ కార్యక్రమాలు ఉంటాయి. మద్యం, మత్తు పదార్థాలు ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలియజేసి వాటి బారీన పడకుండా ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం వంటి థీమ్‌లతో వారాంతపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ప్రతి వారాంతంలో ఆనంద లహరి కార్యక్రమాలు నిర్వహించాలన్న సాంస్కృతిక శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఆమోదించారు. సాంస్కృతిక శాఖ అధికారులతో మంగళవారం సాయంత్రం ఆయన వివిధ అంశాలపై చర్చించారు. బడికి వెళ్లి చదువుకోవడం, స్త్రీ శక్తి, బలవంతపు వివాహాలను అరికట్టడం, ఆడ బిడ్డల సంరక్షణ, వరకట్న నియంత్రణ, ఆడపిల్లలకు విద్యనేర్పించాల్సిన ఆవశ్యకత, కులాలకు అతీతంగా జీవించడం వంటి సామాజిక అంశాలతో కళా, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. థియేటర్, డ్రామా, స్టేజ్ ప్రదర్శనలు, కవి సమ్మేళనాలు, రచయితలతో సదస్సులు, కవితాగోష్ఠులు, సంగీత కార్యక్రమాలు ఉంటాయి. విజువల్ ఆర్ట్స్, పెయింటింగ్, చిత్రలేఖనం, శిల్ప నిర్మాణం, సంగీతం, వక్తృత్వం, డిబేట్ వంటి పోటీలు నిర్వహిస్తారు. స్థానిక పాలనా సంస్థల సహకారంతో విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులకు తగిన తర్ఫీదునిచ్చి వారితో ప్రదర్శనలు ఏర్పాటుచేస్తారు. పార్ట్‌టైమ్ ప్రాతిపదికన శిక్షకులను నియమిస్తారు.

స్థానిక సంస్థల సహకారంతో హస్తకళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రాచుర్యం పొందిన స్థానిక రుచులు, తినుబండారాలతో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఈ మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుంది. జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు అందిస్తుంది. దిగువ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణను నోడల్ అధికారి స్థానిక సంస్థల పాలనాధికారితో కలిసి పర్యవేక్షిస్తారు. ఆదాయ వ్యయాల బాధ్యతలను స్థానిక పాలన సంస్థలకే అప్పగించారు.

ప్రజలలో ఉన్న సృజనను వెలికితీసేలా ఆనంద లహరి కార్యక్రమాలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు. ప్రజలలో నైతికతను పెంచి విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని అన్నారు. ప్రతిభను కేవలం ఒక అభిరుచిగా ప్రోత్సహించడమే కాకుండా ప్రజలలో అంతర్గత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కార్యక్రమాలు ఒక వేదికగా ఉపయోగపడతాయని చెప్పారు. సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగ వివక్ష, మత్తు పదార్థాలు, కుల వివక్షల్లాంటివి రూపుమాపడానికి ఇవి తప్పకుండా దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

తరచూ ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించి ప్రజలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గల రుచులను అందుబాటులో ఉంచాలన్నారు. 30 రకాల సంప్రదాయ ఆంధ్ర రుచులను తొలుత ఫుడ్ ఫెస్టివల్స్‌లో ఉంచుతామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. వచ్చేనెలలో వెలగపూడి సచివాలయంలో భారీఎత్తున ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు.

విజయవాడ సత్యనారాయణపురంలో కళాభవన్ నెలకొల్పాలన్న సాంస్కృతిక శాఖ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. కళాభవన్ పేరిట ఏర్పాటు చేసే సాంస్కృతిక భవనానికి ఇప్పటికే స్థలాన్ని గుర్తించారు. ఈ ప్రాజెక్టు విలువ రూ.10 కోట్లు అని అంచనా వేశారు.

వెలుగు చూడని 'డి.ఎస్.సి98'

విజయవాడ, సూర్య బ్యూరో : దశాబ్దాల నిరీక్షణ ఫలిస్తుందని, వెలుగు చూడని తమ జీవితాలలో వెలుగు నింపటానికే సమయం ఆసన్నమైందని ఆనందపడిన డి.ఎస్.సి98 క్వాలీఫైడ్స్ ఆశలపై విద్యాశాఖాధికారుల కనికరం కరువైంది. విద్యాశాఖ ఉన్నతాధికారి ఆదేశాలను సైతం శాఖాధికారులు తుంగలోకి తొక్కడం గమనార్హం. ఉన్నతాధికారి తీసుకున్న నిర్ణయం వారిని ఊరట కలిగించినా, శాఖాధికారుల నిర్లక్ష్యంతో గడుస్తున్న కాలం వారి ఆశలు తిరిగి మరో అగాధం లోకి నెట్టేస్తున్నాయి. డి.ఎస్.సి98 క్వాలీఫైడ్ల సమస్యపై వెంటనే స్పందించాలని అత్యున్నత ధర్మాసనం తెలంగాణా ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరి తమ పరిస్థితి ఏమిటని ఎపి డిఎస్‌సి98 క్వాలీఫైడ్లు ఆందోళనకు గురి అవుతున్నారు. సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో డి.ఎస్.సి98లో అర్హత పొందినా (ప్రభుత్వ ఉద్యోగాలు) తాము ఉద్యోగాలులేని (ప్రభుత్వ పరీక్షలో) అర్హత పొందిన ఉపాధ్యాయులుగా వున్న వారు అప్పటి ప్రభుత్వాలకి సమస్య పరిష్కరించమని కోరారు. సమస్య పరిష్కరింపబడకపోవడంతో కరీంనగర్ జిల్లాకు చెందిన గోవు మహేందర్‌రెడ్డితోపాటు మరో ఐదుగురు సమస్యను ప్రభుత్వం పట్టించుకోవడంలేదంటూ, డి.ఎస్.సి98లో అర్హత సాధించి ఉద్యోగాలు లేని నిరుద్యోగులుగా వున్నామని, సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అందరి తరవున 2013 సంవత్సరంలో అత్యున్నత న్యాయస్థానాన్ని (సుప్రీంకోర్టు) ఆశ్రయించారు. 2014 సంవత్సరంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలుగా విడిపోయింది. అలాగే డి.ఎస్.సి98 క్వాలీఫైడ్లు కూడా తెలంగాణా డి.ఎస్.సి98 క్వాలీఫైడ్లుగాను, ఎపి డి.ఎస్.సి98 క్వాలీఫైడ్లుగా విడిపోవటం జరిగింది. ఈ విషయమై అత్యున్నత న్యాయస్థానంలో దాఖలైన పిటీషన్ (3228/2013) ద్వారా కేసు విచారణ జరిపి 2013, ఆగస్టు 30వ తేదీన డి.ఎస్.సి98 క్వాలీఫైడ్లపై ఆరు వారాల్లోగా నివేదికను ఇవ్వాలని (పిటీషనర్ తెలంగాణా వారు కావడంతో) తెలంగాణా ముఖ్య కార్యదర్శికి సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చింది.

ఇదంతా ఒకప్పటి మాట: ఇది ఒకప్పటి మాట. ఎపి ప్రభుత్వం ఈ విషయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖ కమీషనర్ గడిచిన విద్యా సంవత్సరం చివరలో ఆదేశాలిచ్చి, 2017 మే 15లోగా సంబంధిత సమాచారాన్ని అందించాలని ఆదేశాలిచ్చినా ఇప్పటికీ జిల్లా విద్యాశాఖాధికారులు సమాచారం సేకరించడంలోనే వున్నారంటే రాష్ట్ర విద్యాశాఖ ఎంత వెనుకబడి వుందో చెప్పకనే అర్థం అవుతుంది.

అయితే వయస్సు పైబడుతున్న డి.ఎస్.సి98 క్వాలీఫైడ్లు మ్రాం తమ ఆశలపై నీళ్ళు చల్లవద్దని విద్యాశాఖ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- నిధులకు ఎలాంటి కొరత లేదు
- జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న

తిరుపతి : నిధులకు ఎలాంటి కొరత లేదని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న రుయా ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. మంగళవారం శ్రీ వేంకటేశ్వర రామనారాయణ ప్రభుత్వ రుయా ఆసుపత్రి నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ హోదాలో వైద్యాధికారులతో సమీక్షించారు. అవసరమైన పనులకు అనుమతులు మంజూరు చేశారు. ప్రధానంగా సిసి కెమెరా ఏర్పాట్లు, లేబర్ రూము, ఆసుపత్రికి అవసరమైన డ్రగ్స్, ఆహార సరఫరా, సెక్యూరిటి ఏర్పాట్లు, సాఫ్ట్‌వేర్ ఏర్పాటు, 24 గంటలపాటు ల్యాబ్ సదుపాయం తదితర వాటికి టెండర్లు పిలిచి సత్వరమే వినియోగంలోకి తీసుకురావాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధానాయక్‌ను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు పచ్చదనంతో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మౌలిక వసతుల కొరకు రూ.4 కోట్లు మంజూరుకు స్మూత్రప్రాయంగా అంగీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. సమీక్షా సమావేశంలో అనస్థీషియా డిపార్టుమెంట్ నందు 3 ఎక్స్‌రే మిషన్‌లను కొనుగోలు చేయడానికి ఈ సమీక్షా సమావేశంలో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, అదే విధంగా నర్సింగ్ స్టాఫ్‌కు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడానికి సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని చెప్పారు.



ఎముకల విభాగం నందు అదనంగా వెంటిలేటర్స్, ఆర్థోపెడిక్ వార్డు నందు ఎసి అమర్చుటకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సైక్రియాటిక్ డిపార్టుమెంట్ నందు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవల ద్వారా నిరుపేదలకు విస్తృతంగా నాణ్యమైన వైద్యసేవలు అందించాల్సి ఉందని వైద్యాధికారులను హెచ్చరించారు. బయోమెట్రిక్ సర్వీస్, సిసి కెమెరాలకు త్వరలో టెండర్ పనులు పిలిచి పనులు వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. మీరు అడిగిన మౌలిక వసతులన్నీ కల్పించుచున్నానని ప్రభుత్వ రుయా ఆసుపత్రి, మెటర్నటి ఆసుపత్రుల సేవలపై నిరుపేద రోగులకు నమ్మకాన్ని పెంచండని ఆయన వైద్యసిబ్బందిని హెచ్చరించారు.

ఈ సమీక్షా సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వి.రమణయ్య, సిఎస్‌ఆర్ ఎండి డాక్టర్ గీతాంజలి, డిఆర్‌ఎంఓ డాక్టర్ మునిరత్నం, ఎస్ఆర్‌ఎంఓ డాక్టర్ శ్రీహరి, హెచ్‌ఓడిలు డాక్టర్ ఆర్.రమేష్, డాక్టర్ ఓ.రమేష్, డాక్టర్ మర్కండేయశర్మ, డాక్టర్ జి.వి.ప్రకాష్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ శివకుమార్, డాక్టర్ పెంచలయ్య, ఎపిహెచ్‌ఎంఐడిసి ఇఇ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మేరునగ ధీరుడు: ఆంధ్రకేసరి!

అకుంఠిత దేశ భక్తుడు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు. నిస్వార్థ ప్రజా సేవకుడు. సుప్రశిద్ధ న్యాయవాది. మేరునధీరుడు...దయార్థ్ర హృదయుడు. తల లక్షలాది ఆస్తిని దేశానికి అర్పించిన త్యాగశీలి. నవ్యాంధ్ర నిర్మాత. పరిపాలనాధ్యక్షుడు, ఏ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రధాన మంత్రి, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి ' ఆంధ్రకేసరి' ప్రకాశం పంతులు. ఆయన వ్యక్తి కాదు నమ్మోహనశక్తి.. ఆయన గంభీరమైన వ్యక్తిత్వం. నడకలో రాజఠీవి.. ప్రసంగంలో సింహగర్జన ప్రజలను విశేషంగా ఆకర్షించేవి. ఆయన 'మూర్తీభవించిన ఆంధ్రత్వం' అని ఆంధ్రులు గర్వించే వారు. ప్రకాశం పంతులు పదవిలో ఉన్నా... లేకున్నా ఆయన బహిరంగ సభలకు పల్లె ప్రజలు సైతం తండోపతండాలుగా తరలివచ్చేవారు. ఆయన గంభీరోపన్యాసాలకు ఉత్తేజితులయ్యేవారు. ఆయన దేశాలను శిరసావహించే వారు. ప్రకాశం పంతులు చాలా సన్నిహింతగా ఉండే వారు. వాళ్ల సమస్యలను అవగాహన చేసుకునే వారు. పరిష్కారానికి ప్రయత్నించేవారు. అందుకే ఆయన ప్రజా నాయకుడయ్యారు. ' ప్రజలే ప్రకాశం-ప్రకాశమే ప్రజలు' అని పించుకున్నారు.




సూర్య ప్రతినిధి, ఒంగోలు : ఆంధ్రుల అభిమాన నాయకుడే కాదు... దక్షిణ భారత నాయకులలో అగ్రగణ్యుడు. భారతదేశ అగ్రశ్రేణి నాయకులలో ఆయన ఒకరు. ఆయన కటిక దారిద్ర్యం నుంచి స్వశక్తితో స్వయం కృషితో అగ్రనాయకుడుగా ఎదగడం అద్భుతం. ప్రకాశం పంతులు ఒంగోలు రూరల్ మండలంలోని వల్లూరు గ్రామంలో 1875వ సంవత్సరంలో గోపాల కృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు మూడో సంతానంగా జన్మించారు. ఆయనకి ముగ్గురు అక్కచెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు మొత్తం ఆరుగురు సంతానం. వీరి పూర్వీకులది టంగుటూరు గ్రామం. అదే వారి ఇంటి పేరైంది. మొదట వీరిది సంపన్న కుటుంబమే. క్రమేపి వీరి ఆస్థి హరించుకుపోయింది. దారిద్ర్యం దాపురించింది. వీరి తండ్రి కొంత కాలం వ్యవసాయం చేశారు. ఆ తరువాత వెంకటగిరి సంస్థానంలో ఎనిమిది రూపాయల జీతానికి ఉద్యోగం చేశారు. పగలు ఆయన ఆకతాయిలా తిరిగినా రాత్రి ళ్లు శ్రద్ధగా చదువుకునేవారు. ఒంగోలులో ఇమ్మానేని హనుమంతరావు నాయుడు అనే ఉపాధ్యాయుడు ఉండే వారు. ఆయన గొప్ప పండితుడు. ఉదార హృదయుడు. ఆయన ప్రకాశం పంతులుని వాత్సల్యంతో చూసే వారు. నాయుడు ఒంగోలు నుంచి రాజమండ్రి బదిలీ అయ్యింది. ప్రకాశం పంతులు ఆయన్ని చూసేందుకు రాజమండ్రి వెళ్లారు. నాయుడు ఆయన్ని అక్కడే ఉంచేశాడు. మెట్రిక్ చదువుతుండగా ఆయనకి పెద్దక్క కుమార్తె హనుమాయమ్మతో వివాహం జరిగింది. ఆ తరువాత ఆయన మద్రాసులో చదివి సెకండ్ గ్రేడ్ ప్లీడరు పట్టా పుచ్చుకుని రాజమండ్రి తిరిగి వచ్చారు. ప్లీడరుగా పేరు, డబ్బు బాగా గడించారు. 1896లో ఆయన మున్సిపల్ రాజకీయాలలో ప్రవేశించారు. 1901లో రాజమండ్రి మున్సిపల్ ఛైర్మన్ అయ్యారు. ప్రకాశం ఓ కేసు సందర్భంగా మద్రాసు హైకోర్టుకు వెళ్లారు. అక్కడ ఆయన వాదన పటిమ, ధైర్యసాహసాలు చూసి డాక్టర్ స్వామినాధన్ ఆయన్ని ఇంగ్లాడ్ వెళ్లి బారిస్టర్ పరీక్షకు చదవమని సలహా ఇచ్చారు. అక్కడ బార్-ఎట్ -లా చదవుతూ.. యూరప్‌లో ముఖ్య పట్టణాలు సందర్శిం చారు. అక్కడ ప్రగతిని చూసి ఆశ్చర్యపోయారు. ఎప్పటికైనా తన భారతదేశం అంతటి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఆంధ్రలో తొలి బారిష్టర్ పట్టా పుచ్చుకున్న గౌరవం ప్రకాశం గారికే దక్కింది. 1907లో ఆయన రాజమండ్రి నుంచి మద్రాసుకు మకాం మార్చారు. అక్కడ బారిస్టరుగా పేరు ప్రతిష్టలు, పుష్కలంగా ధనము గడించారు. 'లా టైమ్స్' పత్రికకు సంపాదకులై జడ్జిల ప్రవర్తనపై నిర్భయంగా సంపాదకీయం రాశారు. 1907 నుంచి 1921 వరకు 14 ఏళ్లలో బారిస్టర్‌గా ఆయన లక్షలాది ఆస్థిపాస్తులు సంపాదించారు. ఆయనకి మద్రాసు, ఊటీ, రాజమండ్రి, ఒంగోలు , వినోదరాయునిపాలెంలలో మొత్తం అయిదు మేడలుండేవి. కొన్ని లక్షల నగదు బ్యాంకులో ఉండేది. మహాత్ముడి ఆదేశా నుసారం నెలకు 20వేలు రాబడి వచ్చే బారిస్టర్ వృత్తిని త్యజించారు. త్వరలో వరించబోయే జడ్జి పదవిని సైతం ఆయన కాలదన్నారు. కాంగ్రెస్ ఉద్యమంలోకి దుమికారు. సొంత పత్రిక లేనిదే, ఏ మహోద్యమం విజయవంతం కాదని 'స్వరాజ్య' అనే ఆంగ్ల దినపత్రికను ప్రారంభి ంచా రు. 1921లో తొలి పత్రిక విడుదలైంది. గాంధీజీతో సహా యావదర్భరత ప్రజల దృష్టిని ఆ పత్రిక ఆకర్షిం చింది. ఆంగ్ల పాలకులకు సింహ స్వప్నమైంది.

ఆయన ధైర్యసాహసాలకు ఒక మచ్చుతునక

సైమన్ కమీషన్ బహిష్కరించుకుని కాంగ్రెస్ ఆదేశించింది. 1928 ఫిబ్రవరి 3న మద్రాసు హైకోర్టు వద్ద కమీషన్‌ను జనసమూహం ప్రతిఘటించింది. 'సైమన్ గోబ్యాక్' అనే నినాదంతో దిక్కులు పిక్కటిల్లాయి. అంతలో పోలీసు, సైనికులు అక్కడికి వచ్చారు. జనాన్ని చెదరిపోమన్నారు. ఒకరూ కదల్లేదు. పోలీసులు తుపాకులు కాల్చగా పార్థసారధి అనే యువకుడు నేలకొరిగాడు. ప్రకాశం పంతులు పరుగున వచ్చారు. రుద్రరూపం దాల్చారు. 'ఈ శవం నాది, మీలో ఎవరికైనా దమ్ములుంటే నా గుండెలపై కాల్చండిరా' అని ఛాతి చూపి గర్జించారు. పోలీసులు చల్లగా అక్కడి నుంచి జారుకున్నారు. ప్రకాశం పంతులు మృతవీరుని వద్దకు వెళ్లి కన్నీరు కార్చారు. జోహార్లు అర్పించారు. 'ఆంధ్రకేసరి జై' అంటూ జనం నినాదాలు చేశారు. ఆంధ్ర కేసరి బిరుదు ఆయనకి సార్ధకమైంది. 1940 సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టు అయ్యారు. ఆ తరువాత 1942 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయి 1945లో విడుదల అయ్యారు. ఆయన జైలులో ఉండగా భగవద్గీతకు వ్యాఖ్యానం, ఉపనిషత్తులకు ప్రతి పదార్థ తాత్పర్యాలు, యోగ సూత్రాలు, 'నా జీవిత యాత్ర' అనే స్వీయ చరిత్ర రచించారు. 1945లో ప్రకాశం పంతులు ప్రజలకిచ్చిన డబ్బును సొంతానికి వాడుకున్నారు. ఆయన ప్రత్యర్థులు గాంధీజీకి ఫిర్యాదు చేశారు. గాంధీజి ఆ విషయం ప్రకాశం పంతులని అడిగారు. కాంగ్రెస్‌లోని ముఠా తత్వాలకు నొచ్చుకుని ప్రకాశం పంతులు ఆ సంస్థ నుంచి బయటకు వచ్చారు. ఆచార్యకృపాలానీ, ఎసి ఘోష్ , రఫీ అహ్మద్ కిద్వాయ్, ఆచార్య రంగా లాంటి ప్రముఖ నాయకలతో కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీని స్థాపించారు. ఆ తరువాత కొంత కాలనీకి ఆ పార్టీని , సోషలిస్టు పార్టీలో విలీనం చేసి ప్రజా సోషలిస్టు పార్టీగా రూపొందించారు. 1952 డిసెంబర్ 16న అమరజీవి పొట్టి శ్రీరాములు పూర్ణాహుతితో నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అంగీకరించారు. కర్నూల్ పట్టణం రాష్ట్ర రాజధానిగా నిర్ణయించబడింది. కొత్తగా ఏర్పడే ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ఉండాలని నాయకులందరూ సూచించారు. కాంగ్రెస్ అగ్రనాయకుల కోరికపై ప్రకాశం పంతులు ప్రజా సోషలిస్టు పార్టీని వదిలి పెట్టి కాంగ్రెస్‌లో చేరారు. 1953 అక్టోబర్ 1న ప్రకాశం పంతులు నాయకత్వంలో కర్నూలు రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడింది. రాష్ట్ర అవతరణ మహోత్సవంలో భారత ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ ..'ప్రకాశం పంతులు ప్రభుత్వం తనికి కావాలని కోరలేదు. ప్రభుత్వమే ఆయనని కోరింది ఆయన ఏమి చేసినా, ఏమి ఆలోచించినా ఆంధ్రుల అభ్యున్నతి కోసమే, అటువంటి నాయకోత్తముడు లభించడం ఆంధ్రుల అదృష్టం, ఆయన నిజంగా 'ఆంధ్రకేసరి' సింహానికున్నంత గొప్ప సహనం ఆయనకి ఉంది. ఆయన అచంచలమైన దేశ భక్తి గల యోధాగ్రేసరుడు" అని అన్నారు. ఆయన పాలనా కాలంలో శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం తిరుపతిలో నెలకొల్పడం, విజయవాడ వద్ద కృష్ణాబ్యారేజి నిర్మాణానికి శంకుస్థాపన, గుంటూరులో హైకోర్టు ఏర్పరచడం, నాగార్జున సాగర్ ప్రాజె క్టు, మరో 20 చిన్న ప్రాజెక్టులు ప్రథమ పంచ వర్ష ప్రణాళికలో చేర్పించడం జరిగింది. 1954లో ప్రకాశం పంతులు మద్యపాన నిషేధ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా ఒక్క ఓటు తేడాతో ఆ బిల్లు ఆగిపోయింది. పంతులు గారి ప్రభుత్వం పడిపోయింది. 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరణ మహోత్సవాన్ని పంతులు కన్నుల పండుగగా తిలకించారు. తన చిరకాల వాంఛ నెరవేరి నందుకు అభినందించారు. అపూర్వ పురుషుడు.. పూర్ఫ పురుషుడు 1957లో తన 82వ ఏట తనువు చాలించారు. లక్ష లాది మంది ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రభుత్వం వీరోచిత రాజ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు జరిపింది. బుద్ధ భగవానుడు, ఛత్రపతి శివాజీ, మహారాణా ప్రతాప్, అబ్రహాం లింకన్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయ గుణ సంపన్నుడు ఆంధ్రుడుగా జన్మించడమే ఆంధ్రుల భాగ్య విశేషం గర్వకారణం.


కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో

తెదేపా జెండా రెపరెపలాడాలి



విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు దేశం పార్టీ కాకినాడ కార్పోరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలోనూ గెలిచి తీరాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. కాకినాడ ఎన్నికలపై మంగళవారం ఉదయం పార్టీ నేతలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల అభివద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. భాజపాకు కేటాయించిన డివిజన్లలోనూ గెలుపునకు కషి చేయాలని సూచించారు. నేతలు అతివిశ్వాసంతో ఉండొద్దని, గెలుస్తామనుకోవడం వేరు గెలవడం వేరని వ్యాఖ్యానించారు. సామాజిక పరంగా అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, ఏ ఒక్కరికీ అన్యాయం జరగొద్దన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత శ్రేణులపైనే ఉందన్నారు. అనంతరం మంత్రి యనమల రామకష్ణుడు మాట్లాడుతూ కాకినాడలో గెలుపునకు అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటున్నట్లు చంద్రబాబుకు తెలిపారు. తెదేపా గెలుపు కోసం స్థానిక బందాలు విశేషంగా కషి చేస్తున్నాయని వివరించారు.

ఉప ఎన్నిక పోలింగ్‌కు నంద్యాలలో భద్రత కట్టుదిట్టం



విజయవాడ, సూర్య బ్యూరో : ఉప ఎన్నిక పోలింగ్‌కు నంద్యాల నియోజకవర్గం సర్వం సిద్ధమైంది. బుధవారం జరిగే పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొత్తం 255 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 74 సమస్యాత్మక, 141 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన ఎన్నికల అధికారులు కేంద్ర బలగాలను రంగంలోకి దించి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఓటర్లందరికీ స్లిప్‌లను అందజేశారు. ఈ సందరేంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పోలింగ్ ఏర్పాట్లతో పాటు ఈవీఎంలను కూడా స్వయంగా పరిశీలించారు.

జగన్ నంద్యాలలో మకాం వేసి అన్ని కులాలను, వర్గాలను రెచ్చగొట్టారు



(గుంటూరు నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి):జగన్ 15 రోజుల పాటు నంద్యాల లో మకాం వేసి అన్ని కులాలను, వర్గాలను రెచ్చగోట్టారని సాంఘీక, గిరిజన సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఇవాళ , రేపు వైసిపి అల్లర్లు సష్టించే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తన తండ్రి హయాంలో దోచుకున్న ప్రజల సొమ్ము ను జగన్ విచ్చలవిడిగా నంద్యాల ఎన్నికలలో ఖర్చుపెడుతున్నాడన్నారు. ఎన్నికల కమిషనర్ తీరు సరిగా లేదన్నారు. భన్వర్ లాల్ వైసిపి పక్షపాతిగా వ్యవహరిస్తున్నట్లుగా ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు 2019 కి ఎలక్షన్ కి దిక్కుసుచి అన్నారు. ఏది ఏమైనా కూడా చివరకు నంద్యాలలో గెలువు టిడిపిదేనన్నారు.


వన్‌టైం కన్వర్షన్ చార్జీల వసూళ్లు ముమ్మరం

రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమమిషనర్ అనిల్ చంద్ర పునేత



కాకినాడ, సూర్య ప్రతినిధి : మీ సేవా దర ఖాస్తుల పరిష్కారం, నీటి తీరువా, వన్‌టైం కన్వర్షన్ చార్జీల వసూళ్లను ముమ్మరం చేయాలని రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమమిషనర్ అనిల్ చంద్ర పునేత రెవె న్యూ అధికారులను కోరారు. మంగళ వారం ఉదయం రాష్ట్ర భూపరిపాలన ముఖ్య కమిషనర్ అనిల్ చంద్ర పునేత జాయింట్ కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ రెవెన్యూ అంశాల లక్ష్య సాధన ప్రగతిని సమీక్షించారు. ఇందులో భాగంగా కౌలు రైతులకు రుణ అర్హత కార్డుల జారీ, విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం కింద ధృవపత్రాల సత్వర జారీ, రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల రికార్డుల ఇంటిగ్రేషన్ అప్‌డేషన్, ఈ-క్రాప్ బుకింగ్, ఎఫ్‌ఎంబి డిజిటలైజేషన్, అక్రమాల రెగ్యులైజేషన్, విఆర్‌ఓల నుండి డిప్యూటీ తహశీల్దార్ వరకూ సీనియారిటీ జాబితాల క్రోడీకరణ తదితర అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున పాల్గొని ఆయా సమీక్షాంశాల సాధనలో జిల్లా ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నందిని సలారియా, డిఆర్ఓ ఎం.జితేంద్ర, సర్వే ల్యాండ్ లాండ్ రికార్డ్స్ ఎడి నూతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

27న ఆత్కూరు స్వర్ణభారతి ట్రస్ట్‌లో మెడికల్ క్యాంపు ప్రారంభం



విజయవాడ, సూర్య బ్యూరో : ఈనెల 27 వ తేది ఆదివారం ఉదయం భారత ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్యానాయుడు స్వర్ణ భారత్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించనున్న దష్ట్యా మంగళవారం జిల్లా కలెక్టరు బి.లక్ష్మీకాంతం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఉంగుటూరు మండలం ఆత్కూరులో ఆదివారం ఉదయం 9.30 నుండి10.30 వరకు ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యానాయుడు మెడికల్ క్యాంపు ప్రారంబించనున్నారన్నారు. స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆడిటోరియంలో తగిన విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేయాలని, ప్రధాన వేదికపై ప్రోటోకాల్ నిబందనల ప్రకారం వి.ఐ.పి ల సిట్టింగ్ వుండాలన్నారు. మెడికల్ క్యాంపుకు హాజరుఅయ్యే వారికి అసరమైన తాగునీటిని సిద్ధం చేయాలని ట్రస్ట్ నిర్వహకులతో చర్చించారు. సుమారు 1200మంది హాజరుకానున్న దష్ట్యా తగిన విధంగా ఏర్పాట్లు వుండాలని కలెక్టరు ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని పంచాయితీ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్‌కు ఎటువంటి ఆంతరాయం లేకుండా చూడాలన్నారు పర్యటనలో జె.సి-2 మార్కండేయులు, నూజివీడు ఆర్.డి.వో., సి.హెచ్ రంగయ్యలు తాహశిల్దారు ముత్యాలశ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.





ధీర
VOICE OF WOMEN

నాకు పెళ్లి సెటిల్ అయింది ...ఓవైపు సంతోషంగా ఉన్నా మరోవైపు ఏదో తెలియని భయం వెంటాడుతోంది. కొత్తవాతావరణం, కొత్త మనుషులు, నూతన ఆచారాలు, సంప్రదాయాలు, వివిధ రకాల అభిరుచులు, అభిప్రాయాలు...ఇలాంటి వీటన్నింటితో నేను సర్దుకుపోగలనా? ఒకవేళ పోవాలని ప్రయత్నించినా నన్ను స్వీకరిస్తారా? నాకంటూ ఉన్న అభిప్రాయాలను భర్త, అత్తమామలు గౌరవిస్తారా? అంటూ రమ్య సైకాలజిస్ట్‌తో తన భయాలను, ఆందోళలను వివరిస్తోంది. దీనికి సమాధానంగా ప్రముఖ మానసిక శిక్షణా నిపుణురాలు డాక్టర్ జయమీనన్ ఏమంటున్నారో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం...

పరిమితులు వద్దు



చిన్నప్పటినుంచి మన చుట్టూ ఉన్న సమాజం మనకు కొన్ని వ్యతిరేక భావాలను నేర్పించింది. అత్తవారిల్లు అంటే ఓ ప్రత్యేకమైన వాతావరణం, అని అక్కడ స్వేచ్ఛ ఉండదని, ఎంత మంచిగా ఉన్నాసరే సక్రమంగా స్వీకరించలేరని అభిప్రాయం దృఢపడిపోయింది. దీంతో పెళ్లంటే తప్పనిసరి అని, ఇప్పటివరకు అనుభవించిన జీవితం ఇకమీదట అలా ఉండదనే భయంతో అమ్మాయిలు ఉ న్నారు. మనలో పేరుకుపోయిన ఆలోచనల వలనే మనకు ఎదురయ్యే పరిస్థితులు కూడా అలానే వ్యతిరేకంగా ఉంటున్నాయి. స్వతహాగా ఉన్న ఓ మంచి అ భిప్రాయం ఏర్పడినా కూడా పెళ్లికి ముందు స్నేహితులు, తల్లిదండ్రులు చెప్తున్న మాటలను బట్టికూడా అప్పటికప్పుడు భయాన్ని సృష్టించుకుంటారు. అనుభవంతో చెప్తోన్న మాటలు అని ఎదుటివాళ్లు అనగానే ఆ అమ్మాయి ఇక పూర్తిస్థాయిలో వ్యతిరేక ఆలోచనలను నింపుకుంటుంది.

స్వీకరించలేకపోవడం– వ్యతిరేక ఆలోచనలతో అత్తవారింట్లో అడుగు పెట్టగానే అక్కడివాళ్లు ఎంత పాజిటివ్‌గా ఉన్నాసరే తప్పులు వెతకటం అలవాటయిపోతుంది. దీంతో మామూలుగానే గొడవలు మొదలవుతాయి. ఎక్కడికి వెళ్లినా సరే ఫ్రీమైండ్‌తో ఉండాలి. మనసంతా ఆందోళనలు నింపుకోని ఉంటే ఒకటి చే యబోయి మరోకటి చేయడం, ఒకటి మాట్లాడబో యి మరోకటి అనడం చేస్తుంటారు. మనసును ఎం త ప్రశాంతంగా ఉంచుకుంటే అంత త్వరగా ఎలాం టి పరిస్థితులనైనా అర్థంచేసుకోగలరు.

స్వతహాగా–పక్కవాళ్ల మాటలను పక్కనపెట్టాలి. మంచివైతే పర్వాలేదు. మనల్ని భయపెట్టినట్టుగా, కట్టుబాటు చేస్తున్నట్టుగా మనకు గనుక సలహాలు ఇస్తుంటే వారిని దూరంగా ఉంచాలి. మనలోపలి అభిప్రాయాలను, ఆలోచనలను బయటికి తీసుకురావాలి. అవి ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. మన ఆలోచనల్లోనే గనుకు భయం, అపనమ్మకం పేరుకుపోయి ఉంటే కచ్చితంగా వాటిని గమనించగలగాలి.

అంచనాల వలన వచ్చే ఇబ్బందులు–ఎంత సేపటికీ మన గురించి, మనకు కావల్సిన పరిస్థితుల గురించి ఆలోచించటం వలన భయం చోటు చేసుకుంటుంది. మన ఊహలకు తగ్గట్టుగా పరిస్థితులు ఉంటాయో ఉండవోనన్న అనుమానం మొదలవుతుంది. ఎదుటి వాళ్లు కూడా మీ నుంచి ఇలానే ఆశిస్తారని అనుకొనగలిగినప్పుడు ఏదీ తప్పుగా కనిపించదు. అవతలి వాళ్లకు ఇవ్వగలగినగుణం మన దగ్గర ఉన్నప్పుడు సమస్యలనేవి మన జోలికి రావు.

చదువుకున్న అమ్మాయిల్లోనే

ఏమీ చదువురాని అమ్మాయి కన్నా చదువుకున్న అమ్మాయిలకే భయాలు ఎక్కువగా ఉంటున్నాయి. స్వేచ్ఛగా పెరిగిన వాతావరణం, అందరితో కలిసి మెలసి మాట్లాడటం, నూతనత్వానికి తగ్గట్టుగా జీవించటం వలన వేరో చోటికి వెళ్లినప్పుడు తమను తాము మార్చుకోవాల్సివస్తుందేమోనన్న అనుమానం ఉంటుంది. అదే చదువుకోని అమ్మాయి అయితే తనకు తెలిసిన సమాజం కొద్దిగా మాత్రమే కా బట్టి భయాలు, స్వేచ్ఛ కోల్పోతామన్న భావన లేకుండా నిర్భయంగా, ఎటువంటి అనుమానాలు లేకుండా ఉంటుంది. తమను మార్చుకోవాల్సివస్తుందని, లేదంటే పరిస్థితులకు తలవంచాలనే నమ్మకం నుంచి బయటికి రా వాలి.

అవతలివ్యక్తి వైపు

ప్రధాన సమస్య ఎక్కడంటే నాకు నచ్చినట్టుగా, మెచ్చినట్టుగా అవతలి వాళ్లు ఉండాలనుకోవడంలోనే. దీన్నే ఇగో అంటారు. ఈ ఇగో సమస్యల వలన ప్రతీదీ భూతద్దంలో పెట్టిచూడటం, ఏది కొరవడినా వెంటనే బ యటిపడటం, మాట పడకపోవడం లాంటివిచేస్తుంటారు. కనీసం ఐదునిమిషాల సేపైనా ఎదుటి వ్యక్తి స్థానంలోకి వెళ్లి ఆలోచించగలిగితే సమస్యగా ఏదీ కనిపించదు. అలా చేయాలంటే ముందు ప్రేమించటం తెలియాలి.

పూర్తిగా తెలుసుకోవాలి–మనం ఒక కొత్త వాతావరణంలోకి అడుగుపెడుతున్నామంటే ముఖ్యమైన వాళ్ల గురించి మనకు కచ్చితంగా తెలుసుకోవాలి. వివాహమాడబోయే అబ్బాయితో ఫ్రీగా మాట్లాడి అతని అభిప్రాయాలు, అభిరుచులు, అలాగే వాళ్లింట్లో పరిస్థితుల గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అలాగే మీ అభిప్రాయాలు చెప్పుకోవాలి. ముందుగా తెలుసుకోవడం వలన ఇబ్బందులనేవాటిని రాకుండా చేసుకోవచ్చు. ఒకవేళ వచ్చినా సులభంగా పరిష్కరించుకోవచ్చు.

మారగలిగినప్పుడు–మనం ఇలానే ఉండాలి అన్న మొండితనం కాకుండా ఎలా అయినా ఉండగలం అన్న ఆత్మస్థైర్యాన్ని బలపరుచుకోవాలి. ఎదుటివాళ్ల కోసం మారగలిగినప్పుడు పరిపూర్ణమైన ప్రేమను అందుకోగలరు. అది కూడా మీరు ఊహించలేనంత. మీరు అడక్కుండానే మీకు తగ్గట్టుగా ఎదుటి వాళ్లూ మారిపోతారు.

పరిమితులు విధించుకోవడం వలన

భర్త అంటే ఇలానే ఉండాలి..భార్య ఇలానే నడుచుకోవాలి అన్న పరిమితమైన మైండ్‌సెట్ ఏర్పరుచుకుని ఉండటం వలన వాళ్లకు ఊహలకు, అంచనాలకు తగ్గట్టుగా గనుకు ఎదుటి వాళ్లు లేకపోతే వెంటనే జగడం మొదలవుతుంది. ఎదుటి వ్యక్తి వ్యక్తిత్వాన్ని గౌరవించడం నేర్చుకోవాల్సిన అవసరం చాలా ఉంది.

ఉద్యోగం చేసే అమ్మాయిల్లో

నేను సంపాదిస్తున్నాను...కాబట్టి అందరూ నన్ను గౌరవిస్తారు..నేను ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు...దేనికీ తలవంచను అన్న భావనతో ఉద్యోగినులు ఉండటం వలన కూడా సమస్యలు తలెత్తే అవకాశముంది. మనకు అదనంగా ఎన్ని క్వాలిఫేకేషన్స్ ఉన్నా కూడా కొన్ని రకాల పరిస్థితుల్లో, కొంతమంది వ్యక్తులతో జాగ్రత్తగా మసులుకోవాల్సి ఉంటుంది. ఆత్మవిశ్వాసమనేది అందరినీ దగ్గరకు చేర్చేదిగా ఉండాలి గాని, దూరం చేసుకునే విధంగా ఉండకూడదు.

తేడాలు వద్దు

అమ్మ తిడితే వెంటనే మర్చిపో తాం, అదే అత్త ఒక చిన్నమాట అన్నా వెంటనే రియాక్ట్ అవుతాం. ఇలాంటి తేడాలతో మైండంతా నిండి ఉండటం వలన చిన్న విషయాలకే మనస్పర్ధలు వస్తున్నాయి. మనం మం చిగా ఉంటే అందరూ మనతో మంచిగానే ఉం టారన్న పాజిటివ్ దృక్పథాన్ని వదిలిపెట్టాలి.

మానసిక శిక్షణ

భయాలు, ఆందోళనలతో అత్తవారింట్లో అడుగుపెట్టకుండా మానసిక శిక్షణానిపుణులతో చర్చించటం వలన చాలా వరకు సమస్యలనే వాటికి దూరంగా ఉండొచ్చు. ఎప్పుడైతే మానసికంగా పరిణితి చెందుతామో అప్పుడే ఆనందంగా ఉండగలుగుతాం. ఎదుటి వాళ్లకోసం మారగలగడమంటే అది చిన్నవిషయమేమీకాదు. ఒక్కరోజులో వచ్చేది కాదు. మనం పెరిగిన వాతావరణం, చుట్టూ ఉన్న పరిస్థితులు మనల్ని అలా ఆలోచించేలాచేశాయి. ప్రత్యేకించి ఎవరినీ తప్పు పట్టలేం. కాబట్టి రోజువారీ చేసేపనులు, మాట్లాడే తీరులో మనల్ని మనం తీర్చిదిద్దుకోవచ్చు. ఇవన్నీ కూడా శిక్షణలో భాగంగా ఉంటాయి.

తల్లిదండ్రుల బాధ్యత– పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితులు వ్యతిరేకంగా మారటానికి సగం కారణం తల్లిదండ్రులే. పెద్దలు అనుభవించిన సంఘటనలే తమ పిల్లల జీవితాల్లో కూడా తొంగిచూస్తాయని భయపడి పిల్లలకు కూడా అవే నూరిపోయడం వలన అనాది నుంచి లేనిపోని అపోహలు చోటుచేసుకున్నాయి. అనుభవాల సారాన్ని జోడించి పిల్లలకు పాజిటివ్‌గా అన్ని విషయాలు చెప్పాలి.

ఆశాభావం– ఏ విషయంలోనైనా ఆశాభావం ఉంటేనే విజయం సాధించగలుగుతాం. ఆనందంగా ఉండగలుగుతాం. నాకంతా మంచే జరుగుతుంది. అన్నీ నేననుకున్నట్టుగానే ఉంటాయి అన్న మానసిక భావన దృఢంగా ఉంటే కచ్చితంగా అలాంటి జీవితమే మీకళ్లముందు ఆవిష్కరిస్తుంది.




చెమట పట్టించాలి



ఫ్యాన్, కూలర్స్, ఏసిల కింద కూర్చుని చెమట పట్టనీయకుండా ఉన్నాసరే వేసవిలో ఏదో తెలియని విసుగు ఉంటుంది. కాస్త పని చేయగానే ఒత్తిడిగా ఫీలవుతారు. కానీ అన్నీ కాలాల్లో కన్నా వేసవే మనిషికి ఎంతో సహకరిస్తుంది. అదెలా అంటారా? మనలోని వ్యర్థపదార్థాలు, మలినాలు అన్నీ వేసవికాలంలో బయటికి రావడానికి అవకాశముంది. ఎండ తీవ్రత వలన శీరరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. చర్మరంధ్రాలన్నీ తెరుచుకుని జిడ్డు, మురికి బయటికి వచ్చేస్తాయి. చెమటపట్టకుండా జాగ్రత్తపడటం వలన కూడా అనారోగ్యసమస్యలు వస్తాయంటన్నారు వైద్యనిపుణులు. వేసవికాలం ఎంత అలసిసొలసి పనిచేస్తారో, ఏమేరకు చెమటలు పడతాయో అంతకన్నా ఎక్కువ ఆరోగ్యాన్ని సంతరించుకోవచ్చంటున్నారు. మరి వీళ్లేం చెబుతున్నారో తెలుసుకుందామా!

- ☩ వేసవికాలం ఉదయాన్నే మంచినీళ్లు తాగి గంటపాటు వాకింగ్ జాగింగ్ చేయాలి. అలాగే సాయంత్రం కూడా తప్పనిసరిగా ఏదో వాకింగ్ చేయాల్సిందే. దీని వలన శరీరంలోని మురికి, జిడ్డు అంతా స్వేదరంధ్రాల ద్వారా బయటికి వెళ్తాయి.
- ☩ మీకిష్టమైన ఆటల్లో ఎక్కువసేపు నిమగ్నమవ్వండి. అవి కూడా శరీరాన్ని బాగా కదిపే ఆటలనే ఎంచుకోండి. మిగతా శరీరంతో పాటు తలలో ఉన్న వ్యర్థపదార్థాలు కూడా చెమట రూపంలో బయటికి వచ్చేస్తాయి. మైండ్‌కు రిలీఫ్ వస్తుంది. ఒత్తిడి వెంటనే తగ్గిపోతుంది.
- ☩ ఆహారం తీసుకునే విషయంలో తేలిగ్గా అరిగేవాటినే ఎక్కువగా తీసుకోవాలి. స్వీట్స్, మాంసం, ఇతరత్రా కొవ్వు పదార్థాలకు వేసవిలో కాస్తంత దూరంగానే ఉండాలి. ఇవి శరీరానికి విసుగును తీసుకువస్తాయి. వాటికి బదులు లిక్విడ్‌ఫుడ్‌ను ఎక్కువగా తీసుకుంటే శరీరంలోని మలినాలు తొలగిపోతాయి.
- ☩ పడుకోబోయే ముందు అరగంట సేపు వాకింగ్ చేయాల్సిన అవసరముంది. పడుకునే ముందు మంచినీళ్లు తప్పక తాగాలి. మధ్యరాత్రిళ్లు కూడా నీరు తప్పనిసరిగా తీసుకోవాలి. వేసవిలో శరీరంలోని నీటిశాతం తగ్గుతుంది. దీంతో నిద్రతక్కువపట్టే అవకాశాలున్నాయి. నాలుక, గొంతు ఎండిపోవడం లాంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదముంది. తప్పనిసరిగా నీటికి ప్రధానపాత్ర ఇవ్వాలి.
- ☩ చెమటలు కారుతున్నప్పుడు ఫ్యాన్, ఏసి ముందు కూర్చోకుండా మంచినీటితో చర్మాన్ని శుభ్రపరుచుకోవాలి. వేసవిలో ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు విపరీతంగా ఆడటం వలన ముఖంలో కాంతికూడా ఎక్కువవుతుంది. చర్మం మృదువుగా మెరిసిపోతుంది. బాగా చెమటలు పట్టిన తర్వాత వెనువెంటనే స్నానం చేయాలి. లేదంటే ఆ చెమట మళ్లీ శరీరంలోకి ఇంకిపోయి చర్మం నల్లబడే అవకాశం కూడా ఉంది.
- ☩ ఆటలు ఆడేటప్పుడు దుస్తులు లూజుగా ఉండాలి. లేదంటే చెమట ఫ్రీగా బయటికి రాదు. జుట్టును కూడా ఫ్రీగా వదిలేసి ఆడటం మంచిది. లేదంటే జిడ్డు, చెమటపేరుకుపోయి జుట్టుకు సంబంధించిన సమస్యలొస్తాయి. ఆటలు ఆడిన వెంటనే తలస్నానమే చేయాలి. వేసవిలో ప్రతిరోజూ తలస్నానం చేస్తే చాలా మంచిది. చెమట తలలోనుంచి కూడా వస్తుంది కాబట్టి తలస్నానం తప్పనిసరి.
- ☩ వేసవికాలం జిమ్ సెంటర్లకు వెళ్లడం కన్నా చల్లగాలికి వెళ్లి ఎక్సర్‌సైజ్‌లు చేయడం చాలా ఆరోగ్యకరం. దీని వలన చర్మంలోని సెల్స్ అన్నీ యాక్టివేట్ అవుతాయి.





వెనకటి రోజుల్లో మట్టి, కొయ్య బొమ్మలు ఉండేవి. పిల్లలు ఆడుకోవడానికి. మహా అయితే రబ్బరు బంతులు అంతే. మరి ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఆకర్షణీయమైన రంగుల్లో మనకు చైనా బొమ్మలు దర్శనమిస్తుంటాయి. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఇవి తిరణాళ్లలో కూడా కనబడుతున్నాయి. మార్కెట్లో చౌకగా దొరుకుతున్నాయి కదా అని తల్లిదండ్రులు తమ పిల్లలకు అందంగా, ఆకర్షణీయంగా ఉన్న చైనా బొమ్మలను కానుకగా ఇస్తుంటారు. ఏ వస్తువైనా సరే 35 రూపాయల నుంచి 150 రూపాయల లోపే ఉండటంతో వీటిపట్ల తల్లిదండ్రులు ఆకర్షితులవుతున్నారు. పిల్లలు కూడా పాత తరం కొయ్యబొమ్మలు, మట్టి బొమ్మలను పక్కకుపెట్టి కంటికి ఇంపుగా కనిపించే చైనా వస్తువులమీదే దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. వీటిని అంత తేలికగా తీసుకోకూడదు. చైనా వస్తువుల వాడకం వెనక అనేక దుష్ప్రభావం చూపే అంశాలు ఉన్నాయని...అవి పిల్లల్ని దృష్టి లోపాలకు, చర్మ, జీర్ణ సంబంధ వ్యాధులకు గురిచేస్తాయని వైద్యశాస్త్ర నిపుణులు సూచిస్తున్నారు.

చేటుతెచ్చే చైనా బొమ్మలు

పాకడం, నడవడం వచ్చినప్పటి నుంచి పిల్లల సంరక్షణ మరింత ఎక్కువగా తల్లులు గమనిస్తుండాలి. ఆ వయసులో సరిగ్గా నోటిలో దంతాలు వచ్చే సమయంలో పిల్లల నోటికి దురద ఎక్కువగా ఉంటుంది. దాంతో ఏ వస్తువును పడితే ఆ వస్తువును నోట్లో పెట్టేసుకుంటుంటారు. వాళ్ల చేతికి ఇలాంటి చైనా వస్తువులను ఇచ్చి ఏదో ఆడుకుంటున్నాడులే అని కొందరు తల్లులు గమనించరు. చిన్నారులు ఆ బొమ్మలను పంటితో కొరుకుతుంటారు. అలా కొరకగా కొరకగా ఆ బొమ్మలకు వేసిన నాసిరకం రంగులు అందులో ఉండే రసాయనాలు పిల్లల నోటిలోకి చేరి తిన్నగా కడుపులో వెళ్లిపోతాయి. దీంతో చిన్నారులకు కడుపునొప్పి, అజీర్తి లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. వాటిని మరింత అశ్రద్ధ చేస్తే అల్సర్లు, క్యా న్సర్లు కూడా వస్తాయని అంటున్నారు.

చేటు తెచ్చే రసాయనాలు: చైనా బొమ్మలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయి. చూడటానికి అత్యంత ఆకర్షణీయంగా ఉండటంతో చిన్నారులు ఖరీదు తక్కువైనా అవే కావాలని పట్టుపడుతుంటారు. వారికి ఎంత నచ్చచెప్పినా వినరు. పైగా ఆ బొమ్మలను ఏడ్చి కొనిపించడంతో ఏదో విజయం సాధించామన్నట్లు భావిస్తుంటారు. అసలు ఈ బొమ్మల తయారీలో వాడే రసాయనాలు, వాటి దుష్ప్రభావాలు తెలుసుకుంటే ఎవరూ చైనా బొమ్మల జోలికి పిల్లలను వెళ్లనివ్వరు.

లెడ్: ముఖ్యంగా చైనా బొమ్మలలో వాడే అత్యంత ప్రమాదకారి అయిన లెడ్ రసాయనం. ఇది పిల్లల మెదళ్లపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంటుంది. చిన్నారుల నాడీమండలం అత్యంత సున్నితంగా ఉంటుంది. లెడ్ నాడీమండలంపై అత్యంత చురుకుగా పనిచేస్తుంది. నరాల వ్యవస్థ దెబ్బతింటుంది. దీంతో పిల్లలకు భవిష్యత్తులో చదువుకోవాలనే ధ్యాస ఉండదు. ఏ పని మీదా నిలకడ ఉండదు. చిన్న వయసులోనే మతిమరుపు సంభవించి బుద్ధిమాంద్యులుగా తయారవుతారని వైద్యులు చెబుతున్నారు. రక్తపోటు కూడా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

కైడమియం : మరో రకం రసాయనం కైడమియం. ఇది కూడా అత్యంత ప్రమాదకారి అయిన రసాయనమే. ముఖ్యంగా పిల్లల కిడ్నీలపై వీటి ప్రభావం చూపిస్తుంది. కిడ్నీలు రెండింటిపైనా ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుంది.

క్రోమియం : ఈ రసాయనం ప్రభావం వలన చిన్నారుల శరీరంలో త్వరగా క్యాన్సర్ సోకే అవకాశం ఉంది. కడుపునొప్పి, అధిక రక్తపో టు, తలతిరగడం, తలవాపు లాంటి వ్యా.దులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.





మెగా 'సైరా నరసింహా రెడ్డి మోషన్ పోస్టర్ వచ్చేసింది

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. చిరంజీవి 151వ సినిమా ఫస్ట్‌లుక్ విడుదలైంది. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మోషన్ పోస్టర్ ను దర్శకుడు రాజమౌళి విడుదల చేశారు. సైరా నరసింహా రెడ్డి టైటిల్‌ను చిత్రానికి ఖరారు చేశారు. టైటిల్ లోగోను మెగా ప్రొడ్యూసర్ అల్లు అర్వింద్, నటీ నటులు , సాంకేతిక నిపుణులకు సంబంధించిన పోస్టర్ ను వరుణ్ తేజ్ , సీనియర్ రచయితలు పరచూరి బ్రదర్స్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని కొణిదల ప్రొడక్షన్స్ కంపెనీ పై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. మోషన్ పోస్టర్ రిలీజ్ అనంత్రం ద్ర్శకుడు రాజ్మౌళి మాట్లాడుతూ.. 'మోషన్ పోస్టర్ ఫెంటాస్టిక్ గా ఉంది. బ్యాక్ గ్రౌండ్ లో వస్తున్న ఆ మ్యూజిక్, ఆ కలర్స్ లతో పాటు చిరంజీవి గారి ముఖం కూడా కనిపించకుండా వెనుక నుంచి డిజైన్ చేసిన ఆ లుక్ అదిరిపోయింది. అమితాబచ్చన్, విజయ్ సేతుపతి, సుదీప్, జగపతి బాబు వంటి స్టార్ కాస్టింగ్ సూపర్బ్ గా ఉంది. బాహుబలి సక్సెస్ అయిందంటే టెక్నీషియన్లే కారణం. ఈ సినిమా కు కూడా స్టార్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. రెహమాన్ మ్యూజిక్, పరచూరి కలం బలం కు తిరుగులేదు. ఇక దర్శకుడు సురేందర్ రెడ్డి 24 శాఖలపై మంచి పట్టున్న టెక్నీషియన్. ఇవన్నీ చూస్తుంటే చిరంజీకి గారి 151 వ సినిమా లా కాకుండా మొదటి సినిమా లా ఉంది. ఈ చిత్ర పోస్టర్ నా చేతుల మీదుగా విడుదల చేసినందుకు అదృాఎష్టంగా నూ, గౌరవంగానూ భావిస్తున్నా. కొణిదెల ప్రొడక్షన్ లో మరో పెద్ద సక్సెస్ శురూ చేయడం ఖాయం అన్నారు.

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ మిమ్మల్ని అందరినీ చూస్తుంటే నాకు ఓ సందేహం వస్తోంది మీరంతా మా అభిమానులా లేక మేము మీ అభిమానులమా అని. నా కెరీర్ లో బ్లాక్ బస్టర్ ఇచ్చిన రాజమౌళి గారి చేతుల మీదుగా ఈ సినిమా పోస్టర్ విడుదల చేయడం చాలా సంతోషం గా ఉంది. గత నెల రాకులుగా నాన్న గారి వుట్టిన రోజు సందర్భంగా అమెరికా లోని 51 సెంటర్లలో 2000 వేల మంది ప్రజలు ఏపీ, తెలంగాణ, ఇతర దేశాల మొత్తం కలిపి 42000 వేల మంది బ్లెడ్ డొనేట్ చేశారంటే నిజంగా మీ అందరికీ హ్యాట్సాఫ్. మీరు మెగా అభిమానులు కాదు మెగా బ్లెడ్ బ్రదర్స్ అని నాన్న గారు ఎందుకు అన్నారో ఇప్పుడు తెలుస్తోంది. నాన్న గారికి దీనికి మించిన బర్త్ డే గిఫ్ట్ మరొకటి లేదు. సినిమా లు వస్తుంటాయి పోతుంటాయి కానీ ఈ రేలషన్ మాత్రం ఎప్పటికీ చెరిగి పోదు. ఇక సినిమా విషయానికి వస్తే మేము అడిగిన వెంటనే అందరూ సహకరించి సినిమా చేయడానికి ముందకొచ్చిన అమితాబ్ గారు, సేతుపతి ఇలా అందరికీ పేరు పేరున ధన్యవాదాకు తెలువుతున్నా అన్నారు. చిత్ర దర్శకుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సైరా నరసింహా రెడ్డి పేరు చెబితే నాకు ఒణుకు వుడుతుంది, చాలా భాద్యత నాపై పెట్టారు, నా ఫోకస్ మొత్తం సైరా పైనే, ఈ చిరాన్ని సక్సెస్ చేయడమే నా లక్ష్యం అని తెలిపారు. ప్రత్యేక మీడియా ద్వారా మెగాస్టార్ మాట్లాడుతూ పరోక్షంగా ఇలా మీ అందరినీ కలుసుకోవడం సంతోషంగా ఉంది తక్కిన పెట్టిన రోజులకంటే ఈ రోజు నాకు చాలా ప్రత్యేకం. దీనికి కారణం నా వ్యాఎత్తి, నా ప్రవ్యాఎత్తి. ఈ రోజు ఇక్కడ అవిష్కరించడం చాలా సంతోషం గా ఉందని తెలియ చేశారు.

డబ్బింగ్ పనిలో ఎన్టీఆర్



దర్శకుడు బాబీ దర్శకత్వం లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ చేస్తున్న చిత్రం జై లవ కుశ. రాశిఖన్నా, నివేత థామస్ లు జోడీగా నటిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. టాకీ భాగం పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి పాటల చిత్రీకరణ మాత్రం మిగిలివుంది. జై లవ కుశ ఇలా తాను నటించబోయే మూడు పాత్రలకు డబ్బింగ్ చెప్పటం మొదలుపెట్టారట యంగ్ టైగర్. ఇదిలా ఉంటే ఓ ప్రక్క ఒక్కో పాత్రకు సంబంధించిన ఒక్కో టీజర్ ను విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. మొదటగా లవ కుమార్ కు సంబందించిన టీజర్‌ను ఈ శుక్రవారం అనగా ఆగష్టు 25 న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని విడుదల చేయనున్నారు చిత్ర యూనిట్. ఈ చిత్ర మిగులు కార్యక్రమాలను త్వరగా పూర్తిచేసుకొని సెప్టెంబర్ 21 న విడుదల చేయటానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.




బాలకృష్ణతో జాయిన్ అయిన నయలన్

నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై. లిమిటెడ్ పతాకంపై కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఘనంగా ప్రారంభోత్సవం జరువుకొన్న ఈ చిత్రంలో నయనతారను కథానాయికగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. నేటి నుండి ఆమె ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ లో పాల్గొంటుంది. మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రం రెగ్యులర్ షెడ్యూల్ ప్రస్తుతం హైద్రాబాద్ లోని రామోజీ ఫిలిమ్ సిటీలో జరుగుతోంది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ.. సింహా, శ్రీరామరాజ్యం లాంటి బ్లాక్ బస్టర్ హిట్స్ అనంతరం బాలకృష్ణ-నయనతార కాంబినేషన్ లో వస్తున్న సినిమా ఇది. ఆ సినిమాల స్థాయిలోనే ఈ సినిమాలోనూ వారి మధ్య కెమిస్ట్రీ ఉండనుంది. బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది మరో సంచలన చిత్రం అవుతుంది అన్నారు.

బ్రహ్మానందం, ప్రకాష్ రాజ్, అశుతోష్ రాణా, మురళీమోహన్, బాహుబలి ప్రభాకర్, శివపార్వతి తదితరులు ఇతరముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ భారీ చిత్రానికి కథ-మాటలు: ఎం.రత్నం, యాక్షన్: అంబరీవ్, కెమెరా: సి.రాంప్రసాద్, సంగీతం: చిరంతన్ భట్, కో-ప్రొడ్యూసర్: సి.వి.రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: సి.తేజ, సి.వరుణ్‌కుమార్, నిర్మాత: సి.కళ్యాణ్, దర్శకత్వం: కె.ఎస్.రవికుమార్.

హలో అఖిల్ టైటిల్ ఖరారయ్యింది



అఖిల్ అక్కినేని హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో అక్కినేని నాగార్జున నిర్మిస్తున్న లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి 'హలో' అనే టైటిల్‌ని కన్‌ఫర్మ్ చేశారు. సోమవారం 'హలో' చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను కింగ్ నాగార్జున ట్విట్టర్‌లో విడుదల చేశారు. దీనితోపాటు సినీ ప్రముఖులు 'హలో' అంటూ చిత్ర యూనిట్‌ని విష్ చేసిన వీడియోను కూడా విడుదల చేశారు. ఈ వీడియోలో యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో మొదలైన 'హలో' అనే పలకరింపును కాజల్, ప్రభాస్, శ్రుతిహాసన్, రామ్‌చరణ్, నాగచైతన్య, వరుణ్‌తేజ్, సమంత, సూర్య, నాని, వెంకటేష్, రాజమౌళి, రకుల్ ప్రీత్ సింగ్, రానా కొనసాగించగా చివరలో అక్కినేని నాగార్జున 'ఆర్ యూ రెడీ.. నాన్న మీరే చెప్పండి' అనగానే నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 'హలో.. హలో..' అంటూ రావడంతో అఖిల్ అక్కినేని కొత్త సినిమా 'హలో' ఫస్ట్ లుక్ విడుదలైంది. కింగ్ నాగార్జునకు డిసెంబర్ సెంటిమెంట్‌గా బాగా కలిసొచ్చిన నెల. అందువల్ల 'హలో' చిత్రాన్ని కూడా డిసెంబర్ 22న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.వినోద్, రచన, దర్శకత్వం: విక్రమ్ కె.కుమార్.

హలో చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను కింగ్ నాగార్జున ట్విట్టర్‌లో విడుదల చేశారు. దీనితోపాటు సినీ ప్రముఖులు 'హలో' అంటూ చిత్ర యూనిట్‌ని విష్ చేసిన వీడి యోను కూడా విడుదల చేశారు.



థియేటర్స్‌లో ప్రేక్షకులే డబ్బింగ్ చెప్పాలి..... అర్జున్ రెడ్డి

పెళ్లిచూపులు హీరో విజయ్‌దేవర కొండ, షాలిని హీరో హీరోయిన్లుగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాత గా రూపొందిస్తున్న చిత్రం 'అర్జున్ రెడ్డి'. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక సోమవారం హైదరాబాద్‌లో ని ఎన్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ టీంను చూస్తుంటే అందరూ నా సినిమా అని రక్తం పెట్టి పనిచేసినట్లు కనపడుతుంది. నాకు విజయ్ దేవరకొండను చూస్తే ఈర్ష్యగా ఉంది. నాతో సందీప్ నెక్ట్స్ సినిమా చేయాలనుకుంటున్నాను. 25న విడుదలైయ్యే ఈ సినిమా క్రేజీగా ఉంటుంది. నేను నిజమైన ప్రేమంటో అర్జున్‌రెడ్డి చిత్రం చెబుతుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ అందరికీ నా అభినందనలను తెలియచేస్తున్న అన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ ఈ సినిమా మూడు గంటల ఒక నిమిషం 47 సెకండ్ల నిడివితో ఉంటుంది. ఈ సినిమాలో హెవీ ఎమోషనల్ కల్ట్ రొమాంటిక్ ఉంటుంది. మార్కెట్‌లోకి కొన్ని డ్రగ్స్ దొరుకుతాయి. వాటిని కొడితే రేడియో న్యూస్‌లాగా విషయాలు మన బ్రెయిన్‌లో గుర్తుండిపోతాయి. అలాంటి సినిమాయే అర్జున్‌రెడ్డి. శర్వానంద్ అర్జున్‌రెడ్డిగా నటించాల్సింది. స్వప్న సినిమాను నిర్మించాల్సింది కానీ కుదరలేదు. వీరిద్దరూ విజయ్‌తో సినిమా చేయమని అనడంతో తనకు కథ చెప్పాను. సినిమా స్టార్ట్ అయ్యింది. షాట్ పెట్టేటప్పుడు ఏ లెంగ్స్ వాడాలో కూడా చెబుతుంటాను. అలాంటి నా పిచ్చిని తట్టుకున్న తోటా రాజు, కలరిస్ట్ విష్ణు సహా అందరికీ నా కృాఎతజ్ఞతలు. ప్రేక్షకులు సినిమాను ఎలాగైతే ఊహించుకున్నారో దాన్ని ఈ సినిమాతో రీచ్ అవుతాం. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడొచ్చు అన్నారు. నేను థియేట్రికల్ ట్రైలర్ విడుదల రోజు సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని, అందుకు నేను బెట్ కట్టడానికి కూడా రెడీగా ఉన్నానని మాట్లాడాను. ఆ వాఖ్యలు కొంతమందిని బాధించాయి. అయితే నేను చెప్పేదొక్కడే ఓ యాక్టర్‌కి తన సినిమాపై నమ్మకం లేకుంటే అది వేస్ట్. నాకే నమ్మకం లేనప్పుడు ఇంకేవరికి ఉంటుంది. నా సినిమాపై నమ్మకం లేని రోజు కూడా తప్పకుండా వస్తుంది. అయితే అది ఈరోజు కాదని నేను నమ్మకంగా చెప్పగలను. చాలా మంది జాగ్రత్తగా ఉండదని అంటున్నారు. కానీ ఫక్ ద హ్యుమిలిటీ అని చెబుతున్నాను. తల దించుకోని ఉండాల్సిన అవసరం లేదు. మీరెంతో సాధిస్తున్నారు. మేం సాధిస్తున్నామని గర్వంగా చెప్పండి. సెన్సార్ వాళ్లు మా సినిమాకు ఎ సర్టిఫికేట్ ఇచ్చారు. కథ వినగానే ఇది చిన్న పిల్లలు సినిమా కాదని అనుకున్నాను. అయితే నాకు కాలింది ఎక్కడంటే..వాళ్లు కొన్ని మ్యూట్స్ అడిగారు. మేం చాలా వివరించడానికి ప్రయత్నించాం. ఓ సన్నివేశం లో 'ఏం మాట్లాడుతున్నావ్ రా.. 'అనే పదాన్ని కూడా మ్యూట్ చేశారు. అయితే నన్ను మ్యూట్ చేశారు కానీ, ప్రేక్షకులను మ్యూట్ చేయలేరు. కాబట్టి ప్రేక్షకులే థియేటర్‌లో నాకు డబ్బింగ్ చెప్పాలి అన్నారు హీరో విజయ్ దేవర కొండ. నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా ఈ నెల 25న సినిమా విడుదలవుతుంది. తప్పకుండా అందరికీ నచ్చే సినిమా అవుతుందని అన్నారు.

నందినీ రెడ్డి, క్రాంతి మాధవ్, స్వప్నదత్, తరుణ్ భాస్కర్, శివ నిర్వాణ తదితరులు పాల్గొని బిగ్ సీడీ ని ఆడియో సిడి ని ఆవిష్కరించారు.



పెళ్ళికీ సహజీవనానికీ పెద్ద తేడా లేదు

హాట్ అందాలతో గమ్మత్తన నటనతో ఉర్రుతలూగించిన గోవా బ్యూటీ ఇలియానా. ఈ బ్లాక్ బ్యూటీని సినిమాలు లేక తెలుగు సినీ పరిశ్రమ మరచిపోయినా బాలీవుడ్‌లో అడపా దడపా సినిమా లు చేస్తూ నేను ఉన్నానంటూ కనిపిస్తోంది లెండి. ఈమె ప్రస్తుతం మిలాన్ లుత్రియా దర్శకత్వం లో వస్తున్న బాద్‌షాహో చిత్రం లో నటిస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఇలియానా ఓ ముఖాముఖిలో భాగంగా సినిమా గురించి, తన ప్రియుడు, లండన్‌కి చెందిన ఫొటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ గురించి ప్రత్యేకంగా వెల్లడించింది.నేను పదకొండేళ్ళుగా చిత్ర పరిశ్రమలో ఉన్నాను. అభిమానుల నుంచి మాకు ఎంతో ప్రేమాభిమానాలు, అకారణంగా రెట్టింపు ద్వేషాలు కూడా కలుగుతుంటాయి వాటికి స్పందిస్తూ గడిపేస్తుంటాము కానీ ఇవన్నీ నా బాయ్‌ఫ్రెండ్ అనుభవించాలని నేను అనుకోను. అతను చాలా సాధారణ వ్యక్తి. చాలా మంది అతను భారతీయుడు కాదని ఎలా ప్రేమించావని అడిగేవారు. అందులో అసలు అర్థంలేదు. అతను నాకెంతో ప్రత్యేకం. ఎలాంటి ప్రమేయం లేకుండా నా కుటుంబం ఆరోపణలు ఎదుర్కోవడం నాకు ఇష్టంలేదు.నాకు సంబంధించి పెళ్లికి, సహజీవనానికి పెద్ద తేడా లేదు. భార్యభర్తలను విడిదీసేది కేవలం ఓ కాగితమే. పెళ్లితో చాలా మంది జీవితాల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ నా విషయంలో మాత్రం నా ప్రియుడి పట్ల ఉన్న కమిట్‌మెంట్స్ ఎప్పటికీ మారవు. అని చెప్పుకొచ్చింది ఇలియానా.



ఇంత మంచి చిత్రంతో పరిచయం అవ్వడం నా అదృష్టం - హీరో చంద్ర కాంత్ దత్

చంద్ర కాంత్ దత్ ప్రధాన పాత్రలో దర్శకుడు గోవ ర్థన్ అందిస్తున్న చిత్రం ప్రేమ ఎంతమధ ురం ప్రియురాలు అంత కఠినం అనే మధురమైన పాట టైటిల్‌తో రూపొందుతోంది. సెప్టెంబర్‌లో విడుదలవు తున్న ఈ చిత్రానికి ప్రచారాలు ముమ్మరమయ్యాయి. ఈ సంద ర్భంగా హీరో చంద్ర కాంత్ దత్ మీడియాతో ముచ్చటిస్తూ తన కెరీర్ అరంగేట్రం గురుంచి తెలిపారు ఆ విశేషాలు... అమ్మ నాన్న ట్రేడింగ్‌కు సంబందించిన వ్యాపార వేత్తలు, మాది అచ్చమైన తెలుగు కుటుంబం.. ఊరు తాడేపల్లి గూడెం అయినా నేను వుట్టి పెరిగింది మాత్రం తెలంగాణ హైదరా బాద్ నగరమే. నాకు ఏడేళ్ల నాటి నుంచే యాక్టింగ్ పట్ల అభిరుచి ఉండేది, కానీ నాన్న ఇప్పుడే వద్దు డిగ్రీ పూర్తి చేసుకున్న తరువాతే సినిమా రంగం లో అడుగు పెట్టాలని చెప్పడంతో మల్లారెడ్డి కాలేజీలో బ్యాచిలర్స్ ఆఫ్ మెకాని కల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, కేవలం యాక్టింగ్ కోర్స్ చేయడానికి మాత్రమే న్యూయార్క్‌లో రెండు సంవత్సరాలుగా ఉండి 'లీ స్ట్రాస్బెర్గ్ థియేటర్ అండ్ ఫిలిం ఇన్స్టి ట్యూట్' లో యాక్టింగ్ కోర్సు చేసి తరువాత హైదరాబాద్ కు వచ్చి నటుడు జెమినీ సురేష్‌గారి దగ్గర యాక్టింగ్ నేర్చు కుంటున్న సందర్భంలో దర్శకుడు గోవర్ధన్ తో పరిచయం అవ్వడం 'ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠి నం' చిత్రంలో హీరోగా అవకాశం రావడం జరిగింది. ఇక ఈ చిత్ర విషయానికి వస్తే ఒక బ్యూటిఫుల్ రొమాంటిక్ థ్రిల్లర్ తో హీరోగా పరిచయం కావడం అదృాష్టంగా భావిస్తున్నానని, బెక్కం వేణుగోపా ల్‌గారి లాంటి గొప్ప వారు ఈ చిత్రానికి ఇన్వెస్ట్ చేయడం, కాకుండా మంచి టీమ్ ఎఫర్ట్‌తో ఈ చిత్రం రూపొందిం దని, దర్శకుడు గోవర్ధన్ ఈ చిత్రం కోసం ప్రాణం పెట్టి జీవం పోశారని, ఈ చిత్రం తనకు మంచి బ్రేక్ ఇస్తుందని చంద్రకాంత్ అన్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా పరిచయమవు తున్న రాధిక, పల్లవి చాలా బాగా పెరఫామ్ చేసారని, వాళ్ళకి కూడా మంచి పేరు వస్తుందని, తొలి చిత్రంలోనే తనికెళ్ళ భరణి, తులసి, జెమినీ సురేష్ వంటి సీనియర్స్ తో నటించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చంద్రకాంత్ పేర్కొన్నారు.

పన్నీరు, పళని రాజకీయాలు చూసి ప్రపంచం నవ్వుకుంటోంది



చెన్నై: తమిళనాట చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ నేత, సినీ నటి ఖుష్బూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నైలో తాజా పరిణామాలపై ఆమె మాట్లాడుతూ, తమిళ రాజకీయాలను చూసి ప్రపంచం నవ్వుతోందని అన్నారు. అన్నాడీఎంకే వర్గాల విలీనంలో ఆశ్చర్యపడాల్సిందేమీలేదని ఆమె అభిప్రాయపడ్డారు. పన్నీర్ సెల్వం, పళనిస్వామికి వేరే అవకాశం లేక విలీనమయ్యారని తేల్చి చెప్పారు. అయితే నిన్నటి వరకు తిట్టుకుని ఇప్పుడెలా అకస్మాత్తుగా కలిశారు? అని ఆమె ప్రశ్నించారు. అంటే బేరం కుదిరిందా? అని ఆమె నిలదీశారు. ఈ విలీనం వల్ల ప్రజలకు ప్రయోజనమేంటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వారి స్వలాభం కోసం వారు కలిశారని ఆమె అన్నారు. నాలుగేళ్లు కుర్చీలో కూర్చోవడం ఎలా? సంపాదన వెనకేయడం ఎలా? అన్నదే వారి లక్ష్యమని ఆమె ఎద్దేవా చేశారు. ఇప్పుడు దినకరన్ వర్గంలో ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారు? వారెలాంటి బేరసారాలకు దిగుతారన్నది గమనించాలని ఆమె సూచించారు. తమిళనాడులో అడుగు పెట్టేందుకు బీజేపీకి ఎలాంటి అవకాశం లేకపోవడం వల్లే ఇలాంటి రాజకీయాల ద్వారా పాగా వేయాలని కుయుక్తులు పన్నుతోందని ఆమె విమర్శించారు. నాలుగేళ్లు కేంద్రానికి బానిసగా ఇప్పటి ప్రభుత్వం ఉంటుందని ఆమె అన్నారు.

ఇరుగుపొరుగుతో చైనా వ్యవహార శైలి

- **ఇండియాలోకి మేం ప్రవేశిస్తాం.. అప్పుడు చేయడానికి ఇంకేమీ మిగలదు : చైనా హెచ్చరిక**
- **యుద్ధ విమానాలు, అత్యాధునిక ఆయుధాలతో డోక్లామ్‌లో సత్తా చూపిస్తున్న చైనా!**
- **అదే మేము భారత్ లోకి ప్రవేశిస్తే ఎంతగా వాపోయేవారు! : చైనా**

బీజింగ్: తన పొరుగు దేశాలతో పెద్దన్నయ్యలా వ్యవహరించాలని చూస్తున్న చైనాకు పలు దేశాలతో సరిహద్దు సమస్యలు వున్నాయి. కొన్ని దేశాలను మచ్చిక చేసుకోవడం ద్వారా దారికి తెచ్చుకుంటూ.. మరి కొన్ని దేశాలను కొరడా పట్టుకుని భయపెట్టాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో చైనా సరిహద్దు దేశాలు, ఆ దేశాల్లో చైనా మిత్ర, శత్రు దేశాల వివరాల్లోకి వెళ్తే... చైనాకు మంగోలియా, వియత్నాం, జపాన్, తైవాన్, భారతదేశాలతో తీవ్ర విభేదాలు ఉన్నాయి. పాకిస్థాన్ మాత్రమే చైనాకు బలమైన మిత్రదేశం. రష్యా కూడా చైనాకు మిత్రదేశమే. అయితే అది అవసరార్థ మిత్రత్వం. అమెరికాను తలవంచేలా చేయాలంటే బలమైన దేశం సపోర్ట్ కావాలి, ఈ నేపథ్యంలో చైనాతో రష్యా మైత్రిని కొనసాగిస్తోంది. రష్యా, భారత్ కు మిత్రదేశం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉత్తర కొరియా కూడా చైనాకు మరో మిత్రదేశం. అమెరికాను తలవంచేలా చేయాలంటే నేరుగా కాకుండా పరోక్షంగా యుద్ధం చేయాలని, తద్వారా గెలిస్తే ఆ ఘనత తనదని, ఓడితే తమకు సంబంధం లేదని వ్యూహరచన చేసిన చైనా, ఉత్తరకొరియాను రెచ్చగొట్టడం ద్వారా అమెరికాతో తన యుద్ధ కాంక్ష తీర్చుకోవాలని భావిస్తోంది. కజకిస్థాన్, లావోస్, మయన్మార్ దేశాలు కూడా చైనాతో సఖ్యంగా ఉంటుండగా, కిర్గిస్థాన్, తజికిస్థాన్, ఆఫ్ఘానిస్థాన్ లు గోడ మీద పిల్లి తరహా వైఖరితో ఉన్నాయి. ఇందులో అఫ్ఘనిస్థాన్ తో పాటు నేపాల్, భూటాన్ లు భారత్ కు మిత్ర దేశాలు. దక్షిణ సముద్ర వివాదం నేపథ్యంలో వియత్నాంకు డ్రాగన్ తో సరిపడడం లేదు. ఇక తైవాన్, కంబోడియా, బ్రూనై దేశాలకు చైనా వ్యవహారంతో చిరాగ్గా ఉన్నాయి. కానీ ఈ దేశాల్లో అత్యధిక భాగం పెట్టుబడులు పెడుతూ, లేదా సరిహద్దుల్లో విన్యాసాలు చేస్తూ వాటిని భయపెట్టి చైనా దారికి తెచ్చుకునే ప్రయత్నాల్లో ఉంటోంది. దక్షిణ చైనా సముద్ర జలాలు పంచుకుంటున్న దేశాల్లో ఫిలిప్పీన్స్ తో పాటు మలేసియా కూడా తటస్థవైఖరి కనబరుస్తోంది. భారత్, చైనాల మధ్య నెలకొన్న డోక్లాం సమస్యపై చైనా మరోసారి బెదిరింపు ధోరణితో వ్యాఖ్యలు చేసింది. తమ వాదనలను భారత్ లెక్కచేయడం లేదని వాపోయింది. భారత్ తన తీరును మార్చుకోకపోతే తాము ఇండియాలోకి ప్రవేశించాల్సివుంటుందని, అప్పుడు ఇక ఏం మిగలబోదని హెచ్చరించింది. డోక్లాంలో తమ సైన్యాన్ని అడ్డుకున్నందుకు భారత్ చెబుతున్న కారణాలు సరిగాలేవని వ్యాఖ్యానించింది. డోక్లాంలో చైనా వేస్తోన్న రహదారి నిర్మాణాన్ని అడ్డుకున్నందుకు గానూ భారత్ పై చైనా విషం చిమ్ముతోంది. ఆ భూభాగం తమదేనని చైనా వాదిస్తోంది. ఆ భూభాగం చైనాది కాదని భూటాన్ కూడా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. డోక్లామ్ సెక్టార్ లో భారత్, చైనాల మధ్య సరిహద్దుల విషయమై వివాదం పెరిగి ఉద్రిక్తతలు నెలకొన్న వేళ, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, వెస్ట్రన్ థియేటర్ ఆర్మీ లైవ్ డ్రిల్ ఎక్సర్ సైజులను చేపట్టి తన బలాన్ని ప్రదర్శిస్తోంది. చైనా అధికార పత్రిక 'గ్లోబల్ టైమ్స్', ప్రభుత్వ రంగ చైనా సెంట్రల్ టెలివిజన్ లు ప్రచురించిన వార్తలు, చూపిన విజువల్స్ ప్రకారం, 10 పీఎల్ఏ యూనిట్ లు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయి. యుద్ధ విమానాలు, సాయుధులైన జవాన్లు ఈ డ్రిల్స్ చేస్తున్నాయి. అయితే, ఈ విన్యాసాలు డోక్లామ్ కు ఎంత దూరంలో జరుగుతున్నాయన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఐదు నిమిషాల నిడివివున్న వీడియోలో భూమిపై ఉన్న టార్గెట్లను ఫైటర్ చాపర్లు పేల్చి వేస్తున్న దృశ్యాలున్నాయి. కాగా, డోక్లామ్ తమదేనని, ఇక్కడ భారత దళాలు తిష్ట వేసుకుని కూర్చున్నాయని చైనా ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. గడచిన జూలైలోనూ పీఎల్ఏ సైన్యం ఇదే తరహా లైవ్ ఎక్సర్ సైజులను టిబెట్



సరిహద్దుల్లో చేపట్టింది. రెండు నెలలకు పైగా భారత్, చైనా, భూటాన్ సరిహద్దు వద్ద నెలకొన్న డోక్లాం ప్రతిష్టంభన నేపథ్యంలో ప్రతిరోజు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోన్న చైనా తాజాగా మరోసారి అటువంటి వ్యాఖ్యలే చేసింది. డోక్లాం భూభాగం తమదేనని పేర్కొంటున్న చైనా.. ఆ ప్రాంతంలోకి భారత ఆర్మీ ప్రవేశించడం ఏంటని ప్రశ్నించింది. అదే భారత భూభాగంలోకి తమ బలగాలు అలా ప్రవేశిస్తే ఇండియా ఎంతగా గొడవ చేసేదోనని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హువా చున్యింగ్ వ్యాఖ్యానించారు. డోక్లాం విషయలో భారత్ చేస్తోన్న వాదన హాస్యాస్పదమని పేర్కొన్నారు. తమ దేశం రోడ్డు పనులు కొనసాగిస్తోందన్న సాకుతో భారత ఆర్మీ హద్దులు దాటి ప్రవర్తిస్తోందని అన్నారు. ఏ దేశ ఆర్మీ అయినా తమ పక్క దేశంలో తనకు ఇష్టం లేని పనులు జరుగుతుంటే ఇలా ప్రవేశించవచ్చా? అని వ్యాఖ్యానించారు. భారత్ కూడా సరిహద్దులో నిర్మాణాలు చేపడితే తమ బలగాలు కూడా అలా ప్రవేశించవచ్చా? అని ప్రశ్నించారు.

6 కోట్లకు పరువు నష్టం దావా వేసిన రజనీకాంత్ కుమార్తె!



చెన్నై: సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తె, హీరో ధనుష్ భార్య ఐశ్వర్య రూ. 6 కోట్ల పరువునష్టం కోరుతూ చెన్నై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వివరాల్లోకి వెళ్తే, చెన్నైలో రజనీ కుటుంబం ఓ ఆశ్రమ పాఠశాలను నడుపుతున్న సంగతి తెలిసిందే. అద్దె చెల్లించలేదనే కారణంతో ఆ పాఠశాల స్థల యజమాని వెంటేశ్వర్లు గత నెల 15వ తేదీన పాఠశాలకు తాళం వేశారు. అద్దె చెల్లించని కారణంతోనే పాఠశాలను తాము ఆధీనంలోకి తీసుకున్నామని ఆయన మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలో, హద్దుమీరి పాఠశాలలోకి ప్రవేశించినందుకు కోటి రూపాయలు, తమ పాఠశాల సంఘం పేరుకు కళంకం కలిగించినందుకు రూ. 5 కోట్ల నష్ట పరిహారం చెల్లించాలంటూ ఐశ్వర్య తన పిటిషన్ లో కోరారు. ఇతరులు తమ పాఠశాల ఆవరణలోకి ప్రవేశించకుండా నిషేధాజ్ఞలు విధించాలని హైకోర్టును కోరారు. శ్రీ రాఘవేంద్ర విద్యా సంఘాన్ని తాము 1991లో రిజిస్టర్ చేయించామని... ఈ సంఘం ద్వారా గిండీ, సైదాపేట, వేలచ్చేరిలో పాఠశాలలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

శశికళకు షాక్ ఒకవైపు విచారణ రెండో వైపు పార్టీ బహిష్కరణ



చెన్నై: శశికళకు వరుస షాక్ లు తగులుతున్నాయి. ఆర్థిక నేరాల కేసు లో బెంగళూరులోని పరప్పణ అగ్రహార జైలులో శిక్ష అనుభవిస్తున్న శశికళ వీవీఐపీ సౌకర్యాలు పొందు తోందన్న ఆరోపణల నేపథ్యంలో విచారణ ముమ్మరమైంది. ఈ మేరకు వేసిన కమిషన్ కు శశికళ షాపింగ్ కు వెళ్లి వచ్చిన ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ దృశ్యాలను ఐపీఎస్ అధికారిణి రూప అందజేశారు. ఇవి మీడియాలో హల్ చల్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, వారం రోజులపాటు రిసార్టులో ఉంచిన ఎమ్మెల్యేల సాక్షిగా ఆమెను పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో వచ్చే ఎన్నికల తరువాతి వరకు ఆమెకు శిక్ష అమలైతే ఆమె రాజకీయ భవిష్యత్తుకు ఇంచుమించు దారులు మూసుకుపోయినట్టేనని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు విచారణలో శశికళకు వీవీఐపీ సౌకర్యాలు అందజేశారని నిర్ధారణ అయితే ఆమె శిక్ష మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, సుదీర్ఘ కాలంపాటు తమ వర్గాన్ని శశికళ కాపాడే అవకాశాలు ఉన్నాయా? అన్నదానిపై దినకరన్ వర్గం తర్జన భర్జనలు పడుతోంది.

పర్వేజ్ ముషారఫ్‌కు పరాభవం!



లాహోర్: పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ కు మరో పరాభవం ఎదురైంది. వివరాల్లోకి వెళితే, పాకిస్థాన్ కు చెందిన ఓ ప్రైవేట్ ఛానల్ ఈ నెల 24న ముషారఫ్ తో ఓ చర్చా వేదికను ఏర్పాటు చేసింది. దీనికోసం లండన్ లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ విద్యాలయాన్ని వేదికగా ఎంచుకుంది. ఈ చర్చలో తనపై పడ్డ అనర్హత వేటు, ఉగ్రవాదంపై పోరు తదితర అంశాలపై ముషారఫ్ చర్చించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ముషారఫ్ కార్యక్రమానికి అనుమతిని ఇవ్వరాదంటూ యూనివర్సిటీ యాజమాన్యానికి పాకిస్థాన్ లోని పలు సంస్థల నేతలు లేఖలు రాశారు. ఈ చర్చా కార్యక్రమం జరిగితే... పాక్ లో జరిగిన నేరాలకు, హింసకు, మిలిటరీ తిరుగుబాట్లకు ఈ యూనివర్సిటీ పరోక్షంగా మద్దతు పలికినట్టు అవుతుందని వారు లేఖలో పేర్కొన్నారు. దీంతో యూనివర్సిటీ వెనక్కి తగ్గింది. ముషారఫ్ ప్రసంగిస్తే నిరసన తెలిపేందుకు మూడు సంఘాలు సిద్ధంగా ఉన్నాయని... నిరసనలు జరిగితే ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని... ఈ కారణంగా ముషారఫ్ కార్యక్రమానికి అనుమతిని నిరాకరిస్తున్నామని యూనివర్సిటీ ప్రకటించింది. దీంతో, ఆయన అర్ధాంతరంగా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

పాకిస్తాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్!

వాషింగ్టన్: పాకిస్థాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులకు పాక్ భూభాగంలో ఆశ్రయం కల్పిస్తే, చూస్తూ ఊరుకోబోమని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆఫ్ఘనిస్థాన్ లో అమెరికా ఆపరేషన్ లో భాగస్వామిగా ఉండటం ద్వారా పాక్ భారీగా లాభపడిందని... అయితే, క్రిమినల్స్ కు, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం ద్వారా ఆ దేశం దెబ్బతింటుందని ఆయన అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడాన్ని ఇకపై కూడా కొనసాగిస్తే... ఆ దేశానికి అందించే సైనిక మరియు ఇతర సాయాలు నిలిపేస్తామని చెప్పారు. ఉగ్రవాదులపై పోరాటం నేపథ్యంలో పాక్ కు బిలియన్ల కొద్దీ డాలర్లను తాము ఇస్తున్నప్పటికీ... ఆ దేశం మాత్రం ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారు మరింత బలపడేందుకు సాయపడుతోందని ట్రంప్ ఆరోపించారు. ఈ తరహా వ్యవహారశైలికి పాక్ వెంటనే స్వస్తి పలకాలని సూచించారు.

ఇదే సమయంలో భారత్ పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆఫ్ఘన్ లో సుస్థిరమైన పరిస్థితులను నెలకొల్పేందుకు భారత్ చేస్తున్న కృషి అమోఘమని ఆయన కితాబిచ్చారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ తమకు కీలకమైన ఆర్థిక, సైనిక భాగస్వామి అని అన్నారు. 'ఉగ్రవాదాన్ని మట్టుపెట్టడంలో పాకిస్థాన్ గొప్ప త్యాగాలు చేసింది. ఇతర దేశాలతో పోల్చితే ఆ విషయంలో పాకిస్థాన్ ఎప్పుడూ ముందే ఉంది' అంటూ చైనా విదేశాంగ ప్రతినిధి హువా చున్యింగ్ అన్నారు. ఉగ్రవాదాన్ని, దానికి కొమ్ముకాస్తున్న దేశాలను నాశనం చేయడానికి ఎంత పెద్ద యుద్ధానికి దిగడానికైనా అమెరికా సిద్ధమేనంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. ఆఫ్ఘనిస్థాన్కు సహాయంగా దళాలను పంపడానికి అమెరికా సిద్ధంగా ఉందని, భారత్, పాకిస్థాన్, ఇతర నాటో దేశాలు కూడా ఉగ్రవాదాన్ని మట్టుపెట్టడానికి ముందుకు రావాలని ట్రంప్ అన్నారు. అలాగే



టెర్రరిస్టులకు కొమ్ముకాస్తున్న దేశంగా పాకిస్థాన్ను అభివర్ణిస్తూ ఆయన కొన్ని పరోక్షవ్యాఖ్యలు, హెచ్చరికలు చేశారు. దీనిపై చైనా స్పందిస్తూ టెర్రరిజాన్ని మట్టుపెట్టడంలో పాకిస్థాన్ తనవంతు కృషిచేస్తోందని వెనకేసుకొచ్చింది. 'ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి పాకిస్థాన్, అమెరికా ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషకర విషయం. వీరి ఒప్పందం ఆఫ్ఘనిస్తాన్ దేశానికి మంచి రోజులను తీసుకొస్తుందని భావిస్తున్నా!' అని హువా చున్యింగ్ తెలిపారు.

కుర్తా-పైజామాలో హాజరై 'జై హింద్' అన్న కెనడా ప్రధాని



టొరంటో: కెనడాలోని మాంట్రియల్లో ప్రవాస భారతీయులు నిర్వహించిన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రెడో పాల్గొన్నారు. భారత సంప్రదాయం ప్రకారం కుర్తా-పైజామా ధరించి ఆయన అందరి దృష్టినీ ఆకర్షించారు. అంతేకాకుండా తన ప్రసంగం చివర్లో 'జై హింద్' అని ప్రవాస భారతీయుల మనసులను గెల్చుకున్నారు. వేడుకలు నిర్వహించిన ప్రదేశం జస్టిన్ ట్రెడో ఎన్నికైన నియోజకవర్గమైన పాపిన్యూ పరిధిలోనే ఉండటంతో ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారత హైకమిషనర్ వికాస్ స్వరూప్ కూడా పాల్గొన్నారు. ఈ వేడుక అనంతరం ఆయన ఇరు దేశాల మధ్య స్నేహభావం ఎప్పటికీ కొనసాగుతుండాలని ట్వీట్ కూడా చేశారు.

పన్నీర్ సెల్వంకు అదనపు బాధ్యతలు!



చెన్నై: తమిళనాడు ఉపముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంకు అదనపు శాఖలు కేటాయించారు. ఈ మేరకు తమిళనాడు గవర్నర్ విద్యాసాగర్ రావు ఈ రోజు అధికారిక ప్రకటన విడుదల చేశారు. పన్నీర్ సెల్వంకు ప్రణాళిక, శాసనసభా వ్యవహారాలు, ఎన్నికలు, పాస్ పోర్టు శాఖలను అదనంగా కేటాయించినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, ఇంతకుముందు ఈ శాఖలను డి.జయకుమార్ నిర్వహించారు. జయకుమార్ కు మత్స్య శాఖతో పాటు సిబ్బంది, పరిపాలన సంస్కరణల శాఖనూ కేటాయించారు. ఇదిలా ఉండగా, పన్నీర్ సెల్వం తన వర్గాన్ని అధికారిక అన్నాడీఎంకేలో నిన్న విలీనం చేశారు. పన్నీర్ సెల్వం వర్గానికి చెందిన పాండియన్ కు మంత్రి పదవి దక్కింది. తమిళనాడు అధికార భాష, సంస్కృతి సంప్రదాయాల శాఖా మంత్రిగా పాండియన్ నిన్న ప్రమాణ స్వీకారం చేశారు.

రూ. 50 లక్షల విలువైన డ్రగ్స్ పట్టించిన శునకం!

న్యూయార్క్: ఇంటి ఆవరణలో చాలా కాలం క్రితం పాతిపెట్టిన మాదక ద్రవ్యాలను పట్టించి, ప్రతిష్టాత్మక నార్కోటిక్స్ కే9 బ్యాడ్జి సొంతం చేసుకుంది అమెరికాలోని ఓ శునకం. ఒరెగాన్ ప్రాంతంలో నివసిస్తున్న ఓ కుటుంబానికి చెందిన శునకం రూ. 50 లక్షల విలువైన మాదకద్రవ్యాలను పట్టించింది. దీని పేరు కెన్యాన్. 'ఇంటి పెరట్లో గంట పాటు తవ్వి, ఏదో ప్యాకెట్ను కెన్యాన్ తీసుకు వచ్చింది. మేం ఆసక్తితో అందులో ఏముందో చూడటానికి ప్రయత్నించాం. ఈ ఇంట్లో నివసించినవాళ్లు పాతిపెట్టి ఉంటారని భావించి, మేం వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాం.

రెండో కొరియన్ యుద్ధానికి సిద్ధంగా ఉండండి

సైన్యానికి ఆదేశాలు జారీ చేసిన కిమ్ జాంగ్ ఉన్

పాంగ్‌యాంగ్: రెండో కొరియన్ యుద్ధానికి సిద్ధంగా ఉండాలని కిమ్ జాంగ్ ఉన్ తన సైన్యానికి ఆదేశాలు జారీ చేస్తూనే, దక్షిణ కొరియాను హెచ్చరించారు. ఫసిఫిక్ సముద్రంలోని గువామ్ ద్వీపంపై దాడి చేస్తామని ప్రకటించిన ఉత్తరకొరియా, అమెరికా తెరవెనుక మంత్రాంగంతో నెమ్మదించింది. ఈ నేపథ్యంలో అమెరికా- దక్షిణ కొరియా సంయుక్తంగా చేబడుతున్న ఉల్కి-ఫ్రీడమ్ గార్డియన్ మిలటరీ డ్రిల్ ఉత్తరకొరియాలో ఆగ్రహం రేవుతోంది.

తమను భయపెట్టేందుకే ఈ డ్రిల్ చేపడుతున్నారని ఉత్తరకొరియా భావిస్తోంది. ఈ డ్రిల్ లో 17500 మంది అమెరికన్ సైనికులు, 50 వేల మంది దక్షిణ కొరియా సైనికులు పాల్గొనుండగా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, కొలంబియా, డెన్మార్క్, నెదర్లాండ్, న్యూజిలాండ్ అధికారులు కూడా పాల్గొంటారని దక్షిణ కొరియా చెబుతోంది. ఈ నేప థ్యంలో ఈ డ్రిల్ తమను భయపెట్టేం దుకేనని, అందుకే యుద్ధానికి సిద్ధంగా ఉండాలని ఉత్తర కొరియా సైన్యాన్ని సిద్ధం చేసింది. అమెరికాపై దాడికి సంబంధించిన యానిమేటెడ్ వీడియోను విడుదల చేసిన ఉత్తరకొరియా



గువామ్ పై దాడి చేస్తామంటూ పలు సందర్భాల్లో ఉత్తరకొరియా పోస్టర్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అమెరికాపై ఉత్తరకొరియా క్షిపణులు దాడి చేస్తున్నట్టు ఆ పోస్టర్లలో ముద్రించారు. తాజాగా ఉత్తరకొరియా ఒక యానిమేటెడ్ వీడియోను కూడా విడుదల చేసింది. ఈ వీడియోలో గువామ్ పై దాడి ఘటనను చూపించింది. ఈ సందర్భంగా ఆ వీడియోలో 'ఒక్కదెబ్బతో అమెరికా పొగరు అణుగుతుంది, ప్రపంచంలో మేమే అధికులమనే అమెరికా మూర్ఖులు ఊహల్లో తేలియాడుతున్నారు. మా హ్వాంగ్-14 న్యూక్లియర్ మిస్సైల్ వారి పొగరు అణచుతుంది' అంటూ ఉత్తరకొరియా ఆ వీడియోలో పేర్కొంది. అలాగే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమాధి సిలువలతో నిండిపోతుంది. పాపాత్ములైన అమెరికన్లకు నరకమే గతి అని పేర్కొంది. అమెరికాతో తలపడేందుకు ఉత్తరకొరియా సర్వసన్నద్ధంగా ఉందని ఆ దేశం ప్రకటించింది. ఆ వీడియోను మీరు కూడా చూడండి.

జయలలిత 'వేదనిలయం' వెనుక ఇంత పెద్ద మిస్టరీ ఉందా?



చెన్నై: పోయెస్ గార్డెన్ లోని వేద నిలయంపై ఆసక్తికర వార్త ఒకటి తమిళనాట చక్కర్లు కొడుతోంది. మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలిత జీవితకాలం గడిపిన పోయెస్ గార్డెన్ లోని వేదనిలయం తమకు చెందాలంటే తమకు చెందాలని ఆమె నెచ్చెలి శశికళ, మేనకోడలు దీపాజయకుమార్, మేనల్లుడు దీపక్ పావులు కదుపుతున్నారు. జయలలితకు చెందిన ఆస్తి ఆమె వారసులకు చెందుతుందనుకుంటే, దీపక్, దీపలకు వెళుతుంది. అలా కాకుండా దానిని జయలలిత స్మారక నిలయంగా మార్చేందుకు తమిళనాడు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ నేపథ్యంలో దానిని జాతీయం చేయాలనుకుంటోంది. అయితే, జయలలిత ఇంటిపై ప్రేమతో వారంతా ఆ ఇల్లు కావాలనుకోవడం లేదని తమిళనాడులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వేదనిలయంలోని ఒక గది కోసమే ఈ పోరాటమని పుకార్లు షికారు చేస్తున్నాయి. జయలలిత తన జీవితకాలంలో సంపాదించిన సొత్తు మొత్తాన్ని ఒక రహస్య గదిలో దాచి ఉంచారని, ఆ గది తెరవడం అంత సులభం కాదని తెలుస్తోంది. ఆ గదికి సంబంధించిన బయోమెట్రిక్ కీ జయలలిత దగ్గరే ఉందని, తన కాలి ముద్రలతో మాత్రమే ఆ సీక్రెట్ డోర్ ను తెరవగలరని చెప్పుకుంటున్నారు.

సుప్రీం కోర్టు ట్రిపుల్ తలాక్ పై సంచలన తీర్పు ఇవ్వడానికి

ఈ ఐదుగురు మహిళలే కారణం!

న్యూఢిల్లీ: మూడుసార్లు తలాక్ చెప్పి భార్యకు విడాకులు ఇచ్చేసి మరో మహిళను పెళ్లి చేసుకోవచ్చనే ముస్లింలలో ఉన్న పద్ధతిని రద్దు చేస్తూ ఈ రోజు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ, చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు ఈ రోజు సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ట్రిపుల్ తలాక్ పై ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున చర్చ జరగడానికి, సుప్రీంకోర్టు కీలక తీర్పుతో ముస్లిం మహిళలు లాభపడడానికి ప్రధానంగా ఐదుగురు ముస్లిం మహిళలే కారణం. వారి గురించి తెలుసుకుందాం..

షయారో బానో (36): తనలాంటి మహిళల జీవితాలను నాశనం చేస్తోన్న ట్రిపుల్ తలాక్పై మొట్టమొదట గళం విప్పింది షయారో బానో అనే ముస్లిం మహిళ. ఈమె ఉత్తరాఖండ్ కాషిపూర్లోని హేమపూర్ దయాకు చెందిన మహిళ. షయారో బానో ఎంఏ సోషియాలజీ చదువుకుంది. అనంతరం పెళ్లి చేసుకున్న ఈమె 2015 అక్టోబర్లో తన పుట్టింటికి వచ్చింది. ఆమెకు ఇర్ఫాన్ (13), ముస్కాన్ (11) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆ సమయంలోనే ఆమె భర్త రిజ్వాన్ అహ్మద్ అక్టోబర్ 15, 2015న ఆమెకు ఓ లెటర్ లో తలాక్ తలాక్ తలాక్ అని రాసి పంపి, విడాకులు ఇచ్చాడు. అనంతరం భర్తకు దూరమైన షయారో బానో ఫిబ్రవరి 23, 2016న ట్రిపుల్ తలాక్కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. తాజాగా వచ్చిన తీర్పుపై ఆమె స్పందించి హర్షం వ్యక్తం చేసింది. 'దేశానికే ఈ రోజు చారిత్రక దినం' అని ఆమె మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించింది.

గుల్షాన్ పర్వీన్ (30): ఈ ముస్లిం మహిళ ఉత్తర ప్రదేశ్లోని రామ్ పూర్ వాసి. ఆమె 2015లో తన పుట్టింట్లో ఉండగా, ఆమె భర్త ఆమెకు ఓ 10 రూపాయల స్టాంప్ పేపర్ అంటించిన ఓ లెటర్ పై తలాక్ తలాక్ తలాక్ అని రాసి పంపించాడు. దీంతో విస్మయం వ్యక్తం చేసిన ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తనకు ఏప్రిల్, 2013లో వివాహం జరిగిందని, తనను తన అత్తింటివారు కట్నం కోసం కూడా వేధించేవారని ఫిర్యాదు చేసింది.

ఆఫ్రీన్ రెహ్మాన్ (28): జైపూర్ వాసి అయిన ఈమె ఎంబీఏ వరకు చదువుకుంది. ఏ మ్యాట్రిమోనియల్ సైట్ ద్వారా 2014లో ఆమెకు పెళ్లి సంబంధం కుదిరింది. పెళ్లయిన కొన్ని రోజుల నుంచి కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తుండడంతో ఆమె తిరిగి తన పుట్టింటికి వెళ్లింది. జనవరి 2016న ఆమెకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఆమె భర్త ట్రిపుల్ తలాక్ చెప్పాడు. అనంతరం న్యాయ పోరాటం చేసి ఈ రోజు విజయం సాధించింది. సుప్రీంకోర్టు తీర్పు తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని పేర్కొంది.

ఇష్రాత్ జాహన్ (31): ఈమె పశ్చిమ బెంగాల్ కు చెందిన మహిళ. ఏప్రిల్ 2015లో ఆమె భర్త దుబాయ్ నుంచి ఆమెకు ఫోన్ చేసి తలాక్ చెప్పాడు. అనంతరం భర్త తీరుకి నిరసనగా న్యాయపోరాటం చేసింది. ఈ రోజు సుప్రీంకోర్టు తనలాంటి మహిళకు అన్యాయం జరగకుండా మంచి తీర్పు ఇచ్చిందని ఆమె హర్షం వ్యక్తం చేసింది.



ఆటియా సబ్రి: ఈమె ఉత్తరప్రదేశ్లోని సహ్రాన్పూర్ వాసి. ఈ కేసులో ఈమే చివరి పిటిషనర్. ఈమెకు వాజీద్ అలీతో 2012లో పెళ్లి జరిగింది. నవంబర్, 2015లో ఆయన ఒక పేపర్ పై ట్రిపుల్ తలాక్ అని రాసి పంపి, విడాకులు ఇచ్చాడు. దీంతో ఆమె న్యాయ పోరాటం చేసింది.

శబరిమల వెళ్లిన గాయకుడు ఏసుదాసు దంపతులు!



శబరిమల: కేరళలోని పుణ్యక్షేత్రం శబరిమలను ప్రముఖ గాయకుడు ఏసుదాసు, ఆయన సతీమణి ప్రభ సందర్శించారు. నిన్న అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఏసుదాసు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి నేతితో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఏసుదాసు మాట్లాడుతూ, అయ్యప్పస్వామిని దర్శించుకున్న తనకు ఎంత ప్రశాంతంగా ఉందో మాటల్లో చెప్పలేనని, భక్తులందరినీ సమానంగా చూసే ఏకైక పుణ్యక్షేత్రం శబరిమల అని అన్నారు. శబరిమల దర్శనానికి వచ్చే వారిని స్వామి, అయ్యప్ప, మణికంఠ, మలికపురం అని సంభోదిస్తారని ఆయన అన్నారు. కాగా, అయ్యప్పస్వామి దర్శనార్థం దాదాపు ప్రతి ఏడాది అక్కడికి వెళ్లే ఏసుదాసు, ఈసారి తన సతీమణి ప్రభను కూడా వెంట తీసుకెళ్లడం గమనార్హం. నిన్న ఆలయం మూసివేసే సమయంలో హరివరాసనం అనే పాటను ఆయన పాడటంతో, భక్తులు పరవశించిపోయారు.

అరుదైన ఘనతకు చేరువలో కోహ్లీ



న్యూఢిల్లీ : భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనతకు చేరువయ్యాడు. గురువారం భారత్-శ్రీలంక రెండో వన్డేలో కోహ్లీ ఈ ఘనతను సాధించే అవకాశం ఉంది. ఇంతకీ అదేంటంటే.. ఒక క్యాలెండర్ ఇయర్‌లో వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించడం. ఇప్పటి వరకు కోహ్లీ ఈ ఇయర్‌లో 769 (14 వన్డేల్లో) పరుగులు సాధించి మూడో స్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు డుప్లిసెస్ 814 (16 వన్డేల్లో) పరుగులతో అగ్రస్థానంలో ఉండగా ఇంగ్లాండ్ సారథి రూట్ 785 (14 వన్డేల్లో) పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. డుప్లిసెస్ కంటే 45, రూట్ కంటే 16 పరుగుల వెనుకంజలోనే కోహ్లీ ఉన్నాడు. లంక ఆటగాళ్లపై తొలి వన్డేలో విరుచుకుపడిన కోహ్లీ రెండో వన్డేలోనూ అదే ప్రదర్శన పునరావృత్తం చేస్తే డుప్లిసెస్, రూట్ రికార్డులు బద్దలవ్వడం ఖాయం. దీంతో వన్డేల్లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఆ తర్వాత కూడా కోహ్లీ రికార్డు బద్దలవ్వడానికి అవకాశమే లేనట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే భారత్-శ్రీలంక మధ్య మిగతా వన్డేలు జరగాల్సి ఉంది. ఆ తర్వాత డిసెంబరు చివరి నాటికి ఆస్ట్రేలియా, శ్రీలంకతో సుమారు 11 వన్డేలు ఆడాల్సి ఉంది. సెప్టెంబరులో ఇంగ్లాండ్-వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ జరగనుంది. క్యాలెండర్ ఇయర్ ముగిసే నాటికి కోహ్లీ తన ఫామ్‌ని కొనసాగిస్తే వెయ్యి పరుగులు దాటే అవకాశం కూడా ఉంది.

దేవేంద్రో, సర్దార్ సింగ్‌లకు

రాజీవ్ ఖేల్‌రత్న

- ఏడుగురికి ద్రోణాచార్య
- ముగ్గురికి ధ్యాన్‌చంద్ అవార్డులు
- క్రికెటర్ పుజారా ఖాతాలో అర్జున
- తెలుగుతేజం సాకేత్‌కు అర్జున అవార్డు
- మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్‌కు కూడా...



జావెలెన్ త్రోయర్ దేవేంద్ర జజారియా



సాకేత్ మైనేని (టెన్నిస్)



వి.జ్యోతి సురేఖ (విలువిద్య)



హాకీ మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్

న్యూఢిల్లీ : క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శన కనబర్చే క్రీడాకారులకు ఏటా ఇచ్చే రాజీవ్ ఖేల్‌రత్న, అర్జున అవార్డులను ఈ (2017) ఏడాదికి గాను కేంద్ర ప్రభుత్వం మంగళవారం నాడు ప్రకటించింది. ఈ సంవత్సరానికి గాను క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న ఇద్దరు క్రీడాకారులకు దక్కగా... అర్జున పురస్కారాలు 17 మందికి, ఉత్తమ శిక్షకులకు ఇచ్చే ద్రోణాచార్య అవార్డు ఏడుగురికి దక్కింది. వీటితో పాటు ముగ్గురు క్రీడాకారులకు ద్యాన్‌చంద్ అవార్డులను కూడా ప్రకటించిన్న కేంద్ర జాబితాలో రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న పురస్కారానికి పారాలింపియన్, జావెలెన్ త్రోయర్ దేవేంద్ర జజారియా, హాకీ మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్‌లను చేర్చింది.

ద్రోణాచార్య అవార్డులను ఆర్.గాంధీ (మరణానంతరం- అథ్లటిక్స్ విభాగంలో), హీరానంద్ కటారియా (కబడ్డీ), జీఎస్ఎస్‌వీ ప్రసాద్ (బ్యాడ్మింటన్), బ్రిజ్ భూషన్ మహంతి, పీఏ రాఫెల్ (హాకీ), సంజయ్‌చక్రవర్తి (షూటింగ్), రోషన్‌లాల్ (రెజ్లింగ్)లను ఎంపికచేసింది. అలాగే భూపేందర్ (అథ్లెట్), షాహిద్ హకిన్ (ఫుట్‌బాల్), సుమరై టెటె (హాకీ)లకు ధ్యాన్‌చంద్ అవార్డులను ప్రకటించింది. కాగా... భారత టెస్టు క్రికెట్ జట్టులో అద్భుతమైన ఆటతీరుతో దూసుకుపోతున్న ఛతేశ్వర పుజారాకు అర్జున అవార్డు దక్కింది. ఇదిలా ఉండగా... ఈ ఏడాది ఇద్దరు తెలుగు క్రీడాకారులు వి.జ్యోతి సురేఖ (విలువిద్య), సాకేత్ మైనేని (టెన్నిస్)లతో పాటు మొత్తం 17 మందికి అర్జున అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులకు ఎంపికైన వారిలో మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రికెటర్ పుజారా, టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు అమల్‌రాజ్, పారా అథ్లెట్ మరియప్పన్, కుష్బీర్ కౌర్ (అథ్లెటిక్స్), ఆరోకియా రాజీవ్ (అథ్లెటిక్స్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్‌బాల్), దేవేందర్ సింగ్ (బాక్సింగ్), ఓయినమ్ బెంబెం దేవి (ఫుట్‌బాల్), ఎస్ఎస్పీ చౌరాసియా (గోల్ఫ్), ఎస్వీ సునీల్ (హాకీ), జస్వీర్‌సింగ్ (కబడ్డీ), పీఎన్ ప్రకాశ్ (షూటింగ్), సత్యవ్రత్ కడియన్ (కబడ్డీ), పారా అథ్లెట్ వరుణ్‌సింగ్ భాటిలు ఉన్నారు.



బ్రిజ్ భూషన్ మహంతి



మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్



టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు అమల్‌రాజ్,



మరియప్పన్ (పారా ఒలింపియన్)



దేవేంద్రో సింగ్ (బాక్సింగ్)



ఛతేశ్వర్‌పుజారా (క్రికెటర్)



రోషన్‌లాల్ (రెజ్లింగ్)

కుమ్మేసిన కిదాంబీ

- 29 నిమిషాల్లో విక్టరీ కొట్టేసిన భారత్ యువ షట్లర్
- ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రెండోరౌండ్‌లోకి ప్రవేశం
- సింధూ, ప్రణీత్, అశ్విని పొన్నప్ప జోడీ కూడా



గ్లాస్గో (స్కాట్లాండ్) : ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత యువ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. రష్యా ఆటగాడు సెర్గీ సిరాంత్‌ను 21-13, 21-12 తేడాతో చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరుకున్నాడు. ఎలాంటి తడబాటుకు గురికాకుండా, పెద్దగా చెమట కూడా పడకుండా కూల్‌గా ఆడిన కిదాంబి తనతో పోటీ పడిన ప్రత్యర్థిని కేవలం 29 నిమిషాల్లో ఓడించి రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. వరుస పాయింట్లతో సెర్గీని ఉక్కిరి బిక్కిరి చేసి తర్వాతి రౌండ్‌కు దూసుకుపోయాడు.



సింధు అలవోకగా..

ఇదిలా ఉంటే... ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత అగ్రశ్రేణి షట్లర్ పీవీ సింధు కూడా తన తొలి రౌండ్‌లో శుభారంభం చేసింది. రెండో రౌండ్లో కిమ్ హ్యో మిన్ (కొరియా)ను 21-16, 21-14తో వరుస గేములల్లో ఓడించింది. ప్రత్యర్థి అన్‌సీడెడ్ కావడంతో సింధు అనాయాసంగా విజయం సాధించింది. తొలి గేమ్ ప్రారంభంలోనే వరుసగా ఎనిమిది పాయింట్లతో ప్రత్యర్థిని కోలుకోనీకుండా చేసింది. చక్కని స్మాష్‌లు, నెట్‌గేమ్‌తో అలరించింది. రెండో గేమ్‌లో నూ అలాగే ఆడింది.

ప్రణీత్ కూడా ముందుకు

పురుషుల సింగిల్స్‌లో బి.సాయి ప్రణీత్ విజయం సాధించాడు. 21-18, 21-17 తేడాతో వీ నాన్ (హాంకాంగ్)పై గెలిచాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమీత్‌రెడ్డి, అశ్విని పొన్నప్ప జోడీ 21-17, 18-21, 21-5 తేడాతో చైనా ద్వయం వాంగ్ యిలియు, హాంగ్ డాంగ్‌పింగ్ చేతిలో ఓటమి పాలైంది.

మూడేళ్ల తరువాత మళ్లీ నం.1



పారిస్ : స్పెయిన్ టెన్నిస్ కింగ్ రఫెల్ నాదల్ కొన్ని ఒడుదుడుకుల తరువాత మళ్లీ తన పూర్వపు ఫామ్‌ను సంతరించుకున్నాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ కైవసం చేసుకోవడంతో 15వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్న నాదల్.. మూడు సంవత్సరాల తర్వాత తిరిగి మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. తాజగా విడుదల చేసిన తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో నాదల్ టాప్ ర్యాంకర్‌గా నిలిచాడు. కెరీర్‌లో తొలిసారిగా 2008లో నంబర్‌వన్ ర్యాంక్‌ను అందుకున్న నాదల్ అత్యధికంగా 141 రోజులు టాప్‌ర్యాంక్‌లో కొనసాగాడు. చివరిసారిగా 2014 జూలైలో టాప్‌ర్యాంకర్‌గా నిలిచిన నాదల్... ఆ తరువాత మోకాలు గాయం కారణంగా ఫామ్ కోల్పోయి ర్యాంకుల్లో వెనుకబడ్డాడు. ఇక ఇప్పటిదాకా టాప్‌లో కొనసాగిన బ్రిటన్ స్టార్ ఆండీ ముర్రే 2వ ర్యాంక్‌కు పడిపోగా... స్విస్ స్టార్లు రోజర్ ఫెదరర్, స్టానిస్లాస్ వారింకా, సెర్బియా యోధుడు నొవాక్ జొకోవిచ్‌లు వరుసగా 3, 4, 5 ర్యాంకులను నిలబెట్టుకున్నారు. మళ్లీ నంబర్‌వన్ ర్యాంక్‌ను అందుకోవడం నమ్మశక్యంగా లేదు. కొన్నేండ్లుగా నేను ఆటలో పడ్డ కష్టాలన్నింటిని ఈరోజుతో మరిచిపోయానని నాదల్ పేర్కొన్నాడు.



లక్నో : కేపీఎల్ ఐదో సీజన్‌లో గుజరాత్ దూసుకుపోతోంది. వరుస విజయాలతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తోంది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పుణెరి పల్టాన్‌ను 35-21 తేడాతో చిత్తుచేసింది. ఆ జట్టు స్టార్ డిఫెండర్ ఫజల్ అత్రాఛలీ 10 ప్రయత్నాల్లో 9 మంది రైడర్లను పట్టేశాడు. టోర్నీలో పది మ్యాచ్‌లాడిన గుజరాత్ 7 విజయాలు, 2 టైలతో 41 పాయింట్లతో ఎవరికీ అందనంత ఎత్తులో ఉంది.

రేపు భారత్-శ్రీలంక రెండో వన్డే మ్యాచ్

విండీస్ జట్టులోకి గేల్, సామ్యుల్

ఇంగ్లాండ్‌తో సిరీస్ కోసం జట్టు ఎంపిక



న్యూఢిల్లీ : త్వరలో ఇంగ్లాండ్ పర్యటకు వెల్లనున్న వెస్టిండీస్ క్రికెట్ జట్టును మంగళవారం నాడు ఆ దేశ క్రికెట్ బోర్డు ఎంపిక చేసింది. ఈ మొత్తం 15 మందితో కూడిన జట్టును ఎంపిక చేసిన విండీస్ సెలెక్టర్లు మళ్లీ జట్టులోకి విధ్వంసకర బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్, మార్లాన్ సామ్యుల్‌ను వన్డే జట్టులోకి ఆహ్వానించింది. వచ్చే సోమవారం నుంచి ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా తొలి వన్డే జరుగనుంది. ప్రపం చ క్రికెట్‌లో ఓ విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా మారిన గేల్ తిరిగి తమ వన్డే జట్టులో చోటు దక్కించుకోవడం ఆ జట్టుకు కొంత ఊరటనిచ్చే అశం. కాగా 2015 ప్రపంచ కప్ టోర్నీ నుంచి బోర్డుతో ఏర్పడిన వివాదా ల నేపథ్యంలో జట్టులో చోటు కోల్పోయిన సామ్యుల్ తిరిగి జట్టులోకి రావడం జట్టుకు బలాన్ని చేకూర్చే అంశం.

జట్టు వివరాలు - సునిల్ అబ్రిస్, దేవేంద్ర బిషూ, మిగ్యుల్ కమ్మిన్స్, క్రిస్ గేల్, జాసన్ హోల్డర్ (కెప్టెన్), కేల్ హోప్, షా హోప్, అల్జార్రీ జోసెప్, ఇవెన్ లివిస్, జాసన్ మహ్మద్ (వైస్ కెప్టెన్), అశ్లే నర్స్, రోవ్‌మన్ పోవెల్, మార్లోన్ సామ్యుల్, జెరోమ్ టేలర్, కెస్ట్రిక్ విలియమ్స్.

కిట్ స్పాన్సర్‌పై పెదవి విరిచిన టీమిండియా



న్యూఢిల్లీ : ఆటకు సంబంధించిన కిట్లను పంపిణీ చేసే స్పాన్సర్‌పై టీమిండియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే జట్టులోని ఆటగాళ్లు సమస్యను మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లారు. వారు బీసీసీఐకి సమాచారం అందించారు. దీనిపై బీసీసీఐ కూడా ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత పదేళ్లుగా నైక్ సంస్థ టీమిండియాకి కిట్లను పంపిణీ చేస్తోన్న విషయం తెలిసిందే. అతి త్వరలో నైక్ సంస్థ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించే దిశగా చర్చలు నిర్వహిస్తామని బీసీసీఐ సీఈవో రాహుల్ జోహ్రీ తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆటగాళ్లు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. కొన్ని కిట్లు అదనంగా ఆటగాళ్లకు అందుబాటులో ఉంచాలని కోరినప్పటికీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదని, వచ్చే వారంలో దీనిపై సీఓఏ మీటింగ్‌లో చర్చిస్తామని ఆయన చెప్పారు. 2006లో నైక్ బీసీసీఐకి సుమారు 43మిలియన్ డాలర్లు చెల్లించి ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత 2011లో 60 మిలియన్ డాలర్లు చెల్లించి మరో ఐదేళ్లకు ఒప్పందాన్ని పెంచుకుంది. 2015లో 57 మిలియన్ డాలర్లు చెల్లించి 2020 వరకు ఒప్పందాన్ని పునరుద్ధరించుకుంది.

క్రికెట్ బుకీలతో నాకు సంబంధాల్లేవు

వైసీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్



నెల్లూరు : క్రికెట్ బుకీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వైసీపీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో అనిల్‌కుమార్‌తో పాటు మరో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కూడా ఈ రోజు పోలీసులు విచారించారు. ఈ విచారణ అనంతరం ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఈ అంశంపై ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమేనన్నారు. ఈ కేసు విచారణకు ఈ నెల 27న మరోసారి రావాలని పోలీసులు చెప్పారని తెలిపారు. తన బ్యాంకు ఖాతా ద్వారా లావాదేవీలు జరిగాయని తనను పోలీసులు ప్రశ్నించినట్టు చెప్పారు. ఆధారాలు ఉంటే ఏమైనా చేసుకోండి అని అన్నారు. నెల్లూరు నగరంలో తెదేపాకు చెందిన ఐదుగురు బుకీలు ఉన్నారని, సూళ్లూరుపేటలో వెకాపాకు చెందిన ఓ వ్యక్తి బుకీగా ఉన్నారని వివరించారు. వెకాపాకు సంబంధించిన బుకీలు నెల్లూరులో లేరని, బాధితులు మాత్రమే ఉన్నారని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. నెల్లూరులో సంచలనం సృష్టించిన క్రికెట్ బెట్టింగ్ కేసు కాకినాడను తాకింది. కాకినాడలో పోలీసులు 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు కాకినాడ మూడో పట్టణ పోలీసుల అదుపులో ఉన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·